VISALAANDHRA, VIJAYAWADA. PHONE: No. 376

700707

విశాలాంధ్ర

8 పేజీలు 6 నయాపైసలు రిజిస్టర్డు నెం. 193

పుటి 10] విజయవాడ * 5 నవంబరు 1960 శనివారం * సంచిక [218

సింహళంలో చైనాచే బట్టలమిల్లు నిర్మాణం

కొలంబో, నవంబరు 4

సింహళంలో ఒక బట్టలమిల్లును నిర్మించడానికి చైనా 1958లో తన సంసిద్ధతను తెలిపింది. అయితే, ఈలోగా అధికారంలోకి వచ్చిన దక్షిణ సింహళీయ ప్రభుత్వం ఆ అవకాశాన్ని వినియోగించేందుకు నిరాకరించింది. ఇప్పటి శ్రీమతి సిరిమావో ప్రభుత్వం ఈ మిల్లు నిర్మాణం విషయమై సంప్రతింపులను తిరిగి ప్రారంభించింది.

క్యూసీలు

ప్రతి ఆదివారం సాయంత్రం జరుపబడును

పోటీలో పాల్గొనదలచిన వస్తాదులకు మంచి అవకాశము! పోటీ చేయదలచువారు వెంటనే సంప్రతించండి.

వివరములకు:

మేనేజరు - శ్రీ భారత లక్ష్మి స్టేడియం, మార్కెట్‌రోడ్, బెజవాడ - శ్రీకాకుళంజిల్లా

"తైవాన్‌లోని అమెరికన్ సేనల ఉపసంహరణ జరగాలి"

అలా జరిగితేనే చైనా అమెరికా సంబంధాలు బాగుపడతాయని చౌ ఎన్ లై స్పష్టీకరణ

లండన్, నవంబరు 8

తైవాన్ దీవినుండి, జలసంధి నుండి అమెరికన్ సైన్యాలు ఉపసంహరించటం ఒక్కటే తైవాన్ సమస్యకు పరిష్కారం. అప్పుడే అమెరికా చైనాల మధ్యగల సంబంధాలు బాగుపడతాయని చైనా ప్రధాని చౌఎన్‌లై నేడొక టెలివిజన్ గోష్ఠిలో స్పష్టం చేశారు.

కామన్వెల్త్ ప్రధానులైన పీటర్ ఫిలిప్స్ గ్రీక్ అనే బ్రిటిష్ పాత్రికేయుడు ఇటీవల కెయింగ్ కెళ్ళి చౌ ఎన్ లైతో ఈ గోష్ఠి జరిపారు. ఈ గోష్ఠిలో చౌ ఎన్ లై ఇంకా ఇలా అన్నారు:

"తైవాన్‌ను అమెరికా ఆక్రమించుకో కూర్చున్నంత వరకు ఉభయ దేశాల మధ్య సంబంధాలలో ప్రధాన మైన కూర్పు అవుతుంది. తైవాన్ దీవినుండి, జలసంధి నుండి అమెరికా తన సేనలన్నిటిని ఉపసంహరించడమే ఈ సమస్యకు పరిష్కారం."

మరొక ప్రశ్నకు సమాధానంగా చౌఎన్‌లై ఇలా అన్నారు:

"సోషలిస్టు దేశాల ఐక్యత అభేద్యం. ముఖ్యంగా చైనా రష్యాల మైత్రి ప్రపంచ శాంతికి పెట్టని కోట. ఈ మైత్రిని చూసే సామ్రాజ్యవాద దేశాలు ఎక్కువగా భయపడుతుంటాయి.

"సోషలిస్టు దేశాలు ఒకరిని చూసి ఒకరు భయపడవలసినవని లేదు. తమ జాతీయ ఆర్థిక విధానాలలో కష్టనష్టాలు మరింత హెచ్చుకోనేందుకు తమ శ్రమశక్తి ధాతువు సాంస్కృతిక ప్రయోజనాలను హెచ్చుకోనేందుకు ఒకరి

(మిగతా 7 వ పేజీలో)

ప్రధాననగరాల్లో రష్యా నూనెకు గిడ్డంగులు

విశాఖపట్నంలో ఒక కేంద్రం; ధరలతగ్గింపుపై విదేశీ నూనెకంపెనీల పేచీ

న్యూఢిల్లీ, నవంబరు 8

రాబోవు మూడేళ్లలోను సోవియట్ యూనియన్‌నుండి దిగుమతి కానున్న 20 లక్షల టన్నుల ఖనిజ తైలాన్ని నిల్వచేసి, దేశమంతటా పంచడానికి అనువుగా ప్రధానమైన నగరాలన్నిటా గిడ్డంగులు, పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇండియన్ ఆయిల్ కంపెనీ నిర్ణయించింది.

ఈ కంపెనీని భారత ప్రభుత్వం స్థాపించింది.

ఇందుకోసం బొంబాయి, అహమ్మదాబాద్, కాండ్లా, కోయంబాటూర్, చండీగఢ్, విశాఖపట్నం, ఢిల్లీ మున్నగు నగరాలను కేంద్రాలుగా ఎన్నుకున్నారు.

ఇంత పెద్దఎత్తున స్థాపిత చమురు పెట్టిన కార్యక్రమం అమలు జరిగినపుడు గౌహతి, బరౌని కేంద్రాలలో 1962 జూలై తయారయ్యే 85 లక్షల టన్నుల తైలాన్నికూడా యీ కంపెనీ పంచగలుగుతుంది.

భారత ప్రభుత్వం ఇంధనాలకోసం విదేశాలపై ఆధారపడకుండా ఉండేందుకు ఏటేటా పెరుగుతున్న డ్యూటీ రక్షణను అన్ని పెట్రోలియం పరకులమీద పదవ శాతానికి పెంచింది. దాని మిగతా రెండు కంపెనీలు మాత్రం ఒక్క పెట్రోలు మీద మాత్రమే పదులశాతాన్నా, స్టాండర్డ్ వాక్యూం, వాక్టర్స్ కంపెనీలు అనుభవిస్తున్న డ్యూటీ రక్షణవల్లనే ప్రభుత్వం స్థాపించిన ఇండియన్ ఆయిల్ కంపెనీ ధరలు కంటే తగ్గించి అమ్మడానికి వీలయిందని భారత ప్రభుత్వం భావించింది. దాని యిప్పటివరకు అన్ని పెట్రోలియం పరకులమీద పదవ శాతం డ్యూటీ రక్షణను పదులశాతానికి ప్రభుత్వం కోరినదానికి యీ కంపెనీలు యింకా యేలాంటి సమాధానాన్ని పంపలేదు.

హెచ్చు కమిషన్ ఇవ్వడానికి అంగీకరించాయి. అంటే ఇప్పటి కంపెనీల అమ్మకాధరలలో ఒక్కొక్క గాలన్ కేటులోపాద స్టాండర్డు వాక్యూం 15 న పై, వాక్టర్స్ 20 న పై, బర్మా షెల్ 12 న. పై. కమిషన్ ఇస్తామన్నాయి.

బర్మాషెల్ ఇదివరకే తగ్గించిన డ్యూటీ రక్షణను అన్ని పెట్రోలియం పరకులమీద పదవ శాతానికి పెంచింది. దాని మిగతా రెండు కంపెనీలు మాత్రం ఒక్క పెట్రోలు మీద మాత్రమే పదులశాతాన్నా, స్టాండర్డ్ వాక్యూం, వాక్టర్స్ కంపెనీలు అనుభవిస్తున్న డ్యూటీ రక్షణవల్లనే ప్రభుత్వం స్థాపించిన ఇండియన్ ఆయిల్ కంపెనీ ధరలు కంటే తగ్గించి అమ్మడానికి వీలయిందని భారత ప్రభుత్వం భావించింది. దాని యిప్పటివరకు అన్ని పెట్రోలియం పరకులమీద పదవ శాతం డ్యూటీ రక్షణను పదులశాతానికి ప్రభుత్వం కోరినదానికి యీ కంపెనీలు యింకా యేలాంటి సమాధానాన్ని పంపలేదు.

విద్యార్థులలో దేశభక్తి ప్రబోధం

న్యూఢిల్లీ, నవంబరు 8

జాతీయ జీవితంలో ఇప్పుడు తలెత్తిన అనేక అవాంఛనీయమైన పోకడలను అరికట్టేందుకు ముఖ్యంగా విద్యార్థులలో జాతీయ కార్యాచరణను ప్రవేశపెట్టేందుకు దేశభక్తి గేయాలను ప్రచారం చేయాలని కార్మిక విద్యా మంత్రుల సమావేశంలో కొన్ని సూచనలు చేశారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వారి జీవితాలు, స్వాతంత్ర్య ఉద్యమచరిత్ర సులభమైన భాషలో రచించి స్కూలు గ్రంథాలయాలకు అందజేయాలనీ, ఆకాశవాణి విద్యార్థులకార్యక్రమాల్లోనూ విద్యార్థులలో జాతీయ సైకత్యం రగుల్కొల్పడానికి ప్రత్యేక కృషి జరపాలనికూడా సూచించారు.

సోషలిస్టు దేశాల ఐక్యత అభేద్యమని, టెలివిజన్ గోష్ఠిలో వెల్లడి

లండన్, నవంబరు 8

తైవాన్ దీవినుండి, జలసంధి నుండి అమెరికన్ సైన్యాలు ఉపసంహరించటం ఒక్కటే తైవాన్ సమస్యకు పరిష్కారం. అప్పుడే అమెరికా చైనాల మధ్యగల సంబంధాలు బాగుపడతాయని చైనా ప్రధాని చౌఎన్‌లై నేడొక టెలివిజన్ గోష్ఠిలో స్పష్టం చేశారు.

కామన్వెల్త్ ప్రధానులైన పీటర్ ఫిలిప్స్ గ్రీక్ అనే బ్రిటిష్ పాత్రికేయుడు ఇటీవల కెయింగ్ కెళ్ళి చౌ ఎన్ లైతో ఈ గోష్ఠి జరిపారు. ఈ గోష్ఠిలో చౌ ఎన్ లై ఇంకా ఇలా అన్నారు:

"తైవాన్‌ను అమెరికా ఆక్రమించుకో కూర్చున్నంత వరకు ఉభయ దేశాల మధ్య సంబంధాలలో ప్రధాన మైన కూర్పు అవుతుంది. తైవాన్ దీవినుండి, జలసంధినుండి అమెరికా తన సేనలన్నిటిని ఉపసంహరించడమే ఈ సమస్యకు పరిష్కారం."

మరొక ప్రశ్నకు సమాధానంగా చౌఎన్‌లై ఇలా అన్నారు:

"సోషలిస్టుదేశాల ఐక్యత అభేద్యం. ముఖ్యంగా చైనా రష్యాల మైత్రి ప్రపంచ శాంతికి పెట్టని కోట. ఈ మైత్రిని చూసే సామ్రాజ్యవాద దేశాలు ఎక్కువగా భయపడుతుంటాయి.

"సోషలిస్టు దేశాలు ఒకరిని చూసి ఒకరు భయపడవలసినవని లేదు. తమ జాతీయ ఆర్థిక విధానాలలో కష్టనష్టాలు మరింత హెచ్చుకోనేందుకు తమ శ్రమశక్తి ధాతువు సాంస్కృతిక ప్రయోజనాలను హెచ్చుకోనేందుకు ఒకరి

(మిగతా 7 వ పేజీలో)

పళ్లంరాజు షరతులకు సుబ్బారెడ్డి నిరాకరణ

హైదరాబాద్, నవంబరు 8

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడుగా తానురావాలంటే తాను పెట్టిన షరతులను అంగీకరించాలని కోరుతూ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నంజప్పకు ఒక లేఖ వ్రాశానని శ్రీ పళ్లంరాజు చేసిన పత్రికా ప్రకటన చాలా దురదృష్టకరమని మంత్రివర్గ వ్యతిరేక ముఠా నాయకులలో ఒకరైన శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడిక్కడ వ్యాఖ్యానించారు.

ఇక్కడ తమ నివాసంలో నేడు విలేకరుల గోష్ఠిలో శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించడానికి శ్రీ పళ్లంరాజు ఆహ్వానించినప్పుడు జానారెడ్డి మరియు ఎటూ వుండవని శ్రీ యు.ఎన్. ధేబర్ స్పష్టంచేశారని అన్నారు.

అంతేగాక శ్రీ పళ్లంరాజు అధ్యక్షుడైతే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంస్థలో అధికారపదవులలో వున్నవారి విషయంలోగాని, దాని కార్యవర్గంలోగాని ఎలాంటి మార్పులు జరగవని శ్రీ ధేబర్ హామీ ఇచ్చారనీ, ఇక ఎన్నికల సంఘంలో ఖాళీ అయ్యే స్థానం విషయంలో ప్రజాతంత్రపద్ధతిలో దానికి ఎన్నికద్వారానే భర్తీచేయాలని చెప్పారనీ శ్రీ సుబ్బారెడ్డి తెలియచేశారు.

మొబుటూ చర్యలు కాంగోలో అశాంతి రెచ్చగొడుతున్నాయి

బరాసకు శ్రీ రాజేశ్వరదయాళ్ నివేదిక

బరాసు, నవంబరు 8

మొబుటూ చర్యలు కాంగో శాంతి భద్రతల పునరుద్ధారణకు భంగకరంగా ఉన్నాయని, బెల్జియం నిపుణులు కాంగోలో తిరిగి ప్రవేశించి అశాంతిని రెచ్చగొడుతున్నారని శ్రీ రాజేశ్వరదయాళ్ బరాసకు సమర్పించిన నివేదికలో తెలియజేశారు.

కాంగో యూనిక్ జాతిప్రయోజనాలదృష్ట్యా తమ గురుతర బాధ్యతలను కాంగోలోని సామాన్యులు గ్రహించుకొనేలా శ్రీ దయాళ్ పిలుపునిచ్చారు. కాంగోలోని కోటి 40 లక్షల మంది ప్రజలు శాంతి, స్వేచ్ఛ భద్రతలతో నివసించేటట్లు కాదు మెంగు కాని శ్రీ దయాళ్ అభిప్రాయం ప్రకటించారు.

బరాసు సర్వసభ్య సమావేశపు ఔచిత్యమంతటా ఈ నివేదికను ప్రకటించారు. కాంగోలోని పార్లమెంటు పద్ధతి తిరిగి పని చేసేటట్లు బరాసు చూడాలనీ, ఆఫ్రో-ఆసియా దేశాలు పక్షపాతరహిత ఒక తీర్మానం ప్రతిపాదించవచ్చునాయనీ ఆ నివేదిక సూచించింది.

కాంగో పౌరజీవితంలోని వివిధ రంగాలలో బెల్జియం జాతీయులు ప్రభుత్వంలో బరాసు సాంకేతిక సహాయం, సలహాలకు వినియోగాన్ని నిరోధించే కక్షలు క్రమేణా అభివృద్ధి చెందాయని శ్రీ రాజేశ్వరదయాళ్ తమ నివేదికలో పేర్కొన్నారు.

అ దేశ ఇంకా ఇలా తెలియచేస్తున్నది "అమాయకమైన హింసా చర్యలను సాగించిన విశ్వాసఘాతక కాంగో సైనికులకు బెల్జియం అధికారులు కాయకల్పం చేశారు. కాంగోలోని కొన్ని ప్రాంతాలలో ఇప్పటికీ ఆయుధాలు ధరించి వున్నారు. కాంగో సైనికాధికారవర్గం, తమకు నచ్చిన రాష్ట్రమైన కాటంగా అధికారులు మొండి సైనికులను బెల్జియం కార్యకలాపాలు బలపరచారు. కాంతి యుక్త రాజకీయ కార్యకలాపాలను, కాయకల్పం చేసారు.

కాంగో సైనికాధికారవర్గం, తమకు నచ్చిన కాటంగా అధికారులు మొండి సైనికులను బెల్జియం కార్యకలాపాలు బలపరచారు. కాంతి యుక్త రాజకీయ కార్యకలాపాలను, రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వం, తన సమైక్యత పునరుద్ధరణలను బెల్జియన్ల చర్యలు నిరోధించాయి.

కర్నల్ మొబుటూ జాతిక సైనిక తిరుగుబాటు ఫలితంగా సైన్యం కాంగోకు రంగంలోకి ప్రవేశించి శాంతి భద్రతలకు ప్రమాదం ఏర్పడింది; శాంతియుత రాజకీయ కార్యకలాపాలకు అవరోధం కలిగించింది.

సైన్యం పట్టాన్ని తన చేతిలోకి తీసుకొనడం ప్రారంభించింది. విదేశీ పౌరులు బెల్జియన్ పరిపాలనలో ఇష్టం వచ్చినట్లు సంచరిస్తున్న సేవలకు ఎంతో నష్ట

[మిగతా 8 వ పేజీలో]

గుంటూరు హోటళ్లకు హార్న్: అమ్మకం పన్ను విధింపునకు నిరసన

గుంటూరు, నవంబరు 8

ఆహారపదార్థాలమీద అమ్మకం పన్ను విధింపుకు నిరసనగా నేడు గుంటూరులోని శాఖీ, భోజన హోటళ్ళన్నీ సంపూర్ణంగా మూసివేశారు.

ఈ సందర్భంలో హోటలు యజమానులు ఒక కరపత్రం ప్రచురిస్తూ, హోటళ్ళలో పురుషులు వినియోగించే సరుకులలో సూటికి 90 శాతం అమ్మకం పన్ను నుండి మినహాయింపబడిన సరుకులేనని, ఇట్టి పరిస్థితిలో హోటళ్లలో తయారవుతున్న సరుకులపై అమ్మకం పన్ను విధించడం అసమంజసమని తెలియజేశారు. ఒకవైపున ఆదాయపు పన్ను చెల్లించుకూ, ఈ సరుకులు కొనుగోలు చేసినప్పుడు ఒకసారి, తిరిగి మొత్తం హోటలు యజమానులకు మీద అమ్మకం పన్ను విధించడం ఏమి న్యాయం లేదని తెలియజేశారు.

జాతీయ రహదారి పక్కన వున్న హోటళ్లకు ఈ పన్ను వర్తించదని తెలియజేశారు.

శ్రీ దయాళ్ నివేదికపై లాబీవర్గాల దిగ్భ్రాంతి

బరాసు, నవంబరు 8

కాంగో పక్షీకులపై బరాసు ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ సంపర్కత కాలు నివేదిక లాబీవర్గాలకు ఆశ్చర్యం, దిగ్భ్రమకు గురిచేసిందని పి. టి. ఐ విలేకరి తెలియజేశారు.

నివేదికలో బహిర్గతమైన బెల్జియం దోషం విస్తృతిదృష్ట్యా బరాసు శక్తిని ఎదుర్కొనడానికి అవసరమైన చర్యలకు ఎట్టి ఆలస్యం లేకుండా తీసుకొనవలసిన అవసరాన్ని లాబీవర్గాలు వ్యక్తం చేశాయి.

కాటంగా మరియు మిగతా సమస్యలపై ఒత్తిడితీసుకరావడంలో బెల్జియంకు కలిగిన దృష్ట్యా, పరిస్థితి చక్కదిద్దడంలో ఆఫ్రో-ఆసియా రాజ్యాలు కొరకరాని కొరకలుగా ఉండని భావించబడుతున్నది. రష్యన్లు కనుక ఈ విషయంలో కొరకరాని కొరకలుగా అమెరికా లాంటి దేశాలు బెల్జియాన్ని నిలదీయడానికి పూనుకొంటాయని వారు అంటున్నారు.

'పోలారిస్' రాకెట్ ప్రయోగం

ఫ్లాట్లిస్టాన్ (దక్షిణ కరోలినా), నవంబరు 8

జలాంతర్గాములనుండి వదలడానికి తయారుచేసిన అమెరికా "పోలారిస్" అనే అణు రాకెట్‌ను నిన్న ప్రయోగ ప్రాంతంపై విజయవంతంగా ప్రయోగించి చూశారు.

తన ప్రథమ ప్రయోగ సందర్భంలో ఫ్లోరిడా గోల్టాలను అణుజలాంతర్గామి "జార్జి వాషింగ్టన్" అనుసరించుకొంటున్న సందర్భంలో ఈ ప్రయోగం జరిగింది.

నవంబరు 15 న జలాంతర్గామి తన ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. అప్పుడే జలాంతర్గామికి 16 మారణాస్త్రాలను-రాకెట్లను అమర్చుతారు. ఇటీవల ప్రప్రథమంగా కిటిలో పోలారిస్ రాకెట్ ను ప్రయోగించినప్పుడు ఆ ప్రయోగ పరీక్షలలో "జార్జి వాషింగ్టన్" జలాంతర్గామి పాల్గొన్నది.

పోలారిస్ రాకెట్ శక్తిని ఇంకా పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది ప్రస్తుతం 1200 మైళ్ళదూరం వరకు వెళ్లగలదు.

గైట్‌స్కెల్ గెలుపు

లేబర్ పార్టీ నాయకత్వ పోటీలో

లండన్, నవంబరు 8

లేబరుపార్టీ నాయకత్వానికి జరిగిన ఎన్నికలలో గైట్‌స్కెల్ గెలుపొందాడు. గైట్‌స్కెల్‌కు 166 ఓట్లు, అతని ప్రత్యర్థి విల్సన్‌కు 81 ఓట్లు వచ్చాయి.

పార్టీలో మితవాది కన్నంత గైట్‌స్కెల్ నాయకుడు.

ఈ ఓటింగు రహస్య బ్యాలెట్ పద్ధతిపై జరిగింది

ఇది తమకు గొప్ప విజయమని మితవాద శిక్షకులు అంటున్నారు. దాని విల్సన్‌కు బరపరచినవారు పైవాదనను నిరాకరిస్తున్నారు. గైట్‌స్కెల్‌కు కాము అనుకున్నదానికంటె ఎక్కువ వోట్లు వచ్చినమాట నిజమేనని, అయితే తమ అభ్యర్థికి వచ్చిన 81 వోట్లు బలం, గైట్‌స్కెల్ ప్రతిష్టకు గట్టి దెబ్బ అని వారు భావిస్తున్నారు.

పార్టీలో మూడోవంతు సభ్యులకు గైట్‌స్కెల్ ప్రాతినిధ్యం వహించడం లేదన్న విషయం స్పష్టమైందని వారు వ్యాఖ్యానం చేస్తున్నారు.

లేబరుపార్టీలో సిద్ధాంతవిషయాలపై ఎంతటి తీవ్ర విభేదాలున్నప్పటికీ ఈ ఓటింగు విదితం చేసింది. ఒక్క 7 మంది తప్ప ఓటింగులో అందరూ పాల్గొన్నారు.

కార్యనిర్వాహక బాధ్యతల నిర్వహణలో స్త్రీలకు తర్ఫీదు

దేశంలో జాతీయ విద్యాసంస్థల స్థాపనకు ఆలోచన

న్యూఢిల్లీ, నవంబరు 8

మహిళా కార్యకర్తలు కొరతగావున్న రంగాలలో ఉన్నతస్థాయిని కార్యనిర్వాహక బాధ్యతలను నిర్వహించగలిగిన మహిళలకు తర్ఫీదు నివ్వడానికి దేశంలో జాతీయ మహిళా సంస్థలు ఏర్పాటు కానున్నాయి.

ఈ పథకం వివరాలను రూపొందించడానికి మహిళా విద్యాభివృద్ధి జాతీయ సమితివారు శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షతను ఒక సంఘాన్ని నియమించారు.

తృతీయ ప్రణాళికలో ఇందుకోసం కాస్కాలికంగా ఒకకోటి రూపాయలను కేటాయించారు.

అదిగా ఇలాంటి సంస్థల దేశంలో ఒకటి రెండు ఏర్పాటవుతాయి. మహిళలలో నాయకత్వానికి తగిన గుణాలను అభివృద్ధి చేసే విషయమై వీటిలో పరిశోధనాత్మకంగా తర్ఫీదు నిస్తారు.

ఈ పథకం వివరాలన్న నివేదిక ఇక్కడ జరగనున్న కాస్ట్రాల మంత్రుల సమావేశంలో నేడు సమర్పించారు.

తృతీయ ప్రణాళికలో 6—11 సంవత్సరాల వయస్సున్న బాలురలో బాలురలో పాటు బాలికలు కూడ విద్యాభ్యాసం సాగించగలరని ఆ నివేదికలో అంచనా. ఇక 11-14 సంవత్సరాల మధ్య వయస్సున్న బాలురలో బాలుర సంఖ్యలో కనీసం సగంమందైనా బాలికలు విద్యాభ్యాసం సాగించడానికి సౌకర్యాలు కలుగచేయాలన్నారు. విశ్వవిద్యాలయ స్థాయిలో బాలికల విద్యాభివృద్ధికి అవసరమైన సదుపాయాలన్నిటినీ కలుగచేయాలనీ, ప్రతి 100 గ్రామాల ప్రాంతంలోను మహిళా విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

ఇందుకోసం తృతీయ ప్రణాళికలో పంచ కోట్లరూపాయలు ఖర్చు కాగలదని అనేకులు తెలిపారు.

మహిళా విద్యాభివృద్ధికి వ 17కోట్లు పెంచివేయడానికి ప్రణాళిక సంఘం అనుమతించింది. ఇందులో ప్రాథమిక విద్యకు వ. 5 కోట్లు, మాధ్యమిక విద్యకు వ. 6 కోట్లు, సెకండరీ విద్యకు వ 5 కోట్లు కేటాయించారు.

కేంద్ర విద్యాసంస్థల్లో యీ క్రింది కార్యక్రమాలకు ఆమోదించారని ఆ నివేదికలో తెలిపారు:

1. ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయుల మధ్య తర్ఫీదులకు వ 11 కోట్లు.
2. సెకండరీ విద్యాస్థాయిలో బాలల విద్యాభివృద్ధికి బడుకోట్లు రూ.
3. స్త్రీలకు ఉన్నతవిద్య నిచ్చి, తర్ఫీదు నివ్వడానికి జాతీయ సంస్థల ఏర్పాటుకు ఒక కోటి రూ.
4. పారిశ్రామిక తర్ఫీదు కేంద్రాలను స్థాపించినపుడు కాటి కార్యక్రమాల నిర్వహణకు 58 లక్షల 80 వేల రూ.

ఇదివరకు నిర్ణయం తగినంతగా లభ్యమైతే పాఠశాలలు బాలికల కోసం, హాస్టళ్ళు వగైరా పథకాల నిర్మాణానికి రెండు కోట్ల రూ. మంజూరు చేయడానికి నిర్వహించబడిన గ్రాంట్ల సంఘం అంగీకరించింది.

తర్ఫీదు కార్యక్రమాలకు అధ్యక్షుడు డాక్టర్ థియోడర్ హ్యూగెక్ సహకారాదాయకుడవడం ప్రధానాకర్షణగా నిలుచుంది.

అమెరికా కిరాతకత్వం

విష క్రిమి, రసాయనిక అస్త్రాల తయారీపై కేంద్రీకరణ

వాషింగ్టన్, నవంబరు 2

అమెరికా సైనికాధికారులు విషక్రిమి రసాయనిక ఆయుధాలను మరింత ప్రాణాంతకమయిన జాతిని తయారు చేయించే ఏర్పాట్లు చేశారని ప్రముఖ అమెరికా పత్రిక 'న్యూయార్క్ టైమ్స్' ప్రకటించింది. అధికారవర్గాల వలన తనకీ విషయం తెలిసిందని కూడా ప్రకటించింది. ఈ ఆయుధాలు అటవీ ప్రాంతాల్లో ఉపయోగించేందుకు తగిన విధాన ప్రణాళిక తయారు చేయిస్తున్నారని 'న్యూయార్క్ టైమ్స్' తెలిపింది. ఆ పత్రిక ఇంకా ఈ విషయాలను ఇలా పేర్కొంది.

ఈ రకం ఆయుధాలపైనే కేంద్రీకరించాలని అమెరికా సైనికాధికారులు కొంతకాలంగా కట్టుబడుతున్నారని తెలుస్తోంది. ఈ ఆయుధాలు ఆక్షేప నష్టం ఎక్కువగా లేకుండా విజయం చేకూర్చగలవనీ, పైగా 'మానవకారుణ్యం' దృష్టితో కూడా ఈ ఆయుధాలే వాంఛనీయమనీ అధికారి వారన్నట.

ఈ ఆయుధాల తయారీకి ఈ సంవత్సరం ఏడుకోట్ల డాలర్లను కేటాయించారని కూడా పత్రిక సంవత్సరం ఇది మరో 60లక్షలడాలర్లకు పెరుగుతుంది.

ఏడేళ్ళలో ఈరకం ఆయుధాలకింద ఖర్చు నూరుకోట్ల డాలర్లవరకు పెరుగగలదని తెలుస్తోందని న్యూయార్క్ టైమ్స్ పత్రిక తెల్లడి చేసింది.

సరిహద్దు సమస్య

భారత - పాకిస్తాన్‌ల మధ్య సరిహద్దుల నిర్ణయించే కార్యక్రమంలో జాప్యం గోదావరి - ఇనే తుంబడ్ కరీంగంజ్, సిల్హెట్ సరిహద్దులో ప్రారంభమైంది.



నేను కుట్టింది టెయిలర్ కుట్టినంత బాగాలేదని ఒప్పుకుంటాను.

అయినా ఇందువల్ల ఎవరికి అదా అవుతుందో చూడండి!

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభ

నందమూరులో నవంబరు 7, 8 తేదీలలో

ప్రారంభకులు: శ్రీ సుందరయ్యగారు

అధ్యక్షులు: శ్రీ గుంటూరు బావనయ్యగారు,
[ప్రదేశ్ సంఘ అధ్యక్షులు.]

బహిరంగసభ

8 వ తేదీ రాత్రి 8 గంటలకు

శ్రీయుతులు సుందరయ్య, నందూరి ప్రసాదరావు, స్వర్ణ వేమయ్య, గుంటూరు బావనయ్య, తురుమెళ్ళ గోవిందయ్యగార్లు ఉపన్యసించెదరు. సభానంతరం 'కాజ దళం' వారిచే బుర్రకథ చెప్పబడును.

సూచన. నందమూరు గ్రామ కృష్ణాజిల్లాలో తేలప్రోలు-ఇందుపల్లి-వుయ్యూరు బస్సు లైనులోవుంది విజయవాడ-బందరు రైలుమార్గంలో కలిగిపల్లి రైల్వేస్టేషనుకు రెండుమైళ్ళ దూరంలో వుంది. ప్రతినిధులు 7 వ తేదీ సాయంత్రం 10 గంటలలో చేరాలి.

కార్వరినామ సంవత్సర
కృత్తిక ప. 11-3
కార్తీక బహుళ విదియ సా. 5-32

విశాలాంధ్ర

శనివారం 5-11-1960

గెయిట్ స్కెల్

గైయిట్‌స్కెల్ గెలిచాడు. బ్రిటిష్ లేబరుపార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా ఆయన మరొకసారి ఎన్నికయ్యాడు.

కాని గెయిట్‌స్కెల్ గెలుపు ఆ పార్టీ సాధారణ సభ్యులు హర్షించేది కాదు. శాంతి కాముక బ్రిటిషు ప్రజలకు అది హితమైందికాదు. అతడి గెలుపును హర్షిస్తున్నవారు అభివృద్ధి నిరోధకులూ, కన్‌సర్వేటివ్ పార్టీ మాత్రమే.

గెయిట్‌స్కెల్ "పోరాడతాను, పోరాడితీరుతాను" అని ప్రకటించాడు. కాని ఎవరిపైన? బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు పామీదత్తు చెప్పినట్లు "ఆయన పోరాడేది టోరీయిజం మీదా? పెట్టుబడిదారీ విధానం మీదనా? ఎన్నటికీ కాదు. ఆయన పార్టీ మీదనే ఆ పోరాటం."

యుద్ధానంతరం లేబర్‌పార్టీ అధికారంలోవున్నా, కన్సర్‌వేటివ్ పార్టీ అధికారంలో వున్నా అణ్వస్త్రాలపై అనుసరించిందొకే విధానం. అంతర్గత విధానాల్లోనూ పెద్ద తేడా లేదు. లేబర్‌పార్టీ ఆ విధానాలతో గత ఎన్నికల్లో విజయం పొందలేకపోయింది. గెయిట్‌స్కెల్‌కు తద్వారా అభ్యర్థి మంచి గుణపాఠం కాదు. బ్రిటన్ అణ్వస్త్రాలను తయారుచేస్తూ, అమెరికాతో కలగాపులుండే విధానాన్నే అతడనుసరించాడు. పరిశ్రమలను జాతీయం చేయాలనే పార్టీ కార్యక్రమ భాగాన్ని మార్పుచేయాలని పట్టుబట్టాడు.

స్కార్‌బరో లేబర్ పార్టీ మహాసభ అందుకు విరుద్ధమైన తీర్మానాలను ఆమోదించింది. బేషరతుగా, ఏకపక్ష చర్యగా అణ్వాయుధ ఉత్పత్తిని నిలుపుచేసి, ఉన్నవాటిని ధ్వంసం చేసి, భవిష్యత్తులో వాటి తాడనాన్ని నిషేధించే విధానాన్ని చేపట్టాలనితీర్మానించింది. అమెరికాకు బ్రిటన్‌లో సైనిక శిబిరాలు, ఆశ్రయాలు యివ్వరాదని ఉద్ఘాటించింది. పార్టీ కార్యక్రమంలో జాతీయం చేసే విధానానికి సంబంధించిన నాల్గవ క్లాజును పునరుద్ఘాటించింది. కాని అదొక భాగమే. ఇటు ప్రాథమిక కార్యక్రమాన్ని తిరగదోడుతూ గెయిట్‌స్కెల్ ప్రవేశపెట్టిన పన్నెండుఅంశాల ప్రకటనను మహాసభ ఆమోదించింది. అక్కడే వున్నది బలహీనత.

ఏమైనా ప్రధానాంశాల్లో మహాసభ చేసిన నిర్ణయాలను ప్రతిఘటిస్తానని గెయిట్‌స్కెల్ బహిరంగంగానే ప్రకటించాడు పార్లమెంటరీ పార్టీలో వున్న బలంతో ఇప్పుడు మళ్ళీ నాయకత్వాన్ని చేజిక్కించుకున్నాడు.

ఇప్పటికే బ్రిటన్ అమెరికన్ కబంధ హస్తాల పట్టులో చిక్కుకొని కొట్టుమిట్టాడుతోంది. కొన్ని విమానాశ్రయాలను అమెరికాకు ఒప్పగించి, దాని ప్రచ్ఛన్నయుద్ధ ఉన్మాద చర్యలకు దోహదమిస్తోంది. సోవియట్ ఆధ్యక్షుడు కూల్చివేసిన గూఢచారివిమానం యు.టి 47 బ్రిటిషు స్థావరంనుండే బయలుదేరింది. ఇప్పుడు అమెరికన్ పోలారిస్ జలాంతర్గాములకు నిలయంగా స్కాట్‌లెండ్‌లోని హోలీ లాక్ నౌకాశ్రయాన్ని ఒప్పగిస్తున్నట్లు బ్రిటిషు ప్రధాని మాక్మిలన్ ప్రకటించాడు.

బ్రిటన్ కర్మం కాలి, ఆ ప్రకటనచేసే విషయంలో కూడా అమెరికా ఒత్తిడివలన బహిరంగంగా బ్రిటిషు ప్రభుత్వం ముందు చెప్పిన మాటలను దిగమింగక తప్పిందికాదు. బ్రిటన్ అమెరికాలమధ్యసంప్రదింపులు జరిగినమీదటే ఆ జలాంతర్గాములు అవసరమైనపుడు వని చేస్తాయని బ్రిటిషు ప్రధాని ముందు ప్రకటించాడు. దానిపై అటువంటి హామీ ఏదీ లేదని అమెరికా వెల్లడించింది. ఆ మాటా నిజమేనని బ్రిటిషు ప్రభుత్వం మరునాడే తెల్లమొఖం వేసింది.

అమెరికా యుద్ధోన్మాద విధానాలకు దాసోహమంటున్న బ్రిటిషు ప్రభుత్వానికి దాసానుదాసుణ్ణనే విధానాన్ని చేపట్టుతున్న అభివృద్ధి నిరోధకుడు గెయిట్‌స్కెల్. ఈ విధానాలూ నాయకత్వాలూ ప్రపంచ శాంతికి భంగకరం. బ్రిటిషు ప్రజలకే ప్రమాదకరం అందుకే యీ విధానాలనూ నాయకులనూ ప్రతిఘటించే శక్తులు నానాటి బ్రిటన్‌లో బలపడుతున్నాయి.

అర్థవై సంవత్సరాలుగా లేబర్‌పార్టీ నాయకత్వం స్కార్‌బరో మహాసభలో పొందినంత ఓటమి నెన్నడూ పొందలేదు.

గెయిట్‌స్కెల్ గెలిచాడన్న మాటేగాని బహుటపార్టీలో అతనికిబలం తక్కువ. పార్లమెంటరీ పార్టీ సభ్యుల్లోనే మూడవవంతు అతన్ని వ్యతిరేకిస్తున్నారని పోటీ ఫలితాలవల్ల విదితమవుతోంది. బ్రిటిషు ప్రభుత్వ మనుసరిస్తున్న విదేశాంగ విధానాన్నిగాని, రక్షణ విధానాన్నిగాని సవాల్ చేయరాదన్నది గెయిట్‌స్కెల్ వాదం. అందుకు భిన్నంగా బ్రిటన్‌లో అమెరికా బలాంతర్గాములకు ఆశ్రయమివ్వరాదని లేబర్‌పార్టీ సభ్యులు కనీ మంది తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నట్లు వార్తలు.

ఈ వ్యతిరేకత నానాటి ప్రబలక తప్పదు. అలా జరక్కపోతే అందరికంటె ముందు అణ్వస్త్ర ప్రయోగాలతో నష్టేట మునగేది బ్రిటనే. బెర్ట్రండ్ రస్సెల్ వంటి శాస్త్రజ్ఞులు, ప్రజలూ తమ ఆందోళనను నిత్యం వ్యక్తం చేస్తున్నారు. ఏమైనా కార్మిక వర్గంలో అక్కడమాన్పురావడం అన్నిటికీ ముఖ్యం. అందుకు బహానాశవ్వడుచూపుతూ మహా నీయుడు చెప్పినట్లు, "బ్రిటిషు కార్మికులు ఎంత త్వరగా తమను పట్టిన బూర్జువా అంటు వదిలించుకుంటారో వేచిచూదాం."

పశ్చిమజర్మనీలో అమెరికా బలాలు సగానికి తగ్గింపు?

న్యూయార్కు, నవంబరు 3

పశ్చిమ జర్మనీలో ప్రస్తుతం 6లక్షల మంది అమెరికా సైనికులున్నారు. ఇందులో సగానికి సగం తగ్గించవలసుకొన్నట్లు అమెరికా నుండి వచ్చిన వర్తమానం పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు అడినోవర్‌ను కలవరపరుస్తున్నట్లు తెలుస్తుంది.

అమెరికానుండి బైటికి అవసరానికి ప్రవహించుతున్న బంగారాన్ని ఆపుచేయడం కోసం విదేశాలలో అమెరికా ఖర్చులను తగ్గించుకో దలచినట్లు ఐసెన్‌హోవర్ అడినోవర్‌కు ఒక ఉత్తరం వ్రాశారు.

ఐసెన్‌హోవర్ తన ఉత్తరంలో సైనిక వ్యయాన్ని తగ్గించనున్నట్లు విస్పష్టంగా తెలియజేయలేదు కానీ అమెరికా బంగారం బైటికి పోకుండా ఆపుచేయడానికి ఉన్న సులభమార్గం పశ్చిమ జర్మనీలో ఉన్న అమెరికా సైన్యాలను తగ్గించడమేనని అడినోవర్‌కు తెలుసు

అమెరికా ఆర్థికవేత్తలు రహస్యంగా ఈ విషయాన్ని చర్చిస్తున్నారు అయితే ఈ విషయంలో తీసుకోదగు చర్యను కూడ కాథాధ్యక్షులకి వదలివేయాలని అనుకుంటున్నారు.

ఐసెన్‌హోవర్ ఇటువంటి ఉత్తరం అడినోవర్‌కు వ్రాశాడా లేదా అన్న ప్రశ్నకు అమెరికా అధికారులు మౌనంగా పూరుకుంటున్నారు.

విదేశాలలో తమ సైనిక బలగాలను తగ్గించుకోవడమే పొదుపుకు తక్షణ మార్గంగా ఐసెన్‌హోవర్ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ నెలలోనే అమెరికా ఖజానాశాఖ కార్యదర్శి డిల్లాన్ ఎండర్సన్, విదేశాంగ శాఖ ఉపమంత్రి డగ్లస్ డిల్లన్ పశ్చిమ జర్మనీ వెళ్ళనున్నారు.

పాశ్చాత్య పార్లమెంటరీ పద్ధతి

ఘనా కార్మిక నాయకుని వ్యతిరేకత

అక్రా, నవంబరు 3

కెండు శేఖ అంతకన్నా ఎక్కువ పార్టీల అధికారం కోసం పనిచానికి పోటీగా మరొకటి నిలబడే పార్లమెంటరీ పద్ధతి అఫ్రికాకు అవసరం లేదని, ఘనా ప్రెడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాన్ టెట్టిగా అన్నారు

అక్రాలో ఒక హైస్కూలు కాన్వొకేషన్ క్లబ్బులో పాల్గొంటూ, ఆయన ఇంకా ఇలా అన్నారు

ఆఫ్రికా తనిపద్ధతిలో, అలవాటులో, ఆచారాలలో పాతుకని విశిష్ట సిద్ధాంతాలను ఆఫ్రికా అంగీకరించలేదు.

వ్యక్తిగత ప్రయోజనాలను చర్చించుకోడానికి మాత్రమే సమావేశమయ్యే విశిష్ట కార్మిక సంఘాలు అంటిది ఘనా కార్మికసంఘం కాదని అన్నారు దానిధ్యేయం పలవు రాజ్యాధిపత్యాన్ని కూల్చడం అని ఆయన తెలియజేశారు

రష్యా ఆర్థిక సహాయం తీసుకోడానికి థాయ్‌లాండ్ సంసిద్ధత

బాంకాంక్, నవంబర్ 3

సోవియట్ యూనియన్‌నుండి ఆర్థిక సహాయం తీసుకోడానికి తాము సిద్ధంగా ఉన్నామని థాయిలాండ్ ప్రధాని ఫీల్డ్ మార్షల్ సరిత్ ధనరాజ్ నేడన్నారు.

సోవియట్ సహాయాన్ని తీసుకోడానికి అంగీకరించినంత మాత్రాన తమ విదేశాంగ విధానం మారిందని భావించకూడదని ప్రధాని పత్రికా విలేకరులతో అన్నారు

థాయ్‌లాండ్‌కు సోవియట్ ఆర్థిక సహాయం చేయడానికి సిద్ధంగావుందని ఈనెలారంభంలో రష్యా రాయబారి నికోలాయెవ్ అన్నారని ప్రధాని తెలియజేశారు. తాము కమ్యూనిజానికి బద్ధ శత్రువులమైనా, ఆ సహాయాన్ని తీసుకొంటామని థాయ్‌లాండ్ ప్రధాని అన్నారు.

థాయ్‌లాండ్‌లాంటి కాదరిక ప్రభుత్వాలతో స్నేహసంబంధాలను సోవియట్ ఎప్పుడూ పెట్టుకొనే వున్నదని సోవియట్ రాయబారి జవాబు చెప్పారు. కాస్త్రో, స్వీడన్, నేపాల్‌లను తమసందర్భంలో ఆయన పేర్కొన్నారు.

ఈ సహాయానికి మొట్ట మొదటి చర్యగా థాయ్‌లాండ్ సోవియట్ యూనియన్లమధ్యవర్తకం మెరుగుపరిచడానికి అంగీకరించామని ప్రధాని అన్నారు. ప్రస్తుతం రష్యా, థాయ్‌లాండ్ నుండి రబ్బరు కొంటుంది.

టిమెషేంకో పదవిలో మార్పు

మాస్కో, నవంబరు 3

మార్షల్ సెమియాన్ టిమెషేంకో స్థానే జనరల్ వ్లాడిమిర్ కొమరావ్‌ను సోవియట్ రక్షణ మంత్రిగా నియమించినట్లు ప్రభుత్వరక్షణ మంత్రిత్వశాఖ పత్రిక "రెడ్ స్టార్" నేడు తెలియజేసింది. టిమెషేంకో 1954 నుండి బైలోరష్యా సైనికజిల్లాకు కమాండర్‌గా వున్నారు. సోవియట్ కాకేసస్ కమాండర్ మార్షల్ సెడెనిన్ హఠాత్తుగా చనిపోవడంతల్లో సోవియట్ సైనిక వ్యవహారాలలో మార్పులు జరుగుతాయని పరిశీలకులు భావించుకున్నారు.

భద్రావతి ఉక్కు కర్మాగారాభివృద్ధి

పశ్చిమజర్మనీ కంపెనీలతో మైసూరు ఒప్పందం

బెంగుళూరు, నవంబరు 3

భద్రావతిలో మైసూరు ప్రభుత్వం నడుపుతున్న ఉక్కు కర్మాగారాభివృద్ధికోసం యంత్రాలు సప్లయి చేయడానికి మైసూరు ప్రభుత్వం మూడు పశ్చిమ జర్మనీ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నది.

ఈ కర్మాగారం ప్రస్తుతం ఏటా 30 వేల టన్నుల ఉత్పత్తికి కలిగివున్నది. దీనిని ఒక లక్ష టన్నుల ఉత్పత్తికి పెంచాలని యత్నిస్తున్నారు

యంత్రాలను సప్లయిచేయడం, వాటిని భద్రావతిలో స్థాపించడమే గాక కొందరు ఇంజనీర్లకుకూడా పశ్చిమ జర్మనీలో శిక్షణనిస్తామని ఆ సంస్థ కంపెనీలు అంగీకరించాయి.

ఈ పథకం ప్రకారం ఇక్కడకూడ అత్యధునాతనమైనదని చెప్పబడుతున్న ఎల్. డి. పద్ధతిలో ఉక్కుకడ్డీలను కూడ తయారు చేస్తారు.

విదురాశ్రమానికి రాష్ట్రపతి ప్రారంభం

ధారానగర్‌గంజ్, ఉత్తరప్రదేశ్ నవంబర్ 3

నేడిక్కడ గంగానది ఒడ్డున విదుర ఆశ్రమానికి రాష్ట్రపతి ప్రారంభోత్సవం జరిగింది.

ఆనందభవనంలో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఇలా అన్నారు.

"మన ప్రాచీన చరిత్రలో రాజులు, చక్రవర్తులే కాక, విదురునివంటి మహర్షులూ ఉన్నారు. విదురుడు సేవకుడు, నీతిమాలడేమో ఆయనబోధలు ఈనాటికీ ఉపయోగపడతాయి" అని రాజేంద్రప్రసాద్ అన్నారు.

దుర్యోధన సభకు కృష్ణుడు రాయబారం వెళ్ళినప్పుడు, దుర్యోధనుని ఆతిథ్యం నిరాకరించి, విదురునిఇంట్లో పస్గుబిత్యంబాన శ్రాగాడని ప్రతీతి. ఆమెయొక్కలు విదురాశ్రమంలో విస్తారంగా ఏర్పాటుచేశారు.

పాలకాతికో చెక్కిన విదురుని విగ్రహాన్ని రాష్ట్రపతి ఆవిష్కరించారు, వేలాది ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

ఈ ప్రాంతం బిజ్నౌర్ జిల్లా కేంద్రానికి ఆరుమైళ్ళ దూరం. నూరు ద్వారానికి సుమారుమైళ్ళ దిగువనవుంది. విదురుడు ఇక్కడ తపస్సు చేశాడని ప్రాచీనగాథ.

మూలగంధ కుటి వార్షికోత్సవాలు

వారణాశి, నవంబరు 3

సారనాథ్‌లోని మూలగంధ కుటి 29వ వార్షికోత్సవం నేడిక్కడజరిగింది

వారణాసి సంస్కృత విద్యాలయంలో పాలీభాష అధిపతి ధర్మతజగదీశ్ కాశ్యప్ సభకు అధ్యక్షత వహించారు. సింహాళ, బర్మా, థాయ్‌లాండ్ దేశాలనుండి 500 మంది ప్రతినిధులు హాజరైనారు

మహారాష్ట్ర ప్ర. సో. పార్టీ మహాసభ

బొంబాయి, నవంబరు 3

భాషా శాస్త్రాలతోనూ పోరాడిన వారు భాషా దురభిమానం పెరగకుండా జాగ్రత్తలను తీసుకోవాలని నేడిక్కడ మహారాష్ట్ర ప్ర. సోషలిస్టు మహాసభలో మాట్లాడుతూ శ్రీ అశోక్ మెహతా హెచ్చరిక చేశారు

ప్రత్యేక మహారాష్ట్రం ఏర్పడిన తరువాత, సంయుక్త మహారాష్ట్ర సమితిలోఉండి ప్ర సో పార్టీ విడిపోయిన తరువాత పార్టీ మహాసభ జరగడం ఇదే మొదటిసారి.

మూడు రోజులపాటు జరిగే ఈ మహాసభకు పార్టీ ప్రధాన కార్యదర్శి యూసఫ్ జి.మెహరీ అధ్యక్షత వహించారు. సభకు దాదాపు 800మంది ప్రతినిధులు వచ్చారు.

మహాసభను ప్రారంభిస్తూ శ్రీ అశోక్ మెహతా ప్రసంగించారు ప్రత్యేక మహారాష్ట్రం ఏర్పడిన తరువాత సంయుక్త మహారాష్ట్ర సమితి పుండలపడిన అవకరంలేదని ఆయనన్నారు. కమ్యూనిస్టులు సమితిని యింకా కొనసాగిస్తున్నందుకు విమర్శించారు. మహారాష్ట్రంలో సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి సమితిని వినియోగించుకోవాలని కమ్యూనిస్టులు చెప్పుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావించి రాష్ట్రాల్లో వేరువేరుగా సోషలిజాన్ని నిర్మించడం సాధ్యంకాని పనన్నారు.

శ్రీ గోరే తన అధ్యక్షోపన్యాసంలో కూడా పియస్‌పి సమితి నుండి విడిపోవడాన్ని సమర్థించారు.

ప్రణాళికాసంఘం పెద్దరికం

వ్యతిరేకించాలని అస్సాం మంత్రి

షిల్లాంగ్, నవంబరు 3

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి పరి ప్రణాళికాసంఘం పెద్దరికానికి వ్యతిరేకంగా తిరుగుబాటు లేవదీయవలసిందేనని అస్సాం ప్రణాళికా శాఖమంత్రి శ్రీ కె పి. త్రిపాఠీ అభిప్రాయం వెలిబుచ్చారు.

తృతీయ ప్రణాళికకు కామన్-టేటాయించుకొన్న పెంపొన్ని తగ్గించకుండా యథాతథంగా వుంచితీరాలని పశ్చిమ బంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ పట్టుబడుతున్న విషయం పాఠకులకు విదితమే.

అస్సాంకు తృతీయ ప్రణాళికలో 150 కోట్ల రూపాయలను కేటాయించాలని రాష్ట్ర శాసనసభలో త్రిపాఠి ప్రతిపాదించుకూ రాష్ట్రం చాలా వెనుకబడివున్న కారణంగా ఈ పెంపొన్ని ప్రణాళికాసంఘం అంగీకరించాలని కోరాడు.

తృతీయ ప్రణాళికకోసం అస్సాం రాష్ట్రం యాభై అరవై కోట్ల రూపాయలకు మించి పెట్టగలదన్నారు

వలసపాలనా విధానాన్ని అంతం చేయాలి

ఆసియా - ఆఫ్రికా రాజ్యాల తీర్మానం

విశాఖ (న్యూయార్కు) నవంబరు 3

వలస పాలనా దుష్ట విధానాన్ని త్వరలో అంతంచేయాలని కోరుతూ ఆసియా ఆఫ్రికా దేశాలు రూపొందించిన తీర్మానాన్ని సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టడానికి ఒక తీర్మానాన్ని తయారు చేశాయి. ఆయా దేశాలలో అల్పసంఖ్యాకులు, పాలకులు విద్యార్థులు సాగుతూ ఏ ప్రాంతానికీ స్వాతంత్ర్యాన్ని నిరాకరించకూడదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు. ఈ తీర్మానాన్ని ఉరుగ్వే ఆఫ్రికా దేశాల తరపున ప్రత్యేకంగా భారతదేశం, సైరియా, ఇండోనేషియా గినియా, ఇరాక్, నేపాల్ దేశాల ప్రతినిధులతో నిర్మించిన రచనా సంఘం తయారుచేసింది.

విశాఖ సర్వసభ్య సమావేశంలో సోవియట్ ప్రధాని కృశ్చేవ్ కలవ రాజ్యాల స్వాతంత్ర్యం గురించి తీర్మానం ప్రతిపాదించిన ప్రణాళికకు ఇది ప్రత్యామ్నాయ ప్రణాళికగా పరిణమించవచ్చునని రాయిటర్ విలేఖరి వ్యాఖ్యానం.

ఈ ప్రతిపాదన కమిటీదశలో కాక సరాసరి విస్పష్ట సమావేశాలలోనే చర్చకు రావచ్చునని వార్త.

వలసదేశాలను కాపాడుతున్న రాజ్యాలు ఈ తీర్మానాన్ని సూత్రప్రాయంగా వ్యతిరేకించక పోవచ్చునని, కాని తీర్మానంలోని భాషాపరమైన అక్కడక్కడ అభ్యంతరం చెప్పవచ్చునని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

ఎడు కొబ్బరి దిగుమతికి అవకాశం

పాలక్కాడ్ జిల్లాలోని కొబ్బరి నూనె పరిశ్రమ దారులకు ముందు అవకాశం యివ్వాలని నూనె పిండ్ల యజమానుల కేంద్రాన్ని కోరారు

బాలబాలికలకు నిర్బంధోచిత విద్య

తృతీయ ప్రణాళికా కాలంలో కార్యక్రమంపై డాక్టర్ శ్రీమాలి సూచనలు

న్యూఢిల్లీ, నవంబరు 3

ఆరూ పదహారేండ్ల సంవత్సరాల మధ్య వయస్కులగు బాల బాలికలకు నిర్బంధోచిత విద్యను గరిపే కార్యక్రమాన్ని తృతీయప్రణాళికాకాలంలో జయప్రదంగా అమలు జరిగేందుకు కేంద్ర విద్యా మంత్రి శ్రీ మాలీ శాలలు అంశాల కార్యక్రమాన్ని సూచించారు.

రాష్ట్ర విద్యాసంస్థల సమావేశంలో ఇయన పేడుప్రసంగిస్తూ నిర్బంధోచిత ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టేందుకు వెంటనే అన్ని రాష్ట్రాల్లోనూ కొత్త శాసనాలను చేయాలన్నారు. విద్యాసంస్థలు తీసుకోవలసిన మొట్టమొదటి చర్యగా దేనని అయన చెప్పారు

నిర్బంధోచిత విద్యావిధానమైనప్పుడు అమలులోవున్న చట్టాలన్నింటికీ కాలదోషం పట్టింది. ఈ సందర్భంలో ఢిల్లీ రాష్ట్రంకోసం పార్లమెంటులో ప్రవేశపెట్టినబిల్లును ఆధారంచేసుకొని రాష్ట్ర మంత్రులు తమ తమ రాష్ట్రాల్లో శాసనాలను ప్రవేశపెట్టాలని ఆయనకోరారు.

తల్లిదండ్రులు తమ బిడ్డలను స్కూళ్ళకు పంపించేటట్లు చేయడానికి తగిన ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి ఎడతెగనిప్రచారాన్ని సాగించవలసి వుంటుందని కూడా ఆయన సూచించారు.

పేదల పిల్లలకు పౌర్యక్రమాలకు, బట్టలను, మధ్యాహ్నం ఉచితభోజనం వీటన్నిటికీ మొత్తం ప్రజలను సమీకరించాలని ఆయన పురోగా సూచన చేశారు.

ఈ కార్యక్రమంలో అన్నిటికంటే ముఖ్యమైనది ఉపాధ్యాయుల సమస్య సమర్థులైన ఉపాధ్యాయులను తీసుకొని, వారి పని పరిస్థితులను కాగు పరచవలసిన అవసరం కలదని శ్రీ మాలి అన్నారు. శిక్షణపొందిన ప్రాథమిక ఉపాధ్యాయునికి సెలవు యాభై, శిక్షణ పొందని ఉపాధ్యాయునికి 40 రూపాయలు అంచా కష్టసహనీయ జీతాన్ని నిర్ణయించాలన్నారు. ఈ జీతాలకు తోడు ప్రభుత్వోద్యోగులకు మామూలుగా చెల్లించే కరువుభత్యం వగైరా, వృద్ధాప్యంలో పెన్షన్, వాటిడ్డంతో స్కాలర్ షిప్పులు వీటన్నిటికీ అవకాశం కల్పించాలి అప్పుడే ఉపాధ్యాయవృత్తికి కరియైన వారిని ఆకర్షించడానికి వీలవుతుంది.

సెకండరీ విద్యారంగాన్ని గురించి డాక్టర్ శ్రీ మాలి ప్రస్తావించి మామూలుగా యిప్పుడు పనిచేస్తున్న హైస్కూళ్ళను బహుళార్థ సాధక స్కూళ్ళుగా మార్చుటకు అవసరం కలదన్నారు. ఇలాంటి బహుళార్థసాధక స్కూళ్ళలో పనిచేయడానికి అవసరమైన ఉపాధ్యాయులను తయారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కేరళలో జాతీయ ఉపాధ్యాయ శిక్షణా కళాశాలను నెలకొల్పాలని ఆలోచించుతున్నదనికూడా శ్రీ మాలి చెప్పారు.

ఇంక యూనివర్సిటీ విద్యను గురించి మాట్లాడుతూ డాక్టరు శ్రీ మాలి యూనివర్సిటీల్లోకి విద్యార్థులను తీసుకోవడం సాధ్యమైనంత వరకూ తగ్గించాలన్నారు. యూనివర్సిటీ విద్యవలన బాగా ప్రయోజనం పొందగలిగిన విద్యార్థులకు మాత్రమే యూనివర్సిటీ విద్యను పరిమితం చేయాలనీ, అప్పుడే విద్యా ప్రమాణాలను కాపాడేందుకు వీలవుతుందని యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ గట్టిగా అభిప్రాయపడుతున్నట్లు ఆయన చెప్పారు.

డెహ్రాడూన్‌లో కాగితం ఫ్యాక్టరీ

కేంద్రమంత్రి శ్రీ కృష్ణప్పచే ప్రారంభోత్సవం

డెహ్రాడూన్, నవంబరు 3

రోజుకు ఆరు టన్నుల కాగితం తయారు చేసుకునే కాగితం ఫ్యాక్టరీకి నేడిక్కడ వ్యవసాయ శాఖామంత్రి శ్రీ యమ్. వి. కృష్ణప్ప ప్రారంభోత్సవం జరిపారు.

60 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించబడిన ఈ ఫ్యాక్టరీ కొత్త పద్ధతిలో, ఇంతకుముందు వినియోగించని ముడిపదార్థాలతో కాగితాన్ని తయారు చేస్తుంది.

కాగితం తయారు చేయడానికి కావలసిన ముడిపదార్థాలు భారతదేశానికి హిమాలయ కొండల్లో వున్నప్పటికీ వాటిని రవాణాచేయడంలో ఇబ్బందులున్నాయి. అందువల్లనే యితర పదార్థాలను ఉపయోగించడానికి నిర్ణయించారు.

ఫ్యాక్టరీకి శ్రీ కృష్ణప్ప ప్రారంభోత్సవం జరపుకూ ఇటీవల జరిపిన పరిశోధనల ఫలితంగానే కొత్త పద్ధతుల్లో కాగితం తయారుచేయడం సాధ్యమైనదని పరిశోధక నిపుణులను శ్లాఘించారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి సహకరించిన అమెరికన్ సాంకేతిక సహకార బృందానికికూడా ఆయన కృతజ్ఞతను తెలియచ్చారు.

కాగితం గొప్పకారైనా కళ్ళకు పూసుకొనే పద్ధతిని మానివేస్తే ప్రజా స్వాతంత్ర్యం వర్ధిల్లుతుందం బులంగీర్ నగరంలో శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ గురువారంనాడు అన్నారు.

సప్తమ సాహిత్య వారోత్సవం

20,000/- ల సాహిత్యం అమ్మకం

సాహిత్య వారోత్సవ ప్రత్యేక ప్రాధాన్యతను గూర్చి, విశాలాంధ్ర దినపత్రిక విశిష్టతను గూర్చి నవంబరు 1వ నేడీ విజ్ఞప్తిలో పేర్కొన్నాము. కార్యకర్తలూ, సాధారణ సభ్యులూ, అభిమానులూ తమవంతు కర్తవ్యాన్ని నెరవేర్చమని విజ్ఞప్తి చేశాము.

సాహిత్యవారం ప్రారంభించి నేటికి నాల్గవ రోజు.

నేటివరకూ అందిన వార్తలనుబట్టి కొన్ని ప్రాంతాలు బాగా కదులుతున్నట్లూ, పలుప్రాంతాలు కదలవట్లూ తేలుతున్నది.

విజయవాడపట్టణం ఆదర్శం

ఇంతవరకు పట్టణాలుగా తీసుకున్నా, యీనిట్లనూ తీసుకున్నా విజయవాడది అగ్రభాగంలాం. ఇప్పటివరకు రు. 3000/-ల సాహిత్యం అమ్మారు. వార్డు కమిటీలు పోటీపడి అమ్ముతున్నాయి. 24 వ వార్డు ఒక్కటే రు. 600/- ల సాహిత్యం అమ్మింది. విజయవాడ సమితినీ, కార్మికులనూ అభినందిస్తున్నాము.

మాదుపేరు సబ్ - సెంటరు నిన్నటివరకు రు. 1800/- ల సాహిత్యం అమ్మింది. కొన్ని తాలూకాలు ప్రత్యేకంగా చొరవ చూపిస్తున్నట్లు వార్తలందాయి.

మారుపేరు విశాలాంధ్ర ఏజంటు శ్రీ సత్తి కృష్ణారెడ్డి ఒక్కరే రు. 200/- ల పుస్తకాలు అమ్మారు.

ఏలూరు మహిళాదళం

శ్రీమతి అన్నే అనసూయ, శ్రీమతి గారపాటి కమలగార్లు దళంగా ఏర్పడ్డారు. మొదటిసారి తీసుకున్నవి రు. 457/-లు గాక, స్థానిక స్టాలునుండి రు. 200/-ల సాహిత్యం తీసుకున్నారు. అన్నీ రెండురోజుల్లోనే అమ్మివేశారు. తిరిగి రూ 500/-ల సాహిత్యం తీసుకొని వెళ్లారు ఇంటింటికీ తిరిగి అమ్ముతున్నారు. ప్రతియిల్లు వారిని ప్రోత్సహించినట్లు తెలియజేశారు.

చొరవతోబాటు ఉత్సాహం. పట్టుదలా చూపుతున్నారు. వీరికి మా ప్రత్యేక ధన్యవాదాలు.

అమ్మనబ్రోలు బ్లాక్ (ఒంగోలు తాలూకా). రూ 250/ల పుస్తకాలు తీసుకొనివెళ్ళారు.

కరవదిలో 10 కాపీలతో విశాలాంధ్ర క్రొత్త ఏజన్సీ ప్రారంభించారు.

* * *

విజయనగరంవారు రూ 400/- పుస్తకాలు కొన్నారనీ, డాక్టర్ కె బి కృష్ణగారి పుస్తకాలూ, సోవియట్ పైన్సు పుస్తకాలూ బాగా అమ్ముడైనట్లు విశాఖపట్టణం సబ్ సెంటరు వారు తెలియజేస్తున్నారు.

కదలండి, కదిలించండి

కొన్ని ప్రాంతాలూ, కొన్ని కమిటీలూ, కొంతమంది వ్యక్తులూ కదిలితేనే రు 20,000/-ల సాహిత్యం అమ్మగలిగాం. ఎంతోమందిని కలుసుకోగలిగాం; కొంత రాజకీయ ప్రయోజనాన్ని సాధించగలిగాం.

కాని, కదలని ప్రాంతాలూ, కమిటీలూ, వ్యక్తులూ ఉన్నాయి. వ్యవధి తక్కువగా ఉన్నా వీరంతా రంగంలోకి రావాలి. సాహిత్య ఉద్యమంలో తమ పాత్రను నిర్వహించాలి.

విశాలాంధ్ర పత్రిక

దిన పత్రిక వేల గొంతుకల పెట్టు. ఏ ప్రజా ఉద్యమానికైనా, ఏప్రజాతంత్ర కార్యక్రమానికైనా, ఏ అభ్యుదయ వర్గానికైనా విశాలాంధ్ర దినపత్రిక పెద్ద అండ, అమూల్యమైన ఆయుధం. దీని అమ్మకాన్ని యెంతగా పెంచితే ప్రజాశక్తులు అంతగా బలపడతాయి.

చందాదారులను విరివిగా చేర్చిందండి, ఏజన్సీలు లేనిచోట్ల యేర్పరచండి.

పత్రికగూర్చి ప్రత్యేకశ్రద్ధ వహించండి ;

మీ మీ అనుభవాలను వెంట వెంటనే విజయవాడ కార్యాలయానికి తెలియజేయండి.

చైతన్యంతో చొరవ తీసుకోండి ;

పట్టుదలతో ముందుకు సాగండి ! !

ఇట్లు
అభివందనములతో,
ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యాలయం.
హైద్రాబాద్, 4-11-60.

జనవరిలో ప్రదేశ్ కిరాణా వర్తక మహాసభ

విజయవాడ, నవంబరు 3

ఆంధ్రప్రదేశ్ కిరాణా వర్తకమహాసభను 1961 జనవరిలో విజయవాడలో జరపాలని యిక్కడ జరిగిన ప్రదేశ్ కిరాణా వర్తక ప్రతినిధుల సమావేశంలో తీర్మానించారు.

ఆంధ్ర ప్రదేశ్‌లోని కిరాణా వర్తకుల ప్రతినిధుల సమావేశం అక్టోబరు 30 న నేడిక్కడ యిక్కడ జరిగింది. సమావేశానికి శ్రీ సోమిశెట్టి వరకి. హోలావుగారు అధ్యక్షత వహించారు.

ఆహార వస్తువులలో కల్తీనిరోధక చట్టంలవల చిల్లర కిరాణావర్తకులు యిబ్బందులను గూర్చి అధ్యక్షులు ప్రసంగించారు. ఈ ఆహార పదార్థాలలో కల్తీకి కారణమైనవారికి అందుకు బాధ్యత వహించేవిధంగా చట్టాన్ని సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

తరువాత శ్రీ కొనిచేటి వెంకటేశ్వరరావు కూడా కిరాణా వర్తకుల యిబ్బందులను గూర్చి ప్రసంగించారు.

ఈ సమావేశంలో విజయవాడ కాఫీ, కిరాణా చిల్లర వర్తకుల ప్రతినిధులు, రాజమండ్రి వర్తకులు, కిరాణా చ

నదీజలాల పంపకంలో పొరుగు రాష్ట్రాల కుతర్కాలు

క్షామప్రాంతాల ప్రయోజనాలకు వ్యతిరేకమని తూ. గో. జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఖండన

కాకినాడ, నవంబరు 8

కృష్ణా, గోదావరీ నదీజలాల పునఃపంపకం గురించి మైసూరు, మహారాష్ట్రాలు చేస్తున్న కుతర్కాలవల్ల వెనుకబడిన ప్రాంతాలకు, క్షామప్రాంతాలకు అన్యాయం జరుగగలదనీ, వీటివల్ల రాష్ట్రీయ దురభిమానాలుకూడా పెరగగలవనీ, ఈ అన్యాయాన్ని రాష్ట్ర ప్రజలు సమైక్యంగా ప్రతిఘటించాలని కోరుతూ తూర్పు గోదావరి జిల్లా కమ్యూనిస్టు సప్తమ మహాసభ తీర్మానించింది.

ఈ మహాసభ అక్టోబరు 31 నుండి ప్రారంభమయింది. మహాసభకు విభిన్న ప్రాంతములనుండి 92 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మహాసభకు అధ్యక్షవర్గంగా త్రియుగులు పుత్సలసత్యనారాయణ ఎం. ఎల్. ఎ, కాశీపతి మోహనరావు, జాన్పేట వెలిశాల రామారావు గార్లు ఎన్నికైనారు.

పారధ్య సంఘంగా శ్రీ యుతులు ముళ్ళపూడి సూర్యనారాయణ, వెదపాటి వెంకటరావు, ఇనుగంటి నారాయణరావు, అల్లూరి వెంకటరాజు, కంజి నాగేశ్వరరావు, జి. యస్. బాలాజీ రావు, కాశీపతి మోహనరావులు ఎన్నికయ్యారు.

శ్రీ విల్ హెల్మ్ పీక్, శ్రీ హరీ పాలిట్, శ్రీ ఫిరోజ్ గాంధీ, శ్రీ మూలపొండయ్య, జిల్లాలో స్థానిక కమ్యూనిస్టు సభ్యులు శ్రీయుతులు చింతా వెంకటరావు, డి. గోపాలం గార్లు అశేష జనరాశుల మహా సభ కాక తమ గాఢ సంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానించారు.

మహాసభ కాకామోదించిన తీర్మానంలో యిలా వుంది :

"కృష్ణా, గోదావరి జలాల పంపకం విషయమై 1951 లో మద్రాసు, మైసూరు, హైదరాబాద్, బొంబాయి, మధ్యప్రదేశ్ ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒడంబడికను రద్దుచేసి ఆంధ్రకు దక్కిన కాటాను మిక్కిలి తగ్గించి వేయుటకు మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు చేసే ప్రయత్నాలయెడ ఈ మహాసభ తీవ్ర భయాందోళనలను వ్యక్తం చేస్తున్నది. ఈ కాదనబడిన ఒడంబడిక 1951 ఒడంబడికే రద్దు అయితే ఆంధ్రకేగాక ప్రాణప్రదమైన గోదావరి, తుంగభద్ర ఎగువకాల్వల పనిని నిలుపుదల, పోచంపాడు, రామపాదసాగర్, శ్రీశైలం వగైరా ప్రాజెక్టుల పదలకోవటం జరగకుండును.

ఆంధ్ర శాసనమండలి ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి అత్యంతరం చెప్పుతూ మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చే కాదనలు అసందర్భంగానూ, అశాస్త్రీయంగానూ, హేతు విరుద్ధంగానూ వున్నదని ఈ మహాసభ తెలియజేస్తున్నది. నదీలోయ విస్తీర్ణాన్ని బట్టి అందులోవున్న సాగుభూమిని బట్టి, జనసాంద్రతను బట్టి, కరువు ప్రాంతం విస్తీర్ణాన్ని బట్టి నీటి పంపకం జరగాలనీ, 1951 లో జరిగిన యీ ఒడంబడిక యీ ప్రాతిపదికపై జరుపక తమకుతాలు అన్యాయం జరిపినదనీ, ఈ రాష్ట్రాలు కాదనుచున్నాయి. ఈ కాదనలు పూర్తిగా అశాస్త్రీయమైనవి. నీటి పంపకం అనతీలోవున్న నీటి పారుదల కాగల భూముల విస్తీర్ణాన్ని బట్టి జరగటం అంతర్జాతీయ న్యాయసూత్రం. పొగు చేసుకుడగల భూమి వున్నా దానికి నీటిపారుదల సౌకర్యం కానప్పుడుదానిని మాత్రం లెక్కగట్టి తనకు యెక్కువ విస్తీర్ణంవున్నదని చూపడం గాడిదిన్యాయమే అగుటం మాత్రమే. అదే విధంగా యితర ఉపనదుల ప్రాంతాన్నంతటినీ కృష్ణానది ప్రాంతంలో లెక్కగట్టుతూ తుంగభద్రను మినహాయించి, ఆ విధంగా రాయలసీమను కృష్ణా ప్రాంతం నుంచి మినహాయించి, తద్వారా ఆంధ్రలో కరువుప్రాంతం తక్కువగా వున్నదని వాదించడం కూడా అసమర్థమే. జనసాంద్రత కూడా నీటిపారుదల ప్రాంతాన్ని లెక్కలోకి తీసుకుంటే ఆంధ్రలోని కృష్ణా, గోదావరి ప్రాంతాలలో శేషితర రాష్ట్రాలకన్న జనసాంద్రత ఎక్కువ.

కృష్ణానదిలో ప్రవహించే కొయ్నా నది నీటిలో కొంత భాగాన్ని ఇప్పటికే మహారాష్ట్ర ప్రభుత్వం పశ్చిమానికి మళ్ళించి, విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తూంది. ఇంకా అంత నీటిని పశ్చిమానికి మళ్ళించి ఇతరా ఎక్కువ విద్యుచ్ఛక్తిని వుత్పత్తిచేయటానికి అంగీకరించాలని మహారాష్ట్ర ప్రభుత్వం కోరటం అక్రమమే. ఇప్పటికే కొయ్నా ప్రాజెక్టుద్వారా కేవలం విద్యుచ్ఛక్తి మాత్రమే వుత్పత్తి చేయబడుతుంది. ఆ జలమంతా కృష్ణానదిలోకి ప్రవహించుకుండా ఆ నీటికే గనుక మళ్ళించగా, మామూలుగా తప్పకుట్లు కృష్ణలోనికి ప్రవహించవలసిన కొయ్నా ద్రింద వుత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి శ్రీశైలం ప్రాజెక్టు ద్రింద వుత్పత్తి కాగల్గుటయేగాక కరువు పుక్కిత్తి కాగాదాయియైన కర్నూలు, కడప జిల్లాలోని కొదమ లక్షల ఎకరాలకు నీటిని అందించగలదు. అట్టి శ్రీశైలం ప్రాజెక్టుకు అడ్డుకలుగుతూ, చవుకగా తయారయ్యే ధర్మల విద్యుత్తును వుత్పత్తి చేయుటకు మాత్రం ఒట్టి విద్యుచ్ఛక్తి నిర్మాణానికిగాను కొయ్నా నీటిని పడయుటకు మళ్ళించమనడం జాతీయ సంపద దుర్వినియోగానికితోడు హానికరం.

గోదావరి, కృష్ణా డెల్టాలకు అత్యంత ప్రధానమైన రామపాద సాగర్ ప్రాజెక్టు, తెలంగాణాకు ప్రాణప్రదమైన పోచంపాడు ప్రాజెక్టులు నిర్మాణం మహారాష్ట్ర ప్రభుత్వం యొక్క మొండి అభ్యంతరాలవల్ల ఆగిపోగలవు. పోచంపాడుప్రాజెక్టు తెలంగాణాలో 18 లక్షల ఎకరాల భూమికి నీటిని సప్లయిచేయగలదు. ప్రస్తుతం ఇప్పుడు ప్రాజెక్టు అనబడే రామపాదసాగర్ ప్రాజెక్టుకృష్ణా, గోదావరి డెల్టాలకు కొందరకంటకపుస్థలంగా నీటిని సప్లయి చేయుటయేగాక, అవసరమైతే సుంటూరుజిల్లాలో 4½ లక్షల ఎకరాల మెట్టభూమికి కూడ మొదటి వంటకు నీరును సప్లయిచేయగలదు. ఈ ప్రాజెక్టుల తోడనే కేంద్రప్రభుత్వంచే అంగీకరింపబడినవే. 1951 ఒడంబడికలో ప్రాజెక్టుల పేరుపెట్టి నీటిని నీటిని కేటాయించడం జరిగినదే. అయినప్పటికీ ఈ ప్రాజెక్టులకు మహారాష్ట్రం అడ్డు తగులబూనడం క్షంతవ్యం కాదు.

మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల వకర్గాలద్వారా ఈ ప్రాజెక్టుల కడ్డు తగులుటయే గాక ప్రస్తుతము నిర్మాణాలలో వున్న భాగాగ్రడ్డసాగర్, తుంగభద్ర ఎగువ కాల్వలను కూడా పని జరిగినంతమేరకు ఆపివేయమని కోరడం, ఆపింది తీరకపోయిన దెబ్బ తింటుతూ వుండటం ఆంధ్ర ప్రజానీకం సహించజాలదని ఈ మహాసభ వెల్లడి చేస్తున్నది. చేపట్టిన ఒప్పందాలను కాలదన్ని, బలవంతంగా ఇతర రాష్ట్రాలలో జరిగే అభివృద్ధి కార్యాలను ఆపబూనడం అటువంటి ఒప్పందాలనుండే టటువంటి రాజకీయ, సైతిక విలువలకే పోగొట్టుతుంది. ఇటువంటి పనులవల్ల ద్వారా సమస్యలు పరిష్కారం కాకనీ నీటివల్ల రాష్ట్ర మధ్య భేదాలు ప్రబలడం, జాతీయార్థిక పునర్నిర్మాణం దెబ్బ తినటం మాత్రమే జరుగగలదనీ ఈ మహాసభ తెలియజేస్తున్నది.

ఆంధ్రదేశం పారిశ్రామికంగా వెనుకబడియున్నది. విస్తారమైన ప్రాంతాలు కరువుకు కాణాచిగా వున్నవి. ఇటువంటి రాష్ట్రానికి కృష్ణా, గోదావరి, తుంగభద్ర మన్నగు నదులపై కట్టబడే ప్రాజెక్టులు ప్రాణప్రదాలు. వీటికి అడ్డు తగిలి పోవును రాష్ట్రాల ప్రభుత్వాల ప్రయత్నాలను ఎదిరించి, ప్రాజెక్టులను సాధించుకొనుటకై ఆంధ్ర ప్రజానీకమంతా ఏకదాగా నిలబడాలని ఈ మహాసభ విజ్ఞప్తి చేస్తున్నది. 1951 ఒడంబడిక సూత్రాలను తిరుగదోడే విధంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినా, జస్టిస్ రత్నకుమార్ని ఏర్పాటు చేసినా అందులకు సమర్థించమని బహిర్గతంగా ఎలుగెత్తి చాటాలి ఈ సమస్యపై పార్టీ భేదాలు మరచి, ప్రాంతీయ భేదాలూ విస్మరించి ఆంధ్ర ప్రజలందరూ ఐక్యంగా ఆందోళన చేయాలనీ, ఆంధ్రప్రభుత్వం తీసుకొన్న వైఖరికి తోడుగా నిలబడాలి."

కొత్తపేట తాసీల్దార్ వద్దకు బంజరుసాగుదార్లధర్నా

కొత్తపేట, నవంబరు 2

850 మంది బంజరు సాగుదార్లు తాసీలదారుగారు శ్రీ కంజి నాగేశ్వరరావుగారి కాయితాల్వాన ఇంజనీరు పట్టాల కొరకు తాసీల్దార్ వద్దకు ఊరేగింపుగా వెళ్ళి బంజర్లపై వెంటనే పట్టాలిచ్చవలసిందిగా ధరఖాస్తు అందజేశారు.

తహసీల్దార్ లేకపోవడం పోడ్ క్లర్క్ సిరస్తదార్లకు యీ బంజరు దరఖాస్తులు సమర్పించారు. అధికారులు అది స్వీకరించి, సాగు దార్లకు చెప్పకొన్న విషయములను వివరంగా విని, ఈ విషయములు పై అధికారులకు పంపి, మీకు న్యాయం గలిగేలాగు చూచెదమని హామీనిచ్చారు.

కొత్తపేట తాలూకా బంజరు సాగు దరఖాస్తుదార్లసభ అక్టోబరు 28 వ తేదీన కొత్తపేటలో తాలూకా స్థాయి సాయి కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ కె. చిన్నపిరాస్వామిగారి అధ్యక్షతన జరిగింది. తాలూకాలోని వివిధ గ్రామములనుండి మూడువందల పైచిలుకు రైతులు హాజరయ్యారు.

జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శులు శ్రీ గంజి నాగేశ్వరరావు ఎం. ఎల్. ఏ. గారు సభను ప్రారంభించారు. వారు తమ ప్రసంగంలో, బంజరు సాగుదార్ల పట్టాల విషయంలో ప్రభుత్వవైఖరి ఏవిధంగా వున్నదో చెప్పారు.

ఏవిధమైన నిర్ధారణ లేకుండా బంజరుసాగుదార్లకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చామని సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. తరువాత శ్రీ కె. చిన్నపిరాస్వామిగారు అధ్యక్షులుగా, శ్రీ పరిగేటి పాలుగారు కార్యదర్శిగా తొమ్మిదిమందితో ఒక కమిటీని ఎన్నుకొన్నారు.

కొత్తగూడెంగనుల్లో లైట్ల సౌకర్యం

కొత్తగూడెం, నవంబరు 8

సింగరేణి బొగ్గుగనుల కార్మిక యూనియన్ ఆధ్వర్యాన అక్టోబరు 30వ బహిరంగసభ జరిగింది. యూనియన్ అధ్యక్షుడు శ్రీ టి. విఠల్ రావుగారు సభకు అధ్యక్షత వహించారు.

రక్షగని బస్తీలోని రోడ్డు నిర్మాణమూ, పిధిలైట్లను వేయడం జరుగుతున్న జాప్యానికి అసంతృప్తి తెలుపుతూను తక్షణం దాని రోడతూ సౌకర్యాలను కల్పించవలెనని తీర్మానం సభవారు ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా చేశారు.

శ్రీ విఠల్ రావు మాట్లాడుతూ, యూనియన్ ఎన్నికల విషయంలో వర్కింగ్ కమిటీ చేసిన నిర్ణయాన్ని వివరించారు.

అనంతరం యూనియన్ నాయకులు శ్రీయుతులు కర్ణ సత్యనారాయణ, వి. కాశేశ్వరావు గార్లుకూడ మాట్లాడారు. అదనపు కరువుభత్యం, అదనపు సెలవులను బహుమతిని పెంచడం మున్నగు విషయాలను కార్మికులకు వివరించారు. వి. రామ్, టి. యు. సి. వారు చెప్పుతున్న చీటీలను అనుసరించి తీసుకుని మేనేజిమెంటు రైలు ప్రయాణపు ఛార్జీలను ఎగ్రెటిస్ విషయాన్ని ఎత్తిచూపి కార్మికులు చీటీ పుంటె ఎలా సక్రమమేదీ వివరించారు బహుమతి కాపాడుకోవలె నన్నారు.

వైరా సమితిలో రేడియో సెట్లు

వైరా, నవంబరు 1

ఖమ్మం జిల్లా వైరా పంచాయతీ సమితిలో ప్రతి పంచాయతీలోను ఒక కమ్యూనిటీ రేడియో సెట్టు, ఒక పాఠశాల భవనం, మంచినీటి సౌకర్యం చేయాలని, పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ చింతనిప్పు వరదయ్య గారు తీవ్ర కృషి చేస్తున్నారు.

సమితి గ్రామములలో ఇప్పటికి 24 కమ్యూనిటీ రేడియో సెట్లు నెలకొల్పుకున్నారు సమితిలోని మొత్తం పంచాయతీలు 36.

ప్రతి పంచాయతీ ప్రజలు తమ యీ కృషికి చేయూత నిచ్చి, తమ తమ గ్రామాభివృద్ధికి నుండుకు కావలసిందిగా శ్రీ వరదయ్యగారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ కేసరపల్లి సుబ్బారావు శ్రీ మంగిపూడి రామేశ్వరరావు, మరొక 10 మంది సభ్యులు.

గార్లప్రాంతంలో రహదారి సౌకర్యాలు

ప్రాంతీయ కమ్యూనిస్టు కమిటీ తీర్మానం

ఖమ్మం, నవంబరు 8

ఖమ్మం తాలూకా, ఇల్లందు తాలూకాల్లో గార్ల నుండి ముల్కనూరు మీదుగా బయ్యారంవరకు కార్పాడ్డు నిర్మించి, ప్రక్కనున్న మహబూబాబాద్ రోడ్డుకు కలపాలని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రాంతీయ కమ్యూనిస్టు కమిటీ సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశపు యిటీకల జ్ఞాపకంలో శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగింది. జిల్లా కమ్యూనిస్టు కార్యదర్శులు శ్రీ బి. వెంకటేశ్వరరావు, యం. రజబ్ అలీ గారలు సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావు కార్యదర్శిగా, శ్రీ తోటకూర రమణయ్యగారు సహాయ కార్యదర్శిగా ఎన్నికైనారు.

సమావేశంలో ఈ క్రింద తీర్మానాలు చేశారు :

గార్లప్రాంతంలో నేటివరకు రహదారి సౌకర్యాలు కలిగించకపోవడం. బయ్యారంలో పెద్దయెత్తున పరిశ్రమ నిర్మించబడి లక్షల రూపాయిల యినుపరాయి అభివృద్ధి అవుతున్నది. ఇంతేగాక బయ్యారం గ్రామంలో కాకతీయులకాలం నాటిదిగా పెద్దచెరువుకలదు. దీనిక్రింద 16 కందల యకరాలు మాగాణి సాగవుతున్నది. దీని మరమ్మతు తరువాత బయ్యారం అదనంగా సేద్యం అయ్యే అవకాశం వుంది. ఈ ప్రాంతానికి కేంద్రమగు రైల్వేస్టేషను అయినగార్ల కుచుట్టుపట్ల ప్రజలు రాకపోకలు చాలా కష్టం. వర్షాకాలంలో బండ్లు నడవకపోతే యితరత్రనడకలకు గురికావలసి వస్తుంది. పారిశ్రామికరంగాను, వ్యవసాయరంగానుసంబంధ అభివృద్ధి లేకపోతే యీ ప్రాంతంలో రహదారి సౌకర్యాలు త్వరగా ప్రభుత్వం వెంటనే గార్లనుండి ముల్కనూరు మీదుగా బయ్యారంవరకు కార్పాడ్డు నిర్మించి ప్రక్కనున్న మహబూబాబాద్ రోడ్డుకు కలపాలి. వెంటనే ప్రారంభించడం ద్వారా ఇచ్చట కరువుతో బాధపడుతున్న ప్రజలకు సహాయపడాలి."

ఈ ప్రాంతంలోవున్న పందల యకరాల ప్రభుత్వభూమిని పంపకం కార్యక్రమం మొదలుపెట్టి 1951 మార్చి నాటికి పేదప్రజలకు పట్టాలు ఇవ్వాలి గ్రామాలలో నాటు తాలూకాలు ఇవ్వాలి కొన్నలు చౌకగా అందించాలి రోడ్లు, చిన్న, పెద్ద చెరువుల మరమ్మతులు ద్వారా కరువుపనులు కల్పించాలి.

మల్లిసాలలో నిర్బంధ జరిమానాల వసూళ్ళు

పెద్దాపురం, నవంబరు 8

రాజమండ్రి తాలూకా మల్లిసాలలో ప్రజలపై పంచాయతీ అధ్యక్షులూ, గ్రామ ముఖసభా ముఖ్యులు అక్రమంగా నిర్బంధ జరిమానాల వసూలుచేస్తూవున్న విషయం తెలిసి విచారించటానికి పెద్దాపురం కాసర సభ్యులు శ్రీ డి. సుబ్బారావు, కొన్నె శ్రీరంగాల సత్యనారాయణగార్లు వెళ్ళారు. ఈ పందర్భంగా సభ జరిగింది. గ్రామస్తులకు ధైర్యం చెప్పి వచ్చారు.

పంది చేలలో పడితే రు 40 ల జరిమానా, అది చెల్లించనిచో కాళ్లకు గుడిబండిపెట్టి ఎండలో వుంచడం, పారాకాసి కాపరి పేరంపోతే రు 50 ల వరకు జరిమానాలు వేయడం; రాత్రిళ్లు కాపులు చేయడం; ఇదేమన్యాయమని అడిగినందుకు సర్పంచ్ హైదర్ అలీ ఆయన యింటిపై ఈనెల 22 న రాత్రి దాడిచేసి గాయపరచి తలపులు పేకొని రక్షించుకొనటం మున్నగు అంశాలను గ్రామస్తులు వారికి తెలుపుకున్నారు.

సర్పంచ్ హైదర్ గారు తమపై జరిగిన దాడి విషయం జగ్గంపేట పోలీసుస్టేషనుకు, ఎస్. పి. గారికీ, శ్రీ దూర్వాసుల సుబ్బారావుగారికి తెలుపుకొన్నారు.

రోడ్డురోలర్ సిబ్బందికి జీతాలివ్వడంలో జాప్యం

ఖమ్మం, నవంబరు 8

ఖమ్మంజిల్లాలో పి. డబ్ల్యు. డి-ఆర్. అండ్ బి కార్యాలయాలలోని రోడ్డురోలర్ డ్రైవర్లు క్లీనర్లు, హెల్పర్కులకు నెలవారీ జీతాలు యివ్వడంలో జాప్యం జరుగుతుంది. పి. టి. వో. ఆఫీసు ద్వారా జీతాలు బిల్లు ప్రతి నెలా 1,2 తేదీలలో ఇస్తూవుండేవారు. కాని ప్రస్తుతం యీ పద్ధతిని మార్చివేశారు.

పని జీతాల బిల్లును సూపర్ వైజర్లు తయారుచేసి, అది సబ్ డివిజన్ ఆఫీసులో పరిశీలింపబడిన తరువాత, డివిజన్ ఆఫీసరు అనుమతి లభించాక మాత్రమే జీతాలు అందుతాయి. ఈ పద్ధతిమూలాన ఆఫీసులో జాప్యం జరుగుతుంది. 10-15 తేదీల దాకా జీతాలు దొరకవు ఇప్పటికే ఆఫీసులో కార్యాలయంలో 15 రోజులుగా పాత టి. ఏ బిల్లులు యిచ్చామని ఉత్తర్వు అయి మూడు మాసాలు దాటినప్పటికీ యింతవరకు యివ్వలేదు.

తమ జీతాలు మునుపటిమాదిరిగా డి. టి. వో. ఆఫీసునుంచి యిచ్చామని సూపరింటెండెంట్ ఇంజనీరు బద్దకరాయబారం వెళ్ళేందుకై ఇటీవల రోడ్డురోలర్ సిబ్బంది సమావేశంలో ఒక కమిటీని నియమించారు. (ఇ. ఇ.)

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఏ పరిస్థితిలోను ఆపరాదు

మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఖండిస్తూ కంభం ప్రాంతీయ కమ్యూనిస్టు మహాసభ తీర్మానం

గిద్దలూరు, నవంబరు 8

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోను ఆపరాదనీ, నదీజలాల విషయంలో క్షామ ప్రాంతాలపట్ల కించిద్దాక్షిణ్యమైనా లేని మైసూరు, మహారాష్ట్రాల వితండ వాదనలను ఆంధ్ర ప్రజలు రాజకీయ భేదాభిప్రాయాలతో లేకుండా ఎదిరించాలని కర్నూలు జిల్లా కంభం ప్రాంతీయ కమ్యూనిస్టు మహాసభ తీర్మానించింది.

మార్కాపురం, గిద్దలూరు, అర్లగడ్డ తాలూకాలకు సంబంధించిన కంభం ప్రాంతీయ కమ్యూనిస్టుపార్టీ మహాసభ అక్టోబరు 28 నుండి 30 వ తేదీవరకూ గిద్దలూరులో జరిగింది. శ్రీ బెల్లంకొండ వెంకటరంగయ్య, శ్రీ ఆర్. రామసుబ్బారెడ్డి, శ్రీ పి. సుబ్బారావు గారలు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. 48 మంది సంఘకార్యకర్తల కార్యకలాపములపై కార్యదర్శి శ్రీ తుపాకుల బసవయ్య ప్రవేశపెట్టిన రిపోర్టు చర్చించబడింది.

ఈ సభకు రాష్ట్ర కార్యవర్గులు శ్రీ నందూరి ప్రసాదరావుగారు పోలరి జాతీయ అంతర్జాతీయ కార్యకలాపాలను వివరించారు.

తరువాత 22 మందితో ప్రాంతీయ కమ్యూనిస్టు కమిటి శ్రీ యుతులు సుద్రం వెంకటరెడ్డి, వి. వెంకటరంగయ్య, పోదల రామిరెడ్డి, ఆర్. కాపుసుబ్బారెడ్డి, పూల సుబ్బయ్య గారలు పాపిరెడ్డిగారు కార్యవర్గ సభ్యులుగానూ, శ్రీ తుపాకుల బసవయ్య గారిని - కార్యదర్శిగానూ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

సాయంత్రపు ప్రతినిధులుగా ఎంపికైన శ్రీ యం. వి. సుబ్బారెడ్డిగారు సందేశమిచ్చారు. రాష్ట్రపార్టీ సహాయకులు ప్రతినిధులుగా శ్రీయుతులు బెల్లంకొండ వెంకటరంగయ్య, పూల సుబ్బయ్య, ఆర్. కాపుసుబ్బారెడ్డి గార్లను ఎన్నుకొన్నారు.

మహాసభ జరుగు చేసిన ప్రధాన తీర్మానంలో యిలావుంది:

"1951 లో మద్రాసు, హైదరాబాద్, మైసూరు, బొంబాయి ప్రభుత్వాలమధ్య కృష్ణా గోదావరీ నదీజలాల పంపిణీపై జరిగిన ఒడంబడికను మార్చడానికి మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల వాదనలు అనుచితంగా వున్నవి. ఈ ఆటంకాలవల్ల ఈ మహాసభ తన నిరసనను తెలియజేస్తూవుంది.

దక్షిణ భారతదేశములో దుర్భర కరువు కాటకాలకు కేంద్రముగా వున్న రాయలసీమ జిల్లాలో రాష్ట్రములోని అన్ని జిల్లాలకంటే కర్నూలు జిల్లాలో నీటిపారుదల సౌకర్యము చాలతక్కువ. కె. సి. కెనాల్ తుంగభద్ర దిగువకాల్వ మరకా మధ్య మైసరును దాటిరేగుము లన్నింటినీ కలుపుకున్నా పారుదలక్రింద నున్న భూమి 10% మాత్రమే. కృష్ణ తుంగభద్ర మన్నగు నదులతో జిల్లాలో ప్రవహించుకూపున్నా యిరిగేషన్ అభివృద్ధికి అవకాశాలున్నా చెప్పుకోతగిన ప్రాజెక్టులనిర్మాణము జరగలేదు.

రాయలసీమలో కరువు నివారణకు కిడ్డేశ్వరం ప్రాజెక్టు నిర్మించాలని బ్రిటిషు ప్రభుత్వ కాలములోనుంచి, అడగోతేక జరుగుతూవుంది. ఈ అందోళనలోవున్న న్యాయాన్ని ఖోస్లా కమిటి గుర్తించి కృష్ణానదిపై మొదటి దశలో నాగార్జునసాగర్ను రెండవ దశలో కిడ్డేశ్వరం ప్రాజెక్టును నిర్మించాలని సూచించగా దాని ప్రకారం ఈ ప్రణాళిక కాలంలో కిడ్డేశ్వరం ప్రాజెక్టు నిర్మించాలని నిర్ణయించి ఆ పథకానికి అవసరమైన నిధులు కేటాయించి తగిన ప్రాజెక్టులనిర్మాణము జరగలేదు.

రాయలసీమలో, కరువు నివారణకు కిడ్డేశ్వరం ప్రాజెక్టు నిర్మించాలని బ్రిటిషు ప్రభుత్వ కాలములోనుంచి, అడగోతేక జరుగుతూవుంది. ఈ అందోళనలోవున్న న్యాయాన్ని ఖోస్లా కమిటి గుర్తించి కృష్ణానదిపై మొదటి దశలో నాగార్జునసాగర్ను రెండవ దశలో కిడ్డేశ్వరం ప్రాజెక్టును నిర్మించాలని సూచించగా దాని ప్రకారం ఈ ప్రణాళిక కాలంలో కిడ్డేశ్వరం ప్రాజెక్టు నిర్మించాలని నిర్ణయించి ఆ పథకానికి అవసరమైన నిధులు కేటాయించి తగిన ప్రాజెక్టులనిర్మాణము జరగలేదు.

రాయలసీమ

జిల్లాల పౌర సంబంధాల అధికారులకు శిక్షణ

మంత్రి శ్రీ రంగారెడ్డిచే ఆరంభోత్సవం

హైదరాబాద్, నవంబరు 4

రాష్ట్రంలోని జిల్లాలలో పౌర సంబంధాల అధికారులకు పదిరోజుల పాటు తర్ఫీదునిచ్చే శిక్షణా కేంద్రానికి నేడిక్కడ సమాచారశాఖా మంత్రి శ్రీ పిడకల రంగారెడ్డి ఆరంభోత్సవం చేశారు.

ఇలాంటి తర్ఫీదు నివ్వడం దేశంలో ఇదే ప్రథమం. ప్రముఖపాత్రికేయులు, సమాచారశాఖ అధికారులు, అమెరికా సమాచారశాఖ అధికారులు యీ శిక్షణపొందేవారికి ఉపన్యాసాలిస్తారు. తర్వాత పాత్రికేయులతో వార్తల సేకరణ, పౌరసంబంధాలు, ప్రచారం మున్నగు అంశాలపై చర్చలు జరుగుతాయి.

రేడియో

ఆదివారం నవంబరు 6
శ 1882, కార్తీక 14

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉదయం 6-30 సుప్రభాతం, ప్రసార వివరాలు - జనగణమన (బృంద గానం) 6-40 భక్తిరంజని; 7-0 తె. వా., 7-15 అమరవాణి సంస్కృత కార్యక్రమం; 7-30 త్యాగరాజ కీర్తనలు, 7-45 సంగీతశిక్షణ, 8-0 ఆం. వా., 8-15 హిం. వార్తలు; 8-30 పాలబెల్లి-చిన్నపిల్లల కార్యక్రమం; మధ్యాహ్నం: 12-30 మధ్యాహ్న సూర్యప్రభ, 1-0 లలిత సంగీతం; 1-30 వాద్యసంగీతం; 1-50 తె. వా.; 2-0 విశ్వామిత్ర-నాటిక, రచన: వింజమూరి సీతారామరావు; సాయంత్రం 6-0 స్థానిక ప్రత్యేకాంశాలు; 6-5 ప్రాం. వా.; 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వా.; 7-15 గ్రామస్థులకు; 7-30 వార్తాచిత్రాలు యమక, 7-40 లలిత సంగీతం - పి. సుశీల; 9-0 ఆం. వా.; 9-15 లలిత సంగీతం పి. సుశీల, 9-45 శ్రీనివాస్ సంగీతం ఎస్. ఎస్. సుబ్బలక్ష్మి; 10-0 మధ్యాహ్నిక; 10-30 సమాప్తి.

హైదరాబాద్ ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ; 6-40 భక్తిరంజని, 7-0 తె. వా.; 7-15 అమరవాణి, 7-45 సంగీత శిక్షణ; 8-0 ఆం. వా.; 8-15 హిం. వా.; 8-30 ఇండియన్ మ్యూజిక్స్, 8-35 సుప్రసిద్ధ సంగీత్, 8-55 పిల్లలకు కొత్త పాటలు; 9-0 'బాలోంలియే' (పిల్లలకు) మధ్యాహ్నం: 12-30 చిత్రగీతి, 1-0 రంగస్థల (స్త్రీల కార్యక్రమం), 1-45 విశ్రాంతి సంగమ సంగీత్; 2-10 ఉ. వా.; 2-20 బాలవినోదం చిన్నపిల్లల కార్యక్రమం; సాయంత్రమం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా.; 6-15 'నగరవాణి'; 7-0 తె. వా.; 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 ఉర్దూ వార్తలు; 8-0 చిత్రసీమ, 9-0 ఆం. వా.; 9-15 ఉ. వా., 9-45 షేర్ షాయరీ, 10-0 సమాప్తి.

హైదరాబాద్ - బి

249.01 మీ. [1205 కిలోహెర్జ్]

ఉదయం: 6-30 హిం. వా. ఎ. వరకు 8 గంటలు చేసిన మహిళకు;

266.86 మీ. [9720 కిలోహెర్జ్]

మధ్యాహ్నం: 12-30 హైదరాబాద్ ఎ. వరకు; 2-10 శ్రీ యు. సంగీతం; 2-20 హైదరాబాద్ ఎ. వరకు

[illegible] 30.12 మీ. [4990 కిలోహెర్జ్]

సాయంత్రం: 6-0 హైదరాబాద్ ఎ. వరకు; 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వా.; 7-15 గ్రామస్థులకు, 8-0 హైదరాబాద్ ఎ. వరకు, 9-15 వీణ; 9-30 హైదరాబాద్ ఎ. వరకు, 10-30 సమాప్తి.

మద్రాస్ - బి

[illegible] 11.3 మీ (1420 కిలోహెర్జ్)

ఉదయం: 6-55 మద్రాసు ఎ. వరకు; 7-0 తె. వా., 7-15 సంగీతమంజరి; 7-30 మద్రాసు ఎ. వరకు, 8-0 ఆం. వా.

[illegible] 31.3 మీ (1420 కిలోహెర్జ్)

మధ్యాహ్నం: 10-45 ఆటవిడుపు, 11-30 కర్ణాటక సంగీతం; 1-0 వాద్యగోష్ఠి, 1-30 ఆం. వా., 1-40 కావడిచిందు, 1-50 తె. వా., 2-0 మధురగీతం, 3-0 మద్రాసు వరకు,

[illegible] 31.3 మీ (1420 కిలోహెర్జ్)

సాయంత్రం: 5-20 పాశ్చాత్య సంగీతం; 5-50 స్థానిక ప్రకటనలు, [illegible]; 6-0 ఆం. వా.; 6-5 మద్రాసు ఎ. వరకు, 6-15 కార్యక్రమ వివరణ (తమిళం), 6-30 కిడిబాబ, 7-0 తె. వా., 7-30 వీరపాండ్య కట్టబొమ్మన్ రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం (తమిళం); 8-30 మద్రాసు ఎ. వరకు 9-0 ఆం. వా., 9-45 పాశ్చాత్య సంగీతం; 10-30 సమాప్తి.

గ్రామదానగ్రామంలో జరిగే నిర్మాణ కృషి

కడపజిల్లా బద్వేలు తాలూకాలోని ఎం. నరసింహాపురం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న మూడు పైలట్ ప్రాజెక్టు గ్రామదాన గ్రామాలలోనూ ఒకటి. అక్కడ బహుముఖాలుగా జరిగిన శ్రమదానిర్మాణ కార్యక్రమం సంక్షిప్తంగా ఈ వ్యాసంలో తెలియజేయబడింది.

ఒకవాడు ఈ ఎం. నరసింహాపురం-నరసింహాపురం క్రింద ఒక మహాగ్రామం-ప్రజలు అటు పురజనులుగానూ, ఇటు గిరిజనులుగానూ అయోమయ జీవితం గడిపేవారు.

మొదటి యీ తంటుక్రింద 18 ఎకరములలో ఒకే వంటి పండించేవారు. 'జాగు' తెచ్చిన గింజలు జాగులో పోగా, మిగిలినవి నెలా, రెండు నెలలు ఎక్కువలో ఎక్కువ మూడు నెలలు తినేవారు. అనంతరం జీవిత యాత్రకు మార్గాంతరాలు అన్వేషించే వారు దేశాంతరాలు వెళ్లేవారు.

గుట్టలమీద ఉన్న ఇండ్లు గుండ్లు బండలతోటి, వీధులు వెత్త చెదారములు, మూత్రాలు అడుగడుగున కనపడేవి. చీకటి బాటిలో, ఈగల తుండితో నిండిపోయిన వీరి జీవితం కుటిలంగా ఊహించదగలం. చంటి బిడ్డలు పసుపులు కాస్తుండి చదువుకు మాట లేదనుకున్నారు. సంస్కారం మాకెందేనని దృఢసంకల్పంతో ఉండే వారు. 800 ఎకరాలమిట్టభూమిప్రక్కన పడివుంది. వగిలేసు కాలవదాపుగా సాగిపోతోంది. నీరు నిలువ చేయడానికి చెరువుకూడ ఉంది. వీటి అన్నిటినీ దృష్టిలో పుంచుకొని సమాహారరూపం సాధించి సమగ్రవ్యవస్థ నేర్పరచడానికి ఒక నిమిత్తం కావలసి ఉండేకాలంకూడ కలిసివచ్చింది. కుదరక గ్రామదానమే యీ నిమిత్తమై కడకి రూపం కలిసింది.

నేటి నరసింహాపురం 'నరసింహాపుర శ్రీక్షేత్రం' అనే పేర కరణం అడంగులలోనూ, తాలూకాలోను పుస్తకాలలోనూ పోయి ఉండేది. ఉండేవి పేదరికం చుట్టూ పదియారుదశల ఆవైపునూడా యీ పేర - ప్రఖ్యాతి వహించింది. బ్లాక్ వారు గ్రాంటు గా యిచ్చిన సగం సహాయంతోనూ, శ్రమదానంతోనూ నిర్మించిన కథర్లాంగులు పొడవు, 12 అడుగుల వెడల్పు కలిగినరోడ్డు, రోడ్డు కిరువైపులా మనుగడకట్టబడిన పూరిగుడిసెలు స్కూలు, గ్రామ సభ్యుల గ్రామ సభాభవనము, పరిశ్రమాలయం, అక్కడే రేడియో కేంద్రము, ధాన్యపు బ్యాంకు, ఉమ్మడి వ్యవసాయ కేంద్రము ఊరికి విశదభాగాన ఆకాశంలో ఎగిరే జాతీయపతాకా, సమితి కార్యాలయం, గ్రామంగా కన్పడుతున్న చెరువు చాని క్రింద సమస్యాక్షేత్రములైన క్షేత్రాలు ఇవన్నీ నరసింహాపురం గ్రామాన్ని పార్థక పరచాయి.

నరసింహాపురం "గ్రామదానమైన తరువాత గ్రామోదయ సమితి రిజిష్టరు అయింది, కార్యకర్తల సమావేశం రోజూ రాత్రిళ్ళు జరుగుతూవుంటుంది. సర్వోదయ కార్యకర్త సమక్షంలో, గ్రామ నిర్మాణం విషయాలేమి, ఇతర జాతీయ, ఆర్థిక సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక విషయాలేమి చర్చించడం జరుగుతుంది. ప్రత్యేక పరిస్థితులలో మహాజన సభ ఏర్పాటు చేయబడుతుంది. అందులో స్త్రీలు నూడ పర్వులలో పాల్గొంటారు. కొన్ని సందర్భాలలో పొరుగుగ్రామాల నుంచి పెద్దమనుష్యులు సలహాలకు సంప్రతింపులకు ఆహ్వానింపబడుతారు. ప్రభుత్వానికిగాని, ప్రభుత్వేతర సంస్థలకుగాని, ఆర్జీలు, అప్లికేషనులు, రిపైండర్లు పెంపడైనవి గ్రామ సభలో తీర్మానించి సభాముఖంతో సంపబడుతాయి.

గ్రామదాన సర్వోదయ కో ఆపరేటివ్ సొసైటి బహుముఖాలుగా

శ్రీ జె. మునిస్వామి

సహాయపడుతోంది. గ్రామసభ గ్రామానికి అవసరమైన పనిముట్లు కొనడానికి పాతఅప్పులు తీర్చడానికి యీ సొసైటీద్వారా లోను తీసుకొని గ్రామంలో ఉపయోగపడుతుంది.

పూరాతనమైన ఒక చిన్న చెలుమ 18 ఎకరాలు పారుతుంది. చెలుమ దగ్గరనుంచి మూడు ఫర్లాంగులుకొంతని త్రవ్వితే మూడుతుంబల ఎకరాలభూమి మాగాణిగా మారుతుంది. అందుకు చెరువుగట్టు ఎత్తు పెంచకలసి వచ్చింది ఇప్పటికి తూమునిర్మాణంజరిగిపోయింది గట్టు కొంచెం పెంచబడింది. కొండ త్రవ్వి నీటిని ఆకలుకు తీసుకరావాలి. ఈ పని అంతా ఏ కంట్రాక్టరుతోనూ సంబంధం లేకుండా గ్రామసభద్వారా గ్రామస్థులే స్వయంగా చేసుకున్నారు. ఈ పనులనిమిత్తం ప్రభుత్వం వారు రూ 21000/- లు మంజూరు చేశారు

ఈ చెరువు నిర్మాణంలో వర్షపు పాయ రంగాళిళ్ళకి దోహదం అభిం చింది ప్రభుత్వంవారు రు. 10,000/- గ్రామ సభకు విరాళ మిచ్చారు. ఈ మొత్తంలో కొందరికి ఎద్దులు, కొందరికి బండ్లు, మరికొందరికి గొర్రెలు మొదలైనవి కొనిపంచింది. ఇది ఎవ్వరికీ వ్యక్తిగతమైన ఆస్తికాదు. అంతా గ్రామసభ ఉమ్మడి సొత్తు.

గృహనిర్మాణం గ్రామదానమంటే ఉన్న గ్రామస్థులంతా పంచుకోవడం కాదు. అందుచేత ప్రస్తుతం కాబోయే కుటుంబాలకని వెయ్యి రూపాయలు ఖర్చుపెట్టి 4 పూరిగుడిసెలను గ్రామసభ కట్టించింది.

కొత్తగా వచ్చిన కుటుంబాలు ఒక హరిజన కుటుంబము, ఒక యానాది కుటుంబము, ఒక చాకలి కుటుంబము ఒక గానుగత్రొక్కే కుటుంబము, మరి రెండు రైతు కుటుంబాలు - వీరంతా గ్రామసభ నియమాలకు లోబడి ఆయావృత్తులు చేసుకుంటున్నారు.

చెరువు నిర్మాణంలో గ్రామంలో వ్యావసాయిక రంగానికి ప్రాముఖ్యత వచ్చింది. ప్రస్తుతం 800 ఎకరాలు సాగులాయికి అయింది. అయితే యీ సంవత్సరం 120 ఎకరాలలో మాత్రమే పంట వేయడం జరిగింది. వగిలేసునుండి చెరువుకు నీరవస్తోంది. అందులోనుండి 3 ఫర్లాంగుల కాలువ యీ భూములకు నీరు తీసుకవెళ్తుంది. 40 ఎకరాలకు పైబడి సమష్టిభూమి సస్యశ్యామలంగా కన్పిస్తుంది. కాగి, ఉలవ, తొన్న వేశారు. మున్ముందు వరి పైన పెట్టబోతున్నారు. ఎంతకాలం పైన పెట్టడానికి గ్రామసభ ఒక ఇంజను అప్పురూపంగా తీసుకొంది. 500 ఎకరాల గుట్టలున్నాయి. వీటిమీద తంగేడు ఆకు, పచ్చిఎరువు కందుతోంది. దీనిని సంరక్షించుకోవడం ఎరువు కంపోస్టు చేయడం, కొత్త భూమిని విస్తరింపజేసుకోవడం, పశువులపంటలను పెట్టుకోవడం-ఇవన్నీ గ్రామస్థులలో గ్రామజీవనం చేసిన తరువాత కలిగిన మార్పులు. ఎకరానికి రెండు పుట్టుప్రకారం 120 ఎకరాలలో పంట తీస్తున్నారు.

బ్లాక్ తరువుకుండి ఒక స్కూలు ఇక్కడ నడుస్తోంది. పూర్వం విద్యకు మాకు అధికారం లేదను కున్నారు గ్రామస్థులు. యానాది పిల్లలు పెండేలు ప్రతి పిల్లవాడు బడికి వెళ్తూ యుంటారు. అంతా బాగుగా చదువగలను, వ్రాయగలను. రాత్రి పాఠశాల ఏర్పడింది. పరోక్షజనులు వేళ్ళాలుచేయడం నేర్చుకున్నారు. లైబ్రరీ పుస్తకాలలోని విషయాలు గ్రామస్థులంతా వింటూంటారు. మాధ్రగ్రామసేవకా విద్యావధి యేర్పడింది.

స్త్రీజనాభ్యుదయం: స్త్రీలు పారిశుధ్యంలోనూ, గృహలంకరణలోనూ చాలా విషయాలు నేర్చుకున్నారు. గ్రామంలో ఒక కట్టుబిడినము ఉంది. మహిళా మండలి తరుపున తగు చెంటుకడుస్తోంది. స్త్రీలు కూడ పురుషులతో పాటు గ్రామ సభలో పాల్గొంటారు అల్లికలు, కట్టుపని కూడ గ్రామసేవిక ద్వారా వీరికి పరిచయం అయ్యాయి.

మత పారమార్థ్యము: గ్రామంలో కులమతాలు పాటింపు బడటంలేదు. యానాది, హరిజనులకు ప్రత్యేకభావులు లేవు. అన్ని పండుగలలోను- సుఖ కార్యాలలోనూ అందరూ సమానంగా పాల్గొంటారు. ఎక్కడా ఏవిధంగా భేద భావానికి చోటులేదు. ఎందరో ప్రముఖులు ఈ గ్రామదాన గ్రామాన్ని చూచి వెళ్ళారు.

కార్యకర్తలు: గ్రామంలోవుంటూ గ్రామ నిర్మాణానికి తోడ్పడే కార్యకర్తలున్నారు. ఒక సర్వోదయ కార్యకర్త (సర్వోదయ పుండలికరావుగారు) ఒక బి. ఎస్. డబ్ల్యు ఒక టీచరు (బ్లాక్ తరపునుండి); ఒక గ్రామ సహాయక (ఖాదీకమీషన్ తరపునుండి) పనిచేస్తున్నారు. సమితి ప్రసిడెంటు, ఇతర అధికారి పెద్దలు గ్రామ నిర్మాణంలో తోడ్పడు చున్నారు.

భవిష్యత్తులో ఇంకా 40 కుటుంబాలకరకూ గ్రామాన్ని పెంచకలసి వుంది. పాడి అభివృద్ధికి అధికోత్పత్తికి పెంచకలసివుంది. కరువుపోవడానికి కృషి చేయకలసి వుంది. వ్యాపార రంగాన్ని చేపట్టకలసి వస్తుంది. నరసింహాపురం గ్రామసభ ఉజ్వల భవిష్యత్తును కలలు గంటోంది పెనుటి కృషిని బట్టి, అభివృద్ధి సమసరించి మనుమలకు తరు అవేయాలు చేరవేరకలకని గ్రామస్థులకు ఎంతో విశ్వాసముంది.

కడప జిల్లాలో 450 గ్రామాలు ఇలాగే శ్రద్ధాణ చరిత్రమైన కడపడుతున్నాయంటే దీనికి శిక్షణాన్ని మనం కాదనజాలము.

మంత్రాలయంపాడులో తమ యిళ్ళ స్థలాల కేటాయింపుకు ఎదురుచూస్తున్న నిరుపేదలైన కాల్వకట్టలపై నివసించే కుటుంబాలవారు.

తమకు కేటాయించిన యిళ్ళస్థలంలో ప్రజలు గుర్తు పాతుకుంటున్న దృశ్యం.

ఇళ్ళస్థలాల కేటాయింపుకు సహాయపడుచున్న కమ్యూనిస్టు నాయకులు శ్రీ కెల్లంకి సుబ్బారావు, సీతారామరాజు మొదలైనవారు.

కర్నూలుజిల్లాలో వేరుశనగ కొర్ర పంటలకు శిస్తు రెమిషన్

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ తీర్మానం

కర్నూలు, నవంబరు 8

కర్నూలు జిల్లాలో యీ యేడు సకాలంలో వర్షాలు లేనందువల్ల పంటలు పాడైనవి. గత మూసంలో వర్షాలు వచ్చినా అప్పటికే జరగవలసిన నష్టం జరిగిపోయింది. ఫలితంగా జిల్లా మొత్తం మైన వేరుశనగ పూర్తిగా పాడైంది. కొత్తపంటకూడా చాలా ప్రాంతాల్లో దెబ్బతిన్నది. అందుచేత ప్రధాన పంటలైన వేరుశనగకు శిస్తురెమిషన్ యివ్వాలి. దెబ్బతిన్న ప్రాంతాల్లో కొర్రపంటకు శిస్తు రెమిషన్ యివ్వాలి. గతమూసంలోని వర్షాలతల్లు మూడు మూడు దొన్నపంటకు అనుకూలించవచ్చు. కాని అంతమాత్రంచే గ్రామాల్లోనివ్యవసాయకూలీలకు పనులులభించే అవకాశం మాత్రం లేదు. ప్రభుత్వం కరువు పనులు కల్పించడంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూంది కనుక వెంటనే మంజూరైన కరువు పనులను ప్రారంభించాలి. శిస్తు, మధ్యకరం యిరిగేసమీ పనులు ఇతోధికంగా మంజూరు చేసి ప్రారంభించాలి. గ్రామాలలో బావుల త్రవ్వకాన్ని ప్రోత్సహించి సబ్సిడీలు కిరిచిగా యివ్వాలి. 10 శాతం వడ్డీపాదాయం నిబంధన లేకుండా విరివిగా విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలి అని కోరకూడా కర్నూలు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యకర్త సమావేశం తీర్మానం చేసింది.

అక్టోబరు నెల 29, 30, 31 తేదీలలో కర్నూలులో జరిగిన యీ సమావేశానికి శ్రీ పి. సుందరయ్య గారు కోఆప్టు అంతర్జాతీయ సమస్యపై కేంద్ర కార్యకర్త స్థానాన్ని వివరించారు.

అనంతరం జిల్లా మహాసభలో తీసుకొన్న భవిష్యత్కార్యక్రమం ప్రకారం జిల్లాలో వ్యవసాయ కార్మిక, ట్రేడ్ యూనియన్ ఉద్యమాలపై కేంద్రీకరించుటకు అవసరమైన కార్యకర్తల విభజన జరిగింది. ప్రతి

కమ్యూనిస్టుపార్టీ నుండి తొలగింపు

కర్నూలు, నవంబరు 8

కర్నూలుజిల్లా ఆలూరు తాలూకా నిట్రుపట్టి గ్రామంలో శ్రీ జె. బ. బాసులింగంగారు పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకంగా, పార్టీ నిర్ణయాలను ఉల్లంఘిస్తూ ప్రతికూలమైన పనులు పార్టీ సభ్యత్వంనుండి తొలగించి చాలాకాలమైందనీ, దీనిని సభ్యులూ, ప్రజలూ గమనించాలని కర్నూలు జిల్లా కమ్యూనిస్టుకార్యాలయం ఒక ప్రకటనచేసింది.

చిత్తూరులో గోసంవర్ధనోత్సవం

చిత్తూరు, నవంబరు 8

చిత్తూరుజిల్లా పశువైద్య శాఖవారి ఆధ్వర్యాన ఇటీవల గోసంవర్ధన వారోత్సవం జరిగింది. కడపటిరోజు పశు ప్రదర్శనం, బహుమతి ప్రదానాలు జరిగాయి

సభకు చిత్తూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. తప్పిరెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామీణ పశుసంక్షేమ ఉద్యోగి శ్రీ డి. రాజశేఖరనాయుడు, జిల్లా పౌరసంబంధాల శాఖోద్యోగి శ్రీ ఎస్. దొరస్వామి రెడ్డిగార్లు మాట్లాడారు.

చిత్తూరు సహకార పాలసరఫరా సంఘాధ్యక్షులు శ్రీ డి. శ్రీనివాసులు నాయుడు ఉత్తమ జాతి పశువులకు మేలు రకపు కోడిపిల్ల బహుమతులు, పంచిపెట్టారు

శ్రీ అచ్చన్నగారికి నియోజకవర్గ ప్రజల ప్రశ్నలు

మామిడిపల్లి, నవంబరు 8

శ్రీకాకుళం జిల్లా సోంపేట నియోజకవర్గంలో స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్న గారు గత నెల 22 నుండి 26 వ తేదీ వరకు కొర్లాం, పాలేం, కొత్తపల్లి, పాలకలస, పారంగపురం, మందపా, హరిపురం మొదలగు కేంద్రములలో పర్యటించారు. ఈ సందర్భమున ప్రజలు ప్రతి సభలోనూ మండలాలలో అడిగిన ప్రశ్నలకిస్తూ, "1857 వ సంవత్సరంలో కరువు పరిస్థితులు వచ్చినప్పుడైనా కాలేదే? ఇన్ని అవకాశములు దాల్చిన మీరు మాకే సిద్ధాంతములు చెప్పవలసరములేదు" అని వచనమిచ్చారు.

కాకావరణము యీ విధముగా మారుతుండగా శ్రీ అచ్చన్న గారు మాటిగా జవాబులు చెప్పక ప్రతి సభలోనూ కమ్యూనిస్టుపార్టీవారే యీ సందర్భగోళము రేపుతూ, ప్రజలను కల్పించుచున్నారని నిందారోపణలు కల్పించుచూ విపులమైన ప్రచారం ప్రారంభించారు. నియోజకవర్గంలో ప్రజలకు ఆయనపై చాలా అసంతృప్తి వ్యాపించివున్నది తెలుగుదేశపక్ష, కమ్యూనిస్టుపార్టీ పేరు చెప్పుకొని నిందించడం ప్రారంభించారు. ప్రజలు దీనిని మరింత అసహ్యించుకుంటున్నారు.

లేఖలు

శిస్తు రశీదుల్లో మార్పు

ఆర్యా,

ఇప్పటివరకు తెలంగాణా ప్రాంతంలో భూమిశిస్తులు చెల్లించే రైతులకు పట్వారీలు ఎక్కువభాగం రశీదులయిచ్చే ఆచారంలేదు. కొంత మంది తెలివిగల రైతులకు పావుతావు పుస్తకంవైన కాను చెల్లించిన శిస్తును దానిలో సేక్రానీ పట్వారీ సంతకం చేస్తుండేవారు. ఈ పావుతావు పుస్తకంలో రైతుకున్న సర్వేనంబర్లు, ఎకరాలు, శిస్తువివరాలు వుండేవి

ఈ పద్ధతిమూలాన రైతు ఏభూమికి ఎంత శిస్తు చెల్లిస్తున్నాడో వివరమైన సమాచారం రైతుకద్దవుంటుంది కాని గత సంవత్సరంనుండి ఈ పావుతావు పుస్తకం పద్ధతిని ప్రభుత్వం రద్దుచేసి, చెల్లించిన ప్రతి రైతుకు తప్పని సరిగా గ్రామపట్వారీలు రశీదులయిచ్చే ఏర్పాటు చేసేసింది. ఈ మార్పువల్ల లాభం రశీదు పొందని రైతుకూడా కట్టిన డబ్బుకు రశీదుపొందే అవకాశంవుంది. కాని ఇచ్చే రశీదులో రైతు ఎంత శిస్తు చెల్లిస్తున్నాడో అదిమాత్రమే వేస్తారు. కాని రైతుకు వున్న సర్వేనంబర్లుగాని, భూమి విస్తీర్ణంగాని దానిలో వేయని ఫలితంగా విభాగాలయిన వారికి, మూతనంగా కొనుక్కున్న వారికి చాలా చిక్కులేర్పడే ప్రమాదం వుంది ఇంతేగాక రైతు కానుయిచ్చిన రశీదు సంభద్రపర్చుకోవడంకూడా చాలా కష్టమైపని కాబట్టి ప్రభుత్వంవారు ప్రతిరైతుకు ఒక పుస్తకాన్నియిచ్చి దానిలో రైతుకున్న భూమివివరాలు వేసి ప్రతిఏటాకట్టిన శిస్తును దానిలోవేసి యిచ్చే ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

నల్లమోతు విశ్వేశ్వర్రావు
పంచాయతీ అధ్యక్షులు పీసపాడు.

కృష్ణా డెల్టాక్రింద దాళవానీటి సమస్య

ఆర్యా,

బందరు తాలూకాలో దాళవాక నీరు యివ్వడం ప్రారంభించాక చవిటి భూములు బాగుపడుతున్నాయి. ప్రతి క్రమంగా రెండవపంట పండించే ప్రాంతం వృద్ధి అవుతున్నది. ఈ సంవత్సరం కృష్ణా నీళ్ళు నీరున్నా హెడ్ స్లూయిసు పరిమాణం చాలక నీరు లాగుటలేదు. గనుక ఈ సంవత్సరం దాళవానీరు వస్తయిఆని హెడ్ స్లూయిసు రిపేరీచేయాలని పి.డబ్ల్యు.డి శాఖ అధికారులు చెపుతున్నారు. ఈ సంవత్సరం హెడ్ స్లూయిసు పని పూర్తి చేయగలమో లేమో అనే సంశయం అన్నదాతల్లో నెలకొనివున్నారు ఈ కారణంవల్ల ఈ సంవత్సరం దాళవాకు నీరు యిచ్చే విషయం తేల్చకుండా వుంచారు. ఇందువల్ల రైతాంగానికి చాల యిబ్బందిగావుంది. ఏ సంగతి తేలితే రెండో పైరు విత్తనాలు ఏర్పాటు చేసుకుంటారు. కాలయాపన జరిగితే రైతులు యింకా నష్టపడతారు కావున పి. డబ్ల్యు శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు కలసి వెంటనే దాళవా నీటివిషయం ప్రకటన చేయాలని కోరుతున్నాను.

నాగిశెట్టి పున్నయ్య,
అర్గనైజరు, గుడూరుజిల్లారైతుకమిటీ.

తెలుగు పండితుడు లేని ముప్పాళ్ళ హైస్కూలు

ముప్పాళ్ళ, నవంబరు 8

నత్తపల్లి తాలూకా ముప్పాళ్ళ హైస్కూలులో యింతవరకు తెలుగు పండిట్, సైన్సు అసిస్టెంట్ లు లేనందువల్ల పాఠములు బోధించ జరగుట లేదు. విద్యార్థులు చాలా బాధ పడుచున్నారు.

కలకత్తాలో తెలుగు యువజన సంఘం

కలకత్తా, నవంబరు 4

కలకత్తాలో నివసిస్తున్న శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకాకుచెందిన తెలుగు యువకులు 50 మంది ఇటీవల సమావేశమై యువజన సంఘాన్ని స్థాపించుకొన్నారు. శ్రీ బొడ్డపాడు నారాయణరావుగారిని అధ్యక్షులుగా, శ్రీ దున్న నీలాచలంగారు ఉపాధ్యక్షులుగా, శ్రీ కాకూడ లక్ష్మీనారాయణ కార్యదర్శిగా మరి 10 మందిని సభ్యులుగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయోద్యోగ సంఘతృతీయ వార్షికోత్సవం

విద్యార్థులపట్ల ఉద్యోగులు ఆదర్శంగా ప్రవర్తించాలని శ్రీ వావిలాల ఉద్బోధ

విశాఖపట్నం, నవంబరు 1

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉద్యోగుల సంఘం పుట్టి 8 యేడ్లయిన సందర్భంగా తృతీయవార్షికోత్సవం మొన్న సాయంత్రం శ్రీ జగన్నాథస్వామి ఆలయంలో జరిగింది. సంఘాధ్యక్షులు శ్రీ యం. వి. భద్రం గారధ్యక్షత వహించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ చాన్సలరు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ఎం. ఎల్. ఏ., శ్రీ రంజాన్ సర్వేశ్వరశాస్త్రి (స్థానిక న్యాయవాది) గారలు సభలో పాల్గొన్నారు.

అల్పాహారమిందు అనంతరం సభ ప్రారంభమైంది. సంఘ కార్యదర్శి శ్రీ కె. బ్రహ్మలింగస్వామిగారు తన నివేదికలో యూనివర్సిటీ లెగాయితు యేవిధంగా బలపడుతూ వచ్చిందో వివరించారు. యూనివర్సిటీ కొలది సంవత్సరాలుగా ఆందోళనచేసిన ఫలితంగా యీనాటికి ఉద్యోగుల జీతాలస్కేళ్ళు సవరణ జరిగిందని వింటున్నామన్నారు

దాని మొన్నటి ఆఫీసు సూపరింటెండెంట్లు యూనివర్సిటీ రిజిస్ట్రారుగారి వద్దకు రాయబారం పెట్టి సవరించిన జీతాలస్కేళ్ళలో గాక పాత జీతాలస్కేళ్ళు లోనే వుండుంటకుఅను మతించమని కోరారని, దీనినిబట్టి కొత్త జీతాల స్కేళ్ళు మంత ప్రాశస్త్యకరంగా వుంటాయో వూహించుకోవచ్చునని అన్నారు.

తర్వాత శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారు మాట్లాడుతూ, ఉద్యోగులు, పని పరిస్థితులు, జీతభత్యాలు నిజీయాలద్వారా జాతీయతయూనివర్సిటీ కిండిపోట్ చేసుల్లో యిలాగే వేసుందో, యూనివర్సిటీ విద్య నభ్యసించేట్టి పరీక్షలకు హాజరయ్యేట్టి విద్యార్థులకు త్వరితంగా స్పష్టంగా సమాచారం అందించాల్సి వుండడం ద్వారా విద్యార్థుల జీతాలు ఉద్యోగుల చేతుల్లోవున్నవన్నారు. కాబట్టి ఉద్యోగులు చురుకుగానూ, యెక్కువ సమర్థవంతంగానూ పనిచేయుటద్వారా విద్యార్థుల, బహుశః ప్రజానీకం యొక్క సానుభూతి పొందుతూ యీ కృషిలో ఖ్యాతి గడించిన ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని మరింత ఉన్నతికి తీసుకువెళ్ళాలన్నారు. తర్వాత తరువాత, తమ పెండింగ్ సమస్యలకుగూడా ఉన్నతి చేయాల్సివస్తుందని, ఉద్యోగుల న్యాయమైన కోర్కెల సాధనకోసం తాము కూడా తమవంతు కృషిని నిర్వర్తిస్తుంటామని అన్నారు.

తమ తరిస్థితుల లోతుపాతులను మరి శీలించి మొదటగా సర్వజనికి యేదానికి రెండు సార్లు మాత్రం పెంటు మీటింగ్ కి వచ్చే తమబోటి దూర ప్రాంతాల పెంటు సభ్యులకు తగినంత అవకాశం, సన్నిహితత్వం పుండదన్నారు. ఇట్టి కృషిని ఉద్యోగులే యెక్కువగా చేయాల్సి వుంటుందనీ వివిధ భారత విద్యాలయాల్లోని వివిధ తరగతుల వుద్యోగుల తమకు జీతభత్యాలిచ్చులుకుంటదానికి చూడడం అవసరమనీ, అందుకు పూనుకోవలసి సలహా చెప్పారు.

తర్వాత శ్రీ రంజాన్ సర్వేశ్వరశాస్త్రి గారుమాట్లాడుతూ, ఉద్యోగులు తమ సంఘ అధ్యక్షుల నిరంతరంఏదో ఒక రూపంలో (ఉదా: వార్షికోత్సవ ధారణ) నిండా పూర్వరంగానుటువంటి పనిని స్థంభింప చేయకుటువంటి ఉద్యోగుల నిర్వర్తి జీవనస్థితులను జ్ఞప్తికి తెచ్చేటువంటి రూపాలలో ఆందోళన చేస్తూ వుండాలని హితవు చెప్పారు.

అధ్యక్షుని తుదిపలుకుల తర్వాత శ్రీ బండారు విశ్వనాథంగారి బృందంవారి 'లలిత సంగీతం' వినిపింపజేసిన పిమ్మట సభ ముగిసింది.

అజంజాహి మిల్లులో రెట్రెంచిమెంట్

పరకాల, నవంబరు 2

స్థానిక అజంజాహిమిల్స్ వైద్యశాలనుండి శ్రీ ఆర్. ఎం. జాకబ్ అనేవాడ్డు బాయ్ (డిస్పెన్సర్) కు ఒకనెల రిట్రెంచిమెంటు నోటీసు నిన్న మోటేజిమెంటు వారి చేసింది.

ఎంప్లాయీస్ స్టేట్ యిన్సూరెన్స్ స్కీము అమలు ఫలితంగా యీ వార్డు బాయ్‌ని తొలగిస్తున్నామని వారు తెలిపారు.

ఈ కార్మికునికి 12½ సంవత్సరాల సర్వీసు వున్నట్లు అదనంగా కాంపౌండర్ విద్యార్హతలు సూడా కల్గి వున్నట్లు తెలుస్తున్నది. అయినా యితనికంటె తక్కువ సర్వీసుకల్గిన వారిని తీసివేయకుండా, యితనికి నోటీసు యివ్వడంపట్ల తోటికార్మికులు నిరసన తెలుపుతున్నారు. (పి. వి)

వరికోతలద్వారా పదివేలరూపాయలు

స

భోజన, వసతిగృహ, అల్పాహార
సౌకర్యములతో ఆధునిక పద్ధతులలో

హైద్రాబాద్‌లో నేడే ప్రారంభమగుచున్న

బృందావన్ కు

మా శుభాకాంక్షలు

ఉమ్మిడి యార్న్స్
మాన్యు ఫాక్చరర్స్ ప్రయివేట్ లిమిటెడ్

బంగారునగలు పెంటి స్టెయిన్‌లెస్‌స్టీల్ సామానులు
స్టీల్‌పరికరము సైంటిఫిక్ మరియు డొమెస్టిక్
పరికరములు తయారుచేయువంస్థ
162 మౌంటురోడ్డు మద్రాస్

A A

బృందావన్

ప్రారంభోత్సవ సందర్భమున

హోటల్ మేనేజిమెంటువారికి

మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

బృందావన్ లో అమర్చబడిన

ఉషా పంకాలు

మాచే సప్లయి చేయబడినవి

నథూ లాల్ జీ

ఉషా కుట్టుమిషన్లు మరియు పంకాలకు రిస్ట్రిబ్యూటర్లు

హైద్రాబాదు : : సికింద్రాబాద్

A.A.

★ "బృందావన్" అనుబంధం ★

అధునాతన సౌకర్యాలతో యింతవరకు ఆంధ్ర పట్టణాలలో లేని పెద్ద హోటల్ బృందావన్ నేడే ప్రారంభం

బృందావన్ అను పేరుతో హైద్రాబాద్ స్టేషన్ రోడ్‌యందు అబిడ్‌సర్కిల్ దగ్గరగా 105 గదులతో యింత వరకు ఏ ఆంధ్ర పట్టణాలలోను లేనంత పెద్ద హోటల్ అధునాతన సౌకర్యాలతో నేటినుండి తెరువబడుచున్నది

శ్రీ ఎ సి సుబ్బారెడ్డిగారిచే బోర్డింగ్, లాడ్జింగ్, మరియు రెస్టారెంటు శాఖలు నేటి మధ్యాహ్నం 12-7 గంటలకు ప్రారంభించబడును.

జాతీయ వాయువుల చిత్రపటములు ఆర్థికమంత్రి గౌరవనీయులైన శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారిచే ఆవిష్కరించబడును.

ఈ ఆవిష్కరణోత్సవమునకు నేటి సాయంకాలం 4 గంటలకు శ్రీ జె. వి. నరసింగరావుగారు అధ్యక్షత వహించెదరు.

మరికొన్ని వివరాలు :

హైద్రాబాద్ పట్టణ సెంటర్‌లో ముఖ్యంగా అబిడ్ సర్కిల్ దగ్గరగా స్టేషన్ రోడ్ నందుండుటచే యీ హోటల్ అందరికీ - అన్ని విధాలా అందుబాటులో నుండుటకు వీలుగా వుండును.

నూటఐదుగదులు ఎయిర్‌కండిషనింగ్‌గా ప్రతి రూములకు టెలిఫోన్ సౌకర్యం కాలింగ్ బెల్, వేడి, చన్నీళ్ల ఏర్పాటు, బాత్, టాయిలెట్ సౌకర్యాలు, పంకాలు అల్బ్రిమోడర్న్ ఫర్నిచర్‌తో సమాఏర్పాటు గలవు.

ఏడు కబుల్ రూమ్సు ఎయిర్ కండిషనింగ్ చేయబడినవి

ప్రత్యేకంగా విశాలమైన రూఫ్ గార్డన్‌కలదు పెద్దవారికు పిందులకు అవకాశం కలదు.

నా ఆశ, కోరిక
బృందావన్

గత సంవత్సర ప్రారంభంలో నేను నా వ్యాపార అవసరాలనిమిత్తం ప్రపంచ పర్యటన చేస్తూ సింగపూర్, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్, గ్రేట్ బ్రిటన్ జపాన్ హాంకాంగ్, సింగపూర్, సిలోన్ మొదలగు దేశాలకు వెళ్లటం జరిగింది

అపుడు ఆయా దేశాలలో హోటళ్లలోను విశ్రాంతి తీసుకున్నప్పుడు అక్కడ ప్రదర్శించబడిన అవరణ, పరిశుభ్రతవల్ల నాకు కలిగిన ఆనందం అనిర్వచనీయం.

కలిగింది అనే అభిప్రాయం నన్ను ప్రోద్బలపరచింది భారతదేశపు టికి, త్రివేణి రెడ్డిగారి అమూల్య సహకారంతో యీ బృందావన్ హోటలు అను నిర్మించి విదేశ పర్యటన వల్ల నా దృష్టిలోనున్న కొన్ని సౌకర్యాలను యీ హోటలులందు కలుగజేయుటకు అవకాశం యిచ్చింది. మన దేశంలోని రాష్ట్రప్రాంతాలనుండి లేక విదేశాలనుండి మన రాజధానికి వచ్చే యాత్రికులకు యీ బృందావన్ సౌకర్యాలు, సౌఖ్యము మొదలగు యీ నగరంలో కాస్త్రాన్నాళ్లు నుండేటట్లు చేయగల దని నా ఆశ, కోరిక.

'బృందావన్' భవన నిర్మాత
శ్రీ పి జి. రెడ్డిగారు
డెన్మార్క్, అమెరికా, హానోలులూ,



బృందావన్ భవన నిర్మాణ నిర్వాహకులు
శ్రీ వై. సి. రెడ్డిగారు

సౌకర్యాలు ఉత్తమోత్తమంగా వున్నాయి. వెంటనే నాలో మన రాష్ట్ర రాజధానిలో వచ్చే పోయే విదేశీ యాత్రికులకు, దేశంలోని ఇతర ప్రాంతాలవారికి మైన చెప్పుకోట్లు సౌకర్యాలు కలిగించే హోటల్ ఒకటి అవసరమని నాకు అభిప్రాయం

'బృందావన్' మేనేజింగ్ పార్టనర్
శ్రీ చింతపల్లి అచ్చయ్యగారు

• శుచి
• రుచికరమైన భోజనవసతి
సేవాసౌకర్యాలకు.....

శ్రీ దుర్గా విలాస్
నాన్‌వెజిటేరియన్
బోర్డింగ్ & లాడ్జింగ్

జమరుద్ మహల్ ఎదుట అబిడ్‌రోడ్, హైద్రాబాద్
ఫోన్ నెం. 46618 (H O)

ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్,
హిమయత్‌నగర్.
ఫోన్ : 84668

న్యూ ఎం. ఎల్ ఎ క్వార్టర్స్,
కిట్టి హోటల్ దగ్గర

★ ఒకసారి విచ్చేసిన మీకే తెలియును
★ దిన్నట్లు మా ప్రత్యేకత

A A

బృందావన్‌కు

అభినందనలు

హెచ్. ఇ. గవర్నర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
వారికి సప్లయి చేయుచున్న

జి. పుల్లారెడ్డి

స్వచ్ఛమైన నేతితో

ఉత్తమ మిఠాయిలను

తయారుచేయువారు

కర్నూలు
ఫోన్ : 25

స్టేషన్‌రోడ్డు హైద్రాబాద్
ఫోన్ : 5506

A. A.

టెలిఫోన్లు 5904, 5905, 5906 గ్రామ్సు బృందావన్

నేడే ప్రారంభం

ప్రారంభోత్సవం :
శ్రీ ఎ సి సుబ్బారెడ్డి

బృందావన్

జాతీయ వాయువుల చిత్రపటాల
ఆవిష్కరణోత్సవం
గౌ॥ శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి
అధ్యక్షులు :
శ్రీ జె. వి. నరసింగరావు

భోజన వసతి గృహం



మేనేజింగు పార్టనర్ శ్రీ చింతపల్లి అచ్చయ్యగారు

ప్రతి గదిలో టెలిఫోన్
వేడినీళ్ళ హీటర్
స్నానాల గది మొదలగు
అధునాతన సౌకర్యాలతో
అందంగా
అలంకరించబడిన
105 గదులు
* రుచికరమైన పదార్థాలు
* నిపుణులైన సేవకులు

విందులకు, వినోదాలకు
అనుకూలంగా
శోభాయమానంగా
అలంకరించబడిన
రూఫ్ గార్డెన్
* ఎయిర్ కండిషనింగు
గదులు
* కార్లు నిలిపేందుకు
విశాలమైన ఆవరణ

నగరానికి మధ్యలో
అన్ని సౌకర్యాలకు అందుబాటులో నున్నది
అబిడ్ సర్కిల్ స్టేషన్ రోడ్
హైద్రాబాద్-ఆంధ్రప్రదేశ్

A A

బృందావన్‌కు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
సిద్ధిపేట చేనేత హౌస్
ఫాషన్, క్వాలిటీ గల వస్త్రాలకు నిలయం
స్టేషన్‌రోడ్, అబిడ్ సర్కిల్, హైద్రాబాద్ - 1
సిద్ధిపేటలో తయారైన వస్త్రములపై
నూటికి 1¼ ధర తగ్గించబడును.
రు. 3/- ల నుండి రు. 300/ ల ధరగల చీరెలు
A. A.

హైద్రాబాదు
బృందావన్
మేనేజిమెంటుకు
మా శుభాకాంక్షలు
ఎయిర్ కండిషన్డ్
ఉత్తమశ్రేణి భోజనశాల
కలిగిన
మిలటరీ భోజనహోటల్
కనకదుర్గాగార్డెన్ హోటల్
ఏలూరురోడ్ సెంటరు, విజయవాడ-2
ఫోన్. 150
పరిశుభ్రమైన గదులు
లభించును.
ఆధునిక ఏర్పాట్లు
సరసమైన ధరలు
దిన్నరు పార్టీలు ప్రత్యేకత

బృందావన్‌కు
మా అభినందనలు
డక్కన్
ఎలక్ట్రో ప్లేటింగ్‌వర్క్స్
స్టేషన్‌రోడ్, హైద్రాబాద్
బృందావన్‌లో అన్నిరకాల నికెల్,
క్రోమియం పిట్టింగులను
ఎలక్ట్రో ప్లేటింగ్ చేసినవారు
A. A.

బృందావన్
ప్రారంభోత్సవ సమయమున
మేనేజిమెంటు వారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీ విజయా టాకీస్, విజయవాడ - 2

టెలిఫంకెన్ రేడియోలు
నోషాక్ రేడియోలు
క్రిస్టల్‌టోన్ రేడియోలు
రిఫ్రిజిరేటర్స్, ఎయిర్‌కండిషనర్స్,
ఎలక్ట్రికల్ హోమ్ అప్లయన్సెస్ &
ఎలక్ట్రికల్ వస్తువులలో
మరిదేనికైనా
క్రింది వారిని కన్సల్టు కండి:
మెన్సర్స్: భారత్ ఇంజనీరింగ్ కార్పొరేషన్, (హైద్రాబాద్)
రేడియో, రిఫ్రిజిరేషన్, ఎయిర్‌కండిషనింగ్ యింజనీర్లు కంట్రాక్టర్లు మరియు
డిస్ట్రిబ్యూటర్సు వర్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్సు
658 స్టేషన్‌రోడ్, (అబిడ్‌సర్కిల్‌వద్ద) హైద్రాబాద్
A. A.

విదేశయాత్రికులకు ఆంధ్రప్రదేశ్ ఆకర్షణలు

రాజధానీ నగరంలో హోటల్ సౌకర్యాలు అవసరం

"ప్రీయర ఇండియాలో ఏమి చూడదలచుకున్నా" రని ఒక అమెరికన్ యాత్రికుని ప్రశ్నించగా, అతను చెప్పిన సమాధానమిది: "మహాత్మా గాంధీని, తాజ్‌మహల్‌ను, కాశ్మీర్‌ను"

ఇది ఇంచుమించు రెండు దశాబ్దాల నాటి సంఘటన కావచ్చు. మహాత్మా గాంధి ఈనాడు లేకపోవచ్చు కాని, యాత్రికులకు దర్శన రమణీయమైన దృశ్యాలకు, స్థలాలకు ఇండియాలో ఎన్నడూ లోటులేదు.

నలందా, తక్షశిల విశ్వవిద్యాలయాల నాటివనుచు. నేటి నాగార్జునసాగర్, భక్రా-నంగల్ ప్రాజెక్టుల వరకు ఇండియా విదేశ యాత్రికులకు ఎల్లప్పుడు ఆకర్షణగానే వుంటూ వచ్చింది. యాత్రాకేంద్రంగా నిలవకుండానే వచ్చింది.

ఎన్నో కోట్లకు కాదాటి మనదేశం. మన అజంతా, ఎల్లోరా గుహలలోని శిల్పకళా ఖండాలు ఎవరినైనా అచ్చెరువు కలిగించక మానవు

మన తాజ్‌మహల్, కుతుబ్ మినార్, గోల్‌గుంబజ్ లు ఏ విదేశీయునినైనా ఆశ్చర్యంతోపాటు ఆనందాన్ని సంబరం కలిగించగల అద్భుతమైన కట్టడాలు.

మన కేరళ, కాశ్మీర్‌లు రమణీయమైన ప్రకృతి దృశ్యాలకు ఆటపట్టులు.

ఒకప్పుడు బౌద్ధ మత ధర్మ మూడు పువ్వులు, ఆరు కాయలు అన్నట్లు వర్ధిల్లిన దేశమిది.

తథాగతునికి పుట్టినిల్లు కావడంవల్ల ఈ దేశంలో అయన పెట్టిన ప్రతిచోటు బౌద్ధమతస్థులకు ఒక పవిత్రక్షేత్రమే

అన్నింటికిమించి, మన చరిత్ర, మన సంస్కృతి అతి ప్రాచీనమైనవి

మధురమైన ఇస్లాం ఒక ఉర్దూ గేయంలో గానం చేసినట్లు, రోమన్, ఈజిప్షియన్, గ్రీక్ సంస్కృతులు కాల గర్భంలో కలిసిపోయినా, విదేశీయుల దాడులకు, కాల ప్రభావమునకు మన పుట్టలకు తట్టుకుని, అజేయంగా, అజరామరంగా నిలబడింది మనసంస్కృతి.

మొన్న ఢిల్లీలో బౌద్ధ యాత్రికుల విశ్రాంతి మందిరానికి ప్రారంభోత్సవం జేస్తూ ప్రధాని నెహ్రూ పేర్కొన్నట్లు మన దేశం చిరకాలంగా ఒక యాత్రా కేంద్రం.

అయితే మన దేశంలో "యాత్రిక పరిక్రమ" ఇంకా ఒక పరిక్రమగా అభివృద్ధి కాలేదు.

స్విట్జర్లాండ్‌లో యాత్రిక పరిక్రమ

పోతే, స్విట్జర్లాండ్ వంటి దేశాలలో ఇది జీవనాధారమే.

తన దేశంలోని మనోహరమైన దృశ్యాలను తిలకించడానికి వచ్చే యాత్రికులకు సౌకర్యాలు కల్పించడం వైపే స్విట్జర్లాండ్‌లోని పేలాది జనుల జీవనం ఆధారపడివున్నది.

అలాగే బ్రిటన్‌లో కూడా 1950 నుండి యాత్రిక పరిక్రమ విశేషంగా అభివృద్ధి చెందింది.

బ్రిటన్‌లో విదేశీయులకు ద్రవ్యాన్ని సంపాదించి పెడుతున్న పరిక్రమలలో తృతీయ ప్రణాళికలో యాత్రిక పరిక్రమాభివృద్ధికి ప్లానింగ్ కమిషన్ అయిదుకోట్లను కేటాయించింది.

అయితే, ఈ మొత్తం చాలదని, హెచ్చుమొత్తాలను కేటాయించాలని యాత్రాభివృద్ధి మండలి గత సెప్టెంబర్‌లో షిల్లాంగ్‌లో సమావేశమైనప్పుడు కేంద్రాన్ని అభ్యర్థించింది.

విదేశీయారకం సంపాదనకు యాత్రాభివృద్ధి అత్యవసరమని కూడా ఈ సమావేశం స్పష్టం చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో

యాత్రాభివృద్ధి ప్రాధాన్యాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కూడా గుర్తించింది.

మన రాష్ట్రంలో అనేక చారిత్రక ప్రదేశాలు, దర్శనీయమైన స్థలాలు వున్నవి.

తిరుపతివంటి మహా పుణ్యక్షేత్రం, నాగార్జునసాగర్ వంటి బ్రహ్మాండమైన



'బృందావన్' రూఫ్‌గార్డెన్ (నిర్మాణంలో వున్నప్పటిదృశ్యం.)

యాత్రిక పరిక్రమ ఒకటి.

1958 లో విదేశ యాత్రికులనుంచి బ్రిటన్‌కు 18 కోట్ల 70 లక్షల పౌన్లు ఆదాయం లభించినంటే, అక్కడ ఈ పరిక్రమ ఎంతగా అభివృద్ధి చెందిందో గుర్తించవచ్చు.

అదే సంవత్సరంలో బ్రిటిష్ యాత్రికులు విదేశాలలో పదిహేనూ కోట్ల పౌన్లను ఖర్చుపెట్టారు.

దీన్నే మరోరీతి విధంగా చెప్పాలంటే 1958 లో బ్రిటన్‌ను సందర్శించిన విదేశ యాత్రికుల సంఖ్య 12 లక్షల 68 వేలు (ఉత్తర అమెరికా యునైటెడ్ స్టేట్స్ నుంచే మూడు లక్షల 45 వేల మంది వచ్చారు) 1957 లో వచ్చిన యాత్రికులకు సంఖ్య కంటె ఇది మూడింతలు వున్నది.

బ్రిటన్‌లో ట్రావెల్ అండ్ హాలిడేస్ అసోసియేషన్ యాత్రా పరిక్రమ నిర్వహిస్తున్నది. ఇది అర్ధాధికారసంస్థ దీనికి ఒక అధ్యక్షుడు, 28 మంది సభ్యులు వుంటారు. దీనిని బ్రిటిష్ వాణిజ్య శాఖామంత్రి (బోర్డ్ ఆఫ్ ట్రేడ్ అధ్యక్షుడు) నియమిస్తాడు.

మనదేశంలో....

విదేశ మారకం సంపాదనలో యాత్రిక పరిక్రమకుగల ప్రాధాన్యాన్ని ఇండియా ప్రభుత్వం కూడా గుర్తించింది.

స్వాతంత్ర్యం వచ్చిన రెండు సంవత్సరాలకు - 1949 లో — కేంద్ర ప్రభుత్వం రవాణాశాఖలో అంతర్భాగంగా యాత్రాభివృద్ధి శాఖను ఏర్పాటుచేసింది

ఢిల్లీ, మద్రాసు, బొంబాయి, కలకత్తా మున్నగు ముఖ్యపట్టణాలలో యాత్రాభివృద్ధి కార్యాలయాలు ఏర్పాటైనవి.

అంతేగాక, యాత్రిక మనస్తత్వంపై కేంద్ర ప్రభుత్వానికి సలహాలిచ్చే నిమిత్తం "యాత్రాభివృద్ధి మండలి"ని నెలకొల్పారు.

విదేశ యాత్రికులకు సాధారణ నియమాలను తగ్గించేటందుకే ప్రభుత్వం అనేక ప్రత్యేక సౌకర్యాలను చేసింది. పోలీసు, కస్టమ్స్, విదేశ మారకం, కస్టమ్స్ నిబంధనలను కొంతమేరకు సడలించింది

ఇండియాలోని యాత్రాస్థలాలను గురించి ప్రభుత్వం ఇంగ్లీషు, జర్మన్, స్పానిష్, ఇటాలియన్ భాషలలో కరపత్రాలను, పుస్తకాలను ముద్రించి, ప్రచారం చేస్తున్నది.

"ట్రావెలర్ ఇన్ ఇండియా"

అంతేగాక, "ట్రావెలర్ ఇన్ ఇండియా" అనే పేరుతో కేంద్ర ప్రభుత్వం ఒక మాస పత్రికను కూడా నడుపుతున్నది.

1951 నుండి మన యాత్రిక పరిక్రమ క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నది.

ఇండియాకు వచ్చిన విదేశ యాత్రికుల సంఖ్య 1951 లో 20 వేలు అయ్యిందుండగా, 1959 నాటికి అది ఒక లక్ష 9 వేలకు పెరిగింది.

యాత్రిక పరిక్రమద్వారా 1956 లో మనకు లభించిన ఆదాయం 15 కోట్ల 50 లక్షల రూపాయలు కాగా, 1958 లో అది పదిహేనున్నరకోట్లకు పెరిగింది.

కానిపోయేనిమిత్తం హైదరాబాద్‌లో 60 వేల రూపాయల ఖర్చుతో "మనోరమ" అనే ఆధునిక సౌకర్య సమన్వితమైన ఒక బస్సుకూడా ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

విదేశ యాత్రికులకు ఆధునికమైన హోటళ్ల అవసరం

అయితే, ఎన్ని సౌకర్యాలు, చేసినా విదేశ యాత్రికులకు అత్యవసరమైనవి, నవీనమైన ఏర్పాట్లతో కూడిన హోటళ్ళు ఉండటం చాలా అవసరం.

న్యూయార్క్‌లోని వాలార్ఫ్‌ఆస్టోరియా హోటల్ అక్కడ యాత్రిక పరిక్రమాభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నది.

మనదేశంలో విదేశ యాత్రికుల జీవన స్థాయికి అనువైన హోటళ్ళు చాలా తక్కువగా వున్నవని చెప్పాలి.

సరైన హోటల్ సౌకర్యంలేనిదే విదేశీయాత్రికులు యాత్రకు రావడానికే జంకరాదు.

అందువల్లనే, విదేశ యాత్రికులకు అనువైన హోటళ్ళనిర్మాణం దేశంలో విరివిగా జరగాలని సెప్టెంబర్‌లో షిల్లాంగ్‌లో జరిగిన యాత్రాభివృద్ధి మండలి తీర్మానించింది. ఈ సమావేశంలో పాల్గొన్న హోటళ్ళ ప్రతినిధులు కూడా ఈ అభిప్రాయాన్ని బలపరచారు.

హోటల్ "బృందావన"

నేడు హైదరాబాద్‌లో ప్రారంభం కానున్న "హోటల్ బృందావన" యాత్రికులకు ఉపయోగకరంగా వుండగలదని చెప్పవచ్చు.

విదేశయాత్రికులకు అవసరమైన సకల సౌకర్యాలు ఈ హోటల్‌లో వున్నవి.

ఇందులో 105 గదులు వున్నవి. అన్ని గదులకు టెలిఫోన్ సౌకర్యం కలదు. చాలా గదులు ఎయిర్‌కండిషన్ చేయబడినవి ఇంతేగాక, రూఫ్ గార్డన్ కూడా వున్నది.

అందమైన, ఆధునికమైన ఫర్నిచర్ ఈ హోటల్ ప్రత్యేకత.

పూర్తిగా ఆంధ్రుల పెట్టుబడి. ఆంధ్రప్రదేశ్ రాజధానిలో ఇంకనే ప్రఖ్యాతిగాంచిన హోటల్ నెలకొనడం ముదావహం.

ఇలాంటి ఆధునికమైన హోటల్‌ను స్థాపించడంద్వారా ఆంధ్రప్రదేశ్‌లో యాత్రిక పరిక్రమాభివృద్ధికి తోడ్పడుతున్న యజమానులు అభినందనీయులు.

బృందావన్
నిర్వాహకులకు
మా హృదయపూర్వక
అభినందనలు
సిఖ్ గార్మెంట్స్
ఎలక్ట్రిక్ డై-క్లీనర్స్ & డయర్స్
అబిడ్ సర్కిల్, స్టేషన్‌రోడ్, హైద్రాబాద్
విదేశీయ నిపుణులచే, అతి ఆధునాతనమైన
అల్ట్రామేటిక్స్ పై పనిచేయుసంస్థ
A. A.

బృందావన్
ప్రారంభోత్సవ శుభసమయంలో
మేనేజిమెంటువారికి
మా శుభాకాంక్షలు
విజయవాడలో ఒకేఒక ఎయిర్‌కండిషన్డ్
కాఫీ అండ్ భోజనహోటల్
వెల్‌కం హోటల్
గవర్నరుపేట - బీసెంట్‌రోడ్ సెంటరు
విజయవాడ - 2
ఫోన్ నెం: 301
A. A.

హైద్రాబాద
బృందావన్
బోర్డింగ్ - లాడ్జింగ్ - రెస్టారెంటు
నిర్వాహకులకు మా శుభాకాంక్షలు
దుర్గా ఎంపోరియం
బీసెంటురోడ్ - గవర్నరుపేట - విజయవాడ-2
● లోజన హోటళ్ళకు కావలసిన 'ఉమ్మడియార్స్, మద్రాసు'వారి డిన్నర్ సెట్లు.
● కాఫీ హోటళ్ళకు సమస్త సామాన్లు చౌకగా ఆర్డర్లపై సకాలంలో గ్యారంటీగా సప్లయి చేయబడును
● వివాహాది శుభకార్యములకు కావలసిన అన్ని రకముల సామాన్లు సరసమైన ధరలకు లభించును.
● అన్ని రకముల నాణ్యమైన సైజుల్ రెడ్‌స్టీలు పాత్రలు ఒకేచోట సరసమైన ధరలకు లభించుటకు దుర్గా ఎంపోరియం.
ఒకసారి దయచేయ ప్రార్థన.

వచ్చి చూడండి!
బ్రాడ్వే & కో
అమెరికన్ బూట్ ఫిట్టర్సు - టైలర్సు
హైదరాబాద్:
బుషీర్‌బాగ్, బ్రాంచీలు:
ఫోన్: 2354
బృందావన్ హోటల్ బిల్డింగ్సు
స్టేషన్ రోడ్, హైద్రాబాద్,
తిలక్‌రోడ్, జి.పి.ఓ. దగ్గర
హైద్రాబాద్
A. A.

బృందావన్‌కు
మా అభినందనలు
వెంకటేశ్వర వస్త్రాలయం
స్టేషన్‌రోడ్, అబిడ్ సర్కిల్ దగ్గర
హైద్రాబాద్ (ఆంధ్రప్రదేశ్)
బిస్నీవారి,
చేనేతచీరెలకు మరియు దుప్పట్లకు
అందమైన డిజైన్లు & వివిధ వక్కారంగులు
సప్లయిచేయుటలో పేరుగాంచినవారు
మరియు
పురుషుల వస్త్రధారణకు క్వాలిటీ
ఫాబ్రిక్సు లభ్యమగును
A. A.

ఆంధ్రప్రదేశ్ రాజధానియందు
నేడు ప్రారంభించబడుచున్న
బృందావన్
హోటల్ మేనేజిమెంటు వారికి,
మా అభినందనలు
అజంతా హోటల్
ఏలూరు రోడ్ సెంటర్ విజయవాడ-2
భోజన, విశ్రాంతి, స్వల్పాహార హోటల్
దిన్నర్లకు ప్రత్యేకత
A. A.

బృందావన్‌కు
మా శుభాకాంక్షలు
అజంతా హోటల్
బోర్డింగ్, లాడ్జింగ్ & రెస్టోరెంటు
కర్నూలు
A. A.

3 వ ప్రణాళికలోనైనా పరిశ్రమల ప్రాముఖ్యం

అవసరమని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వ్యాఖ్య

హైద్రాబాద్, నవంబరు 8

"మొదట రెండు ప్రణాళికల్లోనే రాష్ట్రంలో పరిశ్రమలకు తగిన ప్రాధాన్యం నివ్వలేదు. ఈసారి మాన్న తృతీయ ప్రణాళికలోనైనా దిద్దుకోవాలి" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడిక్కడ జరిగిన సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ సంజీవయ్య యింకా యిలా అన్నారు.

"ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా చాల వెనుకబడి వున్న ప్రాంతం. భారతదేశంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలలోని పరిశ్రమలలో తలసరి పెట్టుబడి రు 40-50 లకు మధ్య వుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో తలసరి పెట్టుబడి రు 10-11 ల మధ్య మాత్రమే వుంటుంది. ప్రభుత్వ, స్థానిక ప్రణాళికల్లో వ్యవసాయ, వ్యవసాయాధారిత పెంచే సాధనాలపైన ఎక్కువ కేంద్రీకరించాం. మొదటి రెండు ప్రణాళికల్లోనూ పరిశ్రమలకు తగిన ప్రాధాన్యం లభించలేదు. ఈ లోపాన్ని తృతీయ ప్రణాళికలో దిద్దుకోవాలి".

రాష్ట్రంలో పరిశ్రమలను వెనకాల్సి వాటి అభివృద్ధికై ప్రభుత్వం తో సహకరించవలసిందిగా ముఖ్యమంత్రి పారిశ్రామికాధికారులను కోరారు.

కార్మికులు సంతృప్తి చెందేలా చూడడం మేనేజిమెంటు బాధ్యతగా అన్నారు.

పారిశ్రామిక ఉత్పత్తి రక్షణకు సంబంధించిన మ్యూజియానికి హైద్రాబాదులో ఇరుకాస్థల దొరకలేదనే కారణంతో ఇరవైటికరకు అంధ్రలో సంకేతాయింపుకు క్షమాపాయల నిధిని కాదు కొనకపోవడంవల్ల విచారాన్ని వెలిబుచ్చారు.

అంతకుపూర్వం ముఖ్యమంత్రి ఉత్పత్తి శిక్షణలో తర్ఫీదు పొందిన బాలికి యోగ్యతా పత్రాలను ముఖ్యమంత్రి ఇచ్చారు.

కాంగ్రెసు ఎన్నికల కమిటీ ఎన్నిక

చెల్లదని సవాలుచేస్తూ అధ్యక్షునికి లేఖ

న్యూఢిల్లీ, నవంబరు 8

కేంద్ర కాంగ్రెసు ఎన్నికల కమిటీలో అయిదో స్థానానికి జరుగవలసిన ఎన్నికను ఇటీవల రాయపూర్ సమావేశంలో వాయిదా వేస్తూ చేసిన నిర్ణయాన్ని కాంగ్రెసు సోషలిస్టు పార్టీ అఖిల భారత కాంగ్రెసు కమిటీ సభ్యులు సవాలు చేసినట్లు తెలస్తోంది.

రాయపూర్ సమావేశాన్నుండి తిరిగి వచ్చిన ఒక సభ్యుడు కాంగ్రెసు అధ్యక్షులకి లేఖ వ్రాస్తూ అయిదో స్థానానికి ఎన్నికను వాయిదా వేయడం తలుపు, రెండవది కాలెట్ తరువాత ఎన్నికైనట్లు ప్రకటించబడిన నలుగురు సభ్యుల ఎన్నిక కూడా రద్దు అయినదని వాదించాడు. అందువలన ఈసారి భావనగర్‌లో ఎ.ఐ.సి.సి సమావేశమైనప్పుడు మొత్తం అయిదు గురు సభ్యులకు ఎన్నికలు జరిపించాలని అభ్యర్థన కోరారు.

గోబీ ఎడారిలో తొలి నాగరకత జాడలు

లెనిన్‌గ్రాడ్, నవంబరు 8

ప్రఖ్యాత సోవియట్ శాస్త్రవేత్త అలెగ్జిండ్రోవిచ్ నాయకత్వాన్ని సోవియట్ పురాతత్వ పరిశోధకా శాస్త్రవేత్తల బృందమొకటి ఇటీవలనే గోబీ ఎడారిలో, పూర్వ రాతియుగపు తొలి నాగరకత జాడలను కనిపెట్టారు వారు కనుగొన్న వస్తువులు కనీసం 50 వేల సంవత్సరాల నాటి ప్రాచీన మానవులు తయారు చేసినవి. పూర్వ రాతియుగపు నివాస ప్రాంతం కూడా ఒకటి బయటపడింది. దాన్నిబట్టి పూర్వ రాతియుగంలో గోబీ ఎడారి నివాసయోగ్యంగా వుండేదనీ, మనుషులు వుండేవారనీ ప్రాచీన కాలంలో వివిధ తెగల మధ్య వాకపోకలు ఈ ఎడారి మీదుగా జరిగేవనీ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

సోషలిస్టు దేశాలతో సింహళ దేశ వర్తకం

భవిష్యత్తులో ఎక్కువయ్యే సూచన

కొలంబో, నవంబర్ 8

రానున్న కొలది మాసాలలో సింహళ విదేశవర్తక పద్ధతిలో మార్పు రానున్నదనీ, సోవియట్, తూర్పు యూరప్ దేశాలు, చైనాలతో సింహళం వర్తకం పెంపొందించుకోగలదనీ వర్తక వాణిజ్య మంత్రిత్వ శాఖాధికారులు భావించుకున్నారు. దీని ఫలితంగా బ్రిటన్ తో సింహళ వర్తకం తగ్గవచ్చునని అనుకుంటున్నారు.

ఇప్పుడు బ్రిటన్ ప్రాంతంతో సింహళ వ్యాపారం 50 శాతానికి పైగా వుంది. మొత్తం సింహళ విదేశ వర్తకం 860 కోట్ల రూపాయలు.

ఈ నూతన విధానం చేపట్టడానికి కారణాలను అధికారులిలా వివరిస్తున్నారు:

ఈ సంవత్సరం సింహళం బ్రిటన్ నిల్వలు చాలా పడిపోయాయి. ఇప్పుడు రెండు కోట్ల రూపాయల మాత్రమే వుంది. ఇంకేగాక అంతర్జాతీయ వ్యవహారాలలో సింహళం తటస్థవైఖరిని బలపరచుకోవాలని చూస్తున్నది.

ఇటీవల ఆర్థిక మంత్రి ఫెలిక్స్ డయాస్ బండారునాయకే పార్లమెంటులో ప్రసంగించుతూ, బ్రిటన్ నిల్వలు కొన్ని దేశాల ముఖాలోనే వర్తకం జరిపేటట్లు సింహళాన్ని ఒత్తిడించుతున్నాయని అన్నారు. దూరదృష్టిలో చూస్తే బ్రిటన్ నిల్వలేని దేశాలతోనూ వర్తకం అవసరమని అన్నారు.

కొన్ని దేశాలవంటి అప్పులు తీసుకోడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, ఇవన్నీ తేరి అని పిలిచే దేశాలనుండి చాలా నిర్మాణాత్మకమైన సహాయం సింహళానికి లభించే అవకాశం వుందనీ, డయాస్ బండారునాయకే అన్నారు. ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకుంటామని చెప్పారు.

ఆర్థికమంత్రి నాయకత్వాన ఒక ప్రతిపాదిత పంచవర్షీయ సంవత్సరం ప్రారంభంలో సోవియట్, తూర్పుయూరప్ దేశాలు, చైనాలను సందర్శించి, అవి యిచ్చే ఆర్థిక సహాయాన్ని, వర్తకాన్ని పెంపొందించే అవకాశాలను చర్చించారు.

ఇప్పటికే ఈ దేశాలతో సింహళ వర్తకం పెరుగుతూవుంది.

చైనాతో వాణిజ్యం

గత ఐదేండ్లలో చైనా బియ్యం సరఫరా చేసి, సింహళ రబ్బరును 100 కి 40 పౌండ్ల చొప్పున మరి చేసుకుంటోంది. మొదట్లో చైనా సింహళాల ముఖ్య బియ్యం - రబ్బరు వస్తుమార్పిడి ఒడంబడిక వుండేది. కాని ఇటీవల చైనా కోటిన్నర రూపాయల సాలీనా సింహళానికి ఆర్థిక సహాయం చేస్తోంది. ఈ రెండు దేశాల ముఖ్య బడి గేట్ వర్తకంలో బట్టలు, సుగంధద్రవ్యాలు, సిమెంటు వగైరా ఉన్నాయి.

1952 నుండి కొన్నేళ్ళు చైనాతో వర్తకంలో సింహళానికి పైచేయిగా ఉన్నా గత రెండేళ్ళుగా 7 కోట్ల 20 లక్షల చొప్పున కొటు పేర్పడింది. వచ్చేసారిలో తిరిగి వస్తు మార్పిడి వర్తక ఒడంబడిక చేసుకోనే విషయం సంప్రతించడానికి, ఇతర వస్తువుల వర్తకాభివృద్ధి చేసుకోడానికి చైనా నుండి ఒక ప్రతినిధివర్గం వస్తుంది.

సోవియట్, తూర్పు యూరప్ దేశాలతో ఇటీవలనే సింహళ వ్యాపారం అంత చెప్పుకోతగినంతగా లేదు. కాని ఇటీవల ఈ దేశాలు సింహళ మార్కెటులో రబ్బరు, టీ కొంటున్నాయి. ప్రపంచ మార్కెటులో కన్నా కమ్మర్కెటుకు సోవియటునుండి 9 శాతం ఎగుమతులు పంచడానికి సింహళం ఒడంబడిక చేసుకుంటుంది. యంత్రాలే గాకుండా, ఉక్కుముల్లు, రబ్బర్ టైరు, ట్యూబ్ ఫ్యాక్టరీల స్థాపనకు సోవియట్ సహాయం చేస్తుంది. సింహళంలో మోటారు పరిశ్రమ నెలకొల్పడానికి కూడా అది సహాయపడగలదని ప్రభుత్వం భావించుతోంది. సింహళానికి కావలసిన పెట్రోలును నిరంతరం సోవియట్ సప్లయి చేయగలదని, ప్రపంచ మార్కెటు ధర కన్నా తక్కువగా వుంటుందనీ అందులకై సంప్రతింపులు కొనసాగుతున్నాయని తెలుస్తోంది. ఇదివరకే సోవియట్, సింహళ ప్రయోజనాలు వర్తకాలలో 180,000 టన్నుల పెట్రోలు సరఫరా చేయడానికి కాంట్రాక్టు చేసుకుంది. కాని దానికి ప్రభుత్వం యింకా అనుమతి ఇవ్వాలి. ప్రభుత్వమే పెట్రోలును సోవియట్ నుండి సరఫరా చేసుకుంటే, ఈ ఒడంబడిక రద్దవుతుంది.

సాధ్యమైనంత త్వరలో విదేశ వర్తకాన్ని సింహళ కాసులకు, టోకు వర్తకాన్ని విశాల ప్రాతిపదికపై ఏర్పాటయిన సంస్థలకు అప్పజెప్పాలని ప్రభుత్వం భావించుతోంది.

ఈ సెలవుమధ్యలో పార్లమెంటులో వర్తక సంబంధాలపై చర్చకచ్చినట్లయితే ప్రభుత్వం తన విదేశ వర్తక విధానాన్ని వివరించగలదని భావిస్తున్నారు.

నేర శాస్త్రంలో డిగ్రీ, డిప్లొమాలు

హైద్రాబాద్, నవంబరు 8

ఉస్మానియా యూనివర్సిటీ 'లా' కళాశాలలోని నేర శాస్త్రశాఖలో (క్రిమినాలజీ) డాక్టరేట్ డిగ్రీ, లేదా డిప్లొమా కోర్సులను ప్రవేశపెట్టనున్నారు.

గోధుమ పిండి ధరలు

న్యూఢిల్లీ, నవంబరు 8

కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. పి. జైన్ ఇచ్చిన సమాచారం ప్రకారం ఈ నెల 2 వ తేదీ నాటికి గోధుమ పిండి ధరలు గత వారంతో పోలిస్తే కిలోకు 1 పైసా తగ్గి 1 రూపాయి 2 పైసలుగా వున్నాయి. గత సంవత్సరం ఇదే సమయానికి కిలో ధర 1 రూ. 3 పైసలుగా వుండేది.

ఉపగ్రహాలతో సందేశాలు

పాలో ఆల్టో (కాలిఫోర్నియా), నవంబరు 8

అమెరికా త్వరలో కే ప్రపంచ వ్యాపిత రవాణాకు సంబంధించిన సరికొత్త పద్ధతిని ప్రవేశపెట్టనున్నది. ఈ పద్ధతి ప్రకారం భూమ్యాకర్షణ ఉపగ్రహాల ద్వారా ప్రపంచమంతటా సందేశాలు రేడియో అవుతుంటాయి. అన్ని రకాల సందేశాలు - టెలిగ్రాఫ్, టెలిటైప్, టెలివిజన్ వగైరా సందేశాలు అన్నీ - స్థానిక రకాలా మార్గాలద్వారా ప్రతి దేశంలోనూ ఛానా రాజధాని నగరానికి చేరుతుంటాయి.

మరొక అమెరికా కృత్రిమ ఉపగ్రహం

కేప్ కానావెరాల్, నవంబరు 8

అమెరికా ఈ నెల మరొక కృత్రిమ ఉపగ్రహాన్ని ఆకాశంలోకి ప్రయోగించింది. దీని బరువు 90 పౌండులు, వ్యాసం 30 అంగుళాలు. ఇది భూమి చుట్టూ పరిభ్రమించడం ప్రారంభించిందని అధికారులు తెలిపారు.

విశ్వాంతరాళ పరిస్థితులను గ్రహించి భూమిమీదికి రేడియో సిగ్నల్స్ ప్రసారం చేయగల పరికరాలను ఈ ఉపగ్రహంలో అమర్చారని అమెరికా అధికారులు తెలిపారు.

టపాకాయల ప్రేలుడు

బొంబాయి, నవంబరు 8

బొంబాయిలోని చెంబూర్ పేటలోని ఒక ఇంటిలో, అక్రమంగా దాచిపెట్టిన టపాకాయలు నిలవ ఈనెల తెల్లవారుజామున ప్రేలింది. ముగ్గురు కాలిపోయి చనిపోయారు.

ఉప్పెనకు 4 వేల మంది ఆహుతి

తూర్పు పాకిస్తాన్‌లోని చిటగాంగ్ కోస్తా

ఢాకా, నవంబరు 8

మొన్న సోమవారంనాడు వచ్చిన బ్రహ్మాండమైన ఉప్పెన, కెరటాల వెల్లువ మూలంగా తూర్పు పాకిస్తాన్‌లోని చిటగాంగ్ జిల్లాలోని 90 మైళ్ళ కోస్తా ప్రాంతంలో, ఆ చుట్టుపట్ల నివసిస్తున్న వారిలో సుమారు నాలుగు వేలమంది ప్రజలు చనిపోయారని చిటగాంగ్ డివిజనల్ కమిషనర్‌నుండి వచ్చిన వార్తలు తెలియచేస్తున్నాయి.

తాజా సమాచారం ప్రకారం డివిజనల్ అధికారులు, యూనియన్ కౌన్సిళ్ళద్వారా అందినదని ఆ కమిషనర్ చెప్పారు. ఉప్పెన వచ్చినరోజు రాత్రి వీరంతా (అధికారులు సహా) సముద్రతీరంలో పోయారు. సముద్రతీరాలు వెళ్లినవారిలో కొట్టుకుపోయారట్లు ఆయన చెప్పారు. మరి జీవించినవారి సంఖ్య అధికారపూర్వక మైనదిగానీ, పరిశీలనలో తేలిన తరువాతనే అధికారక లెక్కలు పొందగలమని కమిషనర్ తెలిపారు.

బకేర్‌గంజ్, నవాఖాలి జిల్లాలలో ప్రజలకు నష్టాలు విపరీతంగా అందలేదు.

అంధ్ర నగరాలలో జీవన వ్యయసూచి

హైదరాబాద్, నవంబరు 8

1948 కనీస వేతనాల చట్టంలో తెలిపినవిధంగా ఉద్యోగంలో వున్న

(ఆధారం:— 1935 జూలై నుండి 1936 జూన్ వరకు సగటు ధరలు సూచికగా లెక్కించి)

కేంద్రం	నిత్యావసర వస్తువుల ధరల సూచి	
	ఆగస్టు 1960	— సెప్టెంబరు 1960
విశాఖపట్నం	446	460
ఏలూరు	535	545

చౌ-ఎన్-లై

[1 వ పేజీ తరువాయి]

కొరకు సహకారం చేసుకోవటమే ఉమ్మడి లక్ష్యం సోషలిస్టు దేశాలను ఏకం చేస్తుంది" అని చౌ-ఎన్-లై తెలియచేశారు.

చైనా బ్రిటిష్ సంబంధాలపై చౌ ఎన్ లై ఇలా అన్నారు

"బ్రిటన్‌తో సత్సంబంధాలు చేసుకోవాలని చైనా ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే వుంది. ఇది ఉభయ దేశాల ప్రజలకోసం ప్రపంచశాంతికి అత్యవసరం.

ఇటీవలకాలంలో ఈ సంబంధాలు అంత బాగా లేనిమాట నిజం.

బ్రిటిష్ బ్రిటిషేతర చైనా ప్రజా ప్రభుత్వాన్ని గుర్తిస్తున్నది. పరోక్ష పైపున చైనా విదేశాలలో ఛాగ్‌కైషేక్ మరణాన్ని బలపరచడంలో అమెరికాతో కుమ్మక్కు పాడుతున్నది.

ఈ ఆటంకం లేకపోతే చైనా బ్రిటిష్ దేశాల మధ్య సంబంధాలు, పరస్పర సాంస్కృతిక సంబంధాలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయి" అని చౌ-ఎన్-లై అన్నారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో మూడు సిమెంటు ఫ్యాక్టరీలను పాక్ ప్రభుత్వం స్థాపిస్తున్నది.

పరిశ్రమలు పెట్టగోరే వారికి సౌకర్యాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలోనే ఒక ప్రకటన చేయనున్నదని ముఖ్యమంత్రివెల్లడి

హైద్రాబాద్, నవంబర్ 8

ఆంధ్ర ప్రదేశ్‌లో కొత్తగా పరిశ్రమలు పెట్టగోరే వారికి, అందుకవసరమైన సౌకర్యాలు కల్పించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని త్వరలోనే, అంటే ఒక నెలరోజుల్లోనే ఒక ప్రకటన రూపంలో తెలియజేయనున్నది.

ఈ విషయాన్ని నేడిక్కడ రాష్ట్ర ఉత్పాదక సమితి శాఖల సమావేశాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తెల్లడించారు. అనుకూల పన్ను చట్టాలు, అనుకూల వర్తకాలవల్లా, విద్యుచ్ఛక్తి కొరతవల్ల రాష్ట్రంలో పరిశ్రమలు ఎదుర్కొంటున్న చిక్కులను ఏవిధంగా తొలగించడమో అన్న విషయమై రాష్ట్ర ప్రభుత్వం చాలా శ్రద్ధగా ఆలోచిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ విషయాలపై ప్రభుత్వం ఒక నెలరోజుల్లోనే తన నిర్ణయాన్ని ప్రకటించనున్నదని అనుకు తెలిపారు.

"రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పదలచే వారికి అందుకు కనీస సౌకర్యాలన్నింటినీ ప్రభుత్వం కల్పిస్తుంది

పశ్చిమ జర్మనీతో వ్యాపారం తగ్గుదల

బొంబాయి, నవంబరు 8

భారతదేశానికీ, పశ్చిమ జర్మనీకి మధ్య వ్యాపారం తగ్గిపోతున్న ధోరణికి కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి విచారాన్ని వెలిబుచ్చారు.

1960 లో వ్యాపారం బహుకొద్దిగా అభివృద్ధి చెందినప్పటికీ అది ఆశ్చర్యకరంగా తీసుకోవలసిందే కాదన్నారు.

భారత - జర్మనీ వాణిజ్య మండలి కార్యక్రమ సమావేశంలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రసంగిస్తూ, పశ్చిమజర్మనీకి తమ వస్తువులను పంపడానికి ఇటీవలంలా భారతదేశం ప్రయత్నం చేస్తూనే వున్నదన్నారు ప్రపంచంలో పాంగ్రామిలాగానూ, పాంకేకంగానూ భారత అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటైన పశ్చిమ జర్మనీతో ఇరువురి వాణిజ్య సంబంధాలు పెరిగిందని చెప్పారు. ఇరువురి తగ్గిపోవడం ఆశ్చర్యకరంగా వున్నదన్నారు.

భారత - జర్మనీ వాణిజ్య మండలి కార్యక్రమ సమావేశంలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రసంగిస్తూ, పశ్చిమజర్మనీకి తమ వస్తువులను పంపడానికి ఇటీవలంలా భారతదేశం ప్రయత్నం చేస్తూనే వున్నదన్నారు ప్రపంచంలో పాంగ్రామిలాగానూ, పాంకేకంగానూ భారత అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటైన పశ్చిమ జర్మనీతో ఇరువురి వాణిజ్య సంబంధాలు పెరిగిందని చెప్పారు. ఇరువురి తగ్గిపోవడం ఆశ్చర్యకరంగా వున్నదన్నారు.

ఆనంద బజార్ పత్రిక సంపాదకుడైన శ్రీ బి. కె. కర్మాకర్ ప్రస్తుతం బ్రిటన్‌లో పర్యటిస్తున్నారు.

యు. పి. కాంగ్రెసు మతాతీత గాదాలు

పరిష్కారానికి తిరిగి ఢిల్లీలో సంప్రదింపులు

న్యూఢిల్లీ, నవంబరు 8

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద నేడిక్కడకు ప్రధాని నెహ్రూతో చర్చలు జరిపేందుకు వచ్చారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు పార్టీ నాయకత్వంలో వచ్చిన సంక్షోభాన్ని గురించి ఆయన ఇక్కడ కాంగ్రెసు అధిష్ఠానవర్గ సభ్యులతో మాట్లాడుతారు. డాక్టరు సంపూర్ణానంద నేడు ప్రధాన మంత్రిని కలుసుకుంటారు. మంత్రివర్గ వ్యతిరేక గ్రూపుకు నాయకత్వం వహిస్తున్న శ్రీ సి. బి. గుప్త నవంబరు 6 వ తేదీన శ్రీ నెహ్రూతో సంప్రదించారు.

రెండు ముఖాల నాయకులనూ వేరువేరే దృష్టితో ఇద్దరు నాయకులు న్యూఢిల్లీకి మరలవలసిందిగా పిలిచారు.

రాష్ట్ర కాంగ్రెస్ తగవులు:

అధ్యక్షుడు కావడానికి పళ్లంరాజు షరతులు

హైద్రాబాదు, నవంబరు 8

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి అధ్యక్షుడు కావడానికి తాను అంగీకరిస్తున్నానని, అయితే అందుకు కొన్ని షరతులు పెడతానని వుందని, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డికి మంత్రి శ్రీ పళ్ళంరాజు స్పష్టం చేశారు.

"నా షరతులను శక్తివంతంగా సమర్థించడానికి నిర్వహించడానికి ప్రదేశ్ కాంగ్రెసులో బలమైన శక్తులు అవసరం" వున్నదని తెలియచేశారు.

శ్రీ పళ్ళంరాజు అధ్యక్షుడు కావడం ఆంధ్ర కాంగ్రెస్‌లోని అధికార అనధికార ముఠాలకు రుచికి అంగీకారమే. నేడిక్కడ శ్రీ పళ్ళంరాజు పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, యీ సమయంలో బాధ్యతలను తాను స్వీకరించడానికి సిద్ధమని తెలిపారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"పార్టీలో ఐక్యత పెంచడానికి ముఠాలను రద్దు చేయాలి.

రాష్ట్ర కార్యకర్తలను ఎంచుకోవడంలో అందరి సూచనలు స్వీకరిస్తాను.

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష స్థానం నుండి తొలగిపోయే శ్రీ నల్లారెడ్డి ఎన్నికల సంఘంలో స్థానం పోతుందనే బట్టి తన స్థానంలో శ్రీ నల్లారెడ్డి నియమించాలి.

కాంగ్రెసు అధ్యక్షుడు ప్రాంతీయ పాలకుల కనుసన్నలలో నడవకూడదని శ్రీ పళ్ళంరాజు చెప్పారు.

అనుమరులలో ముఖ్యమైనవి ఇవి: పార్టీలో ఐక్యత పెంచడానికి ముఠాలను రద్దు చేయాలి.

రాష్ట్ర కార్యకర్తలను ఎంచుకోవడంలో అందరి సూచనలు స్వీకరిస్తాను.

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష స్థానం నుండి తొలగిపోయే శ్రీ నల్లారెడ్డి ఎన్నికల సంఘంలో స్థానం పోతుందనే బట్టి తన స్థానంలో శ్రీ నల్లారెడ్డి నియమించాలి.

కాంగ్రెసు అధ్యక్షుడు ప్రాంతీయ పాలకుల కనుసన్నలలో నడవకూడదని శ్రీ పళ్ళంరాజు చెప్పారు.

జస్టిసులు నిష్పాక్షికంగా వ్యవహరించాలి

ప్రధాన న్యాయమూర్తి శ్రీ సిన్హా ఉద్బోధ

హైద్రాబాద్, నవంబర్ 8

సర్వతంత్ర స్వతంత్ర భారతదేశంగల ప్రజాతంత్ర రాజ్యంలో తమ బాధ్యత చేయటానికి న్యాయశాస్త్ర విద్యార్థులు సర్వతోముఖ ప్రతిభావంతులు భారతప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా ఉద్బోధించారు. ఈ విధంగా కొత్తతరం వారికి ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు. తమవు పట్ల విద్యార్థుల శ్రద్ధాసక్తులు మూపాలన్నారు.

శ్రీ సిన్హా యింకా యిలా అన్నారు.

న్యాయశాస్త్ర విద్యార్థులు సర్వతోముఖ ప్రతిభావంతులు కావడం అవసరం. ఇందుకు, న్యాయశాస్త్రం అంటే ఎక్కువ గౌరవంగల వ్యక్తులే పారదర్శకంగా చదవడం మంచిది. న్యాయమూర్తులు ధర్మపదమార్గదర్శనిస్పృహతంగా వుండాలి. న్యాయవాదులు న్యాయశాస్త్రాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసినవారై వుండాలి తమ పార్టీల కేసులు జయించగలగాలి. కోర్టులకు తోడ్పడుతూ వాదించగలగాలి. కోర్టులకు తోడ్పడుతూ అనరాదు. అని అన్నారు.

ఎక్సైజ్ శాఖ నిర్వహణ

పరిశీలనకు సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 8

కేంద్ర ఎక్సైజ్ శాఖ పనితీరును శ్రద్ధగా పరిశీలించి, ఆశాఖ పునర్వ్యవస్థీకరణకు తగు సూచనలు చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఏడుగురు వ్యక్తులు సభ్యులుగా గల ఒక కమిటీని నియమించి నేడిక్కడ అధికారపూర్వకంగా తెలియజేసింది.

ఇటీవలివరకు రిటైర్డ్ ఎల్-ఆడిటర్ జనరల్‌గా పనిచేసిన శ్రీ ఎ. కె. చందా ఈ కమిటీకి అధ్యక్షులు. ఇందులో సభ్యులు. శ్రీయుతులు బాలూభాయి చినాయ్ (ఎం. పి.) ఎన్. పి. సాధ్వాని (ఎం. పి.) బి. సి. ఘోష్ (ఎం. పి.) కె. డి. శాస్త్రి (ఇటీవలనే వాణిజ్యమండలి సమాఖ్య అధ్యక్షులు; ఏ. ఎం. మహగప్పచెట్టియార్ (భారతవాణిజ్య పరిశ్రమ మండలి సమాఖ్య అధ్యక్షులు), ఆర్. ఎస్. మిశ్రా (కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్షన్ డైరెక్టర్, తనయన కమిటీ కార్యదర్శిగా కూడా పని చేశారు)

లావోస్, కాంబోడియాలతో తటస్థ మండలం

కాంబోడియా సూచనకు లావోస్ ప్రతినిధి హర్షం

వియన్నా, నవంబరు 8

లావోస్, కాంబోడియాలను కలిపి తటస్థ మండలంగా రూపొందించాలని కాంబోడియా చేసిన సూచనను విదేశ సర్వతంత్ర సమాఖ్య అధ్యక్షుడు నిరాయుధీకరణ చర్చలో పాల్గొన్న లావోస్ ప్రతినిధి కిసోర్ చంపాసిత్ బలపరిచారు

జపాన్ యువరాజు

నవంబరు 12 న భారత దేశానికి రాక

టోక్యో, నవంబరు 8

జపాన్ యువరాజు అకిహితో, యువరాణి మిచికో నవంబరు 12 అర్ధరాత్రి కలకత్తా వస్తున్నారు వీరు కలకత్తాతోబాటు ఇరాన్, ఇథియోపియా, ఇండియా, నేపాల్ దేశాలను సందర్శిస్తారు. భారతదేశంలో వారు పదకొండురోజు లుంటారు. కలకత్తాలో రెండు రోజులుంటారు. అప్పుడు రవీంద్ర కవీంద్రుడు నిర్మించిన భవనాన్ని, వస్తు ప్రదర్శనశాలను తిలకిస్తారు. నెహ్రూతో మధ్యలో కూడా కలిసి నవంబర్ 21 న భారతదేశం వస్తారు. బలపరిచారు

అసమామాభార్య హత్యకు యత్నమా?

టోకియో, నవంబరు 8

గత మూడు సంవత్సరాలుగా ఎడబిడిన జపాను సోషలిస్టు నాయకుడు అసమామా భార్యను తాను కూడా చంపడానికి అభివృద్ధి నిరోధక మందులు ప్రయత్నించుతున్నాయని తెలుస్తోంది "ఆ తర్వాత అసమామా భార్య!" అన్న పత్రిక పోలీసుల వద్ద మైక్రోఫోన్లు తెలుస్తోంది.

అసమామాను హత్యచేసిన విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న తర్వాత పోలీసులు జాగ్రత్తగా మిగతావారి చర్యలను కనిపెడుతున్నారు. అసమామా భార్య తన నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చేస్తుంది.

నేపాల్ మున్సిపల్ ఎన్నికలు

ధరాన్ నగరంలో కమ్యూనిస్టుల విజయం

ఖాట్మాండూ, నవంబరు 8

ఆగ్నేయ నేపాల్‌లోని ధరాన్ నగర మున్సిపల్ కౌన్సిల్‌కు గతవారం జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టులు ఘన విజయం సాధించారు. పాలకవర్గ పార్టీ యైన నేపాలీ కాంగ్రెసు బాగా ఓటమి తిన్నది.

మున్సిపల్ కౌన్సిల్‌లోని మొత్తం తొమ్మిది స్థానాలలోనూ ఒక్కటి మాత్రమే కాంగ్రెస్‌కు దక్కింది. మిగతా ఎనిమిదింట్లో ఆరు స్థానాలు కమ్యూనిస్టుపార్టీ గెల్చుకుంది.

8 లక్షల ఖర్చుగల దౌత్యయాత్రా అతడు దిగుమతి చేసుకోవడానికై పాకిస్తాన్ జపాన్‌తో ఒక ఒప్పందం చేసుకుంటుంది.

భారత-సింహళ దేశాల సంబంధాలు

నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబరు 8

భారత - సింహళ దేశాలమధ్య గల సంబంధాలు చాల ప్రాచీనమైనవనీ, స్థిరమైనవనీ నేడిక్కడ ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ అన్నారు. ఉభయ దేశాలమధ్య ఇంత గట్టి సంబంధాలు వుండటానికి కారణం బుద్ధుని సందేశమేనని అభిప్రాయపడ్డారు.

ఇక్కడ బౌద్ధ యాత్రికులకోసం సింహళ ప్రభుత్వం నిర్మించిన విశ్రాంతి భవనానికి ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తూ యింకా యిలా అన్నారు:

మన ఉభయదేశాల మధ్యగల సంబంధాలు స్థిరమైనవే గాక రాజకీయపరమైనవి కూడా ఎందుకంటే కాలికి కాలైన పుట్టాయి

ఈ ప్రారంభోత్సవానికి సింహళ పరిశ్రమలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ మైత్రిపాల సేనానాయకే కోకరయ్యారు. ఈ విశ్రాంతిభవన నిర్మాణానికి తగిన స్థలాన్ని ఇచ్చినందుకు భారత ప్రభుత్వానికి శ్రీ మైత్రిపాల కృతజ్ఞతను తెలిపారు.

నేపాల్ మున్సిపల్ ఎన్నికలు

ధరాన్ నగరంలో కమ్యూనిస్టుల విజయం

ఖాట్మాండూ, నవంబరు 8

ఆగ్నేయ నేపాల్‌లోని ధరాన్ నగర మున్సిపల్ కౌన్సిల్‌కు గతవారం జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టులు ఘన విజయం సాధించారు. పాలకవర్గ పార్టీ యైన నేపాలీ కాంగ్రెసు బాగా ఓటమి తిన్నది.

మున్సిపల్ కౌన్సిల్‌లోని మొత్తం తొమ్మిది స్థానాలలోనూ ఒక్కటి మాత్రమే కాంగ్రెస్‌కు దక్కింది. మిగతా ఎనిమిదింట్లో ఆరు స్థానాలు కమ్యూనిస్టుపార్టీ గెల్చుకుంది.

8 లక్షల ఖర్చుగల దౌత్యయాత్రా అతడు దిగుమతి చేసుకోవడానికై పాకిస్తాన్ జపాన్‌తో ఒక ఒప్పందం చేసుకుంటుంది.

జపాన్ యువరాజు

నవంబరు 12 న భారత దేశానికి రాక

టోక్యో, నవంబరు 8

జపాన్ యువరాజు అకిహితో, యువరాణి మిచికో నవంబరు 12 అర్ధరాత్రి కలకత్తా వస్తున్నారు వీరు కలకత్తాతోబాటు ఇరాన్, ఇథియోపియా, ఇండియా, నేపాల్ దేశాలను సందర్శిస్తారు. భారతదేశంలో వారు పదకొండురోజు లుంటారు. కలకత్తాలో రెండు రోజు లుంటారు. అప్పుడు రవీంద్ర కవీంద్రుడు నిర్మించిన భవనాన్ని, వస్తు ప్రదర్శనశాలను తిలకిస్తారు. నెహ్రూతో మధ్యలో కూడా కలిసి నవంబర్ 21 న భారతదేశం వస్తారు. బలపరిచారు

ఏజెంట్లు కావలయును

'సోవియట్ భూమి' చందాదార్లుగా చేర్పించుటకు

★

'సోవియట్ భూమి' ఇండియాలోని 11 భాషలలోను మరియు ఇంగ్లీషు, నేపాలీలో కూడ ప్రచురించబడుచున్నది 1—12—1960 మొదలుకొని 31—1—1961 లోపు చందాదార్లుగా చేరువారు, యీ మేగజైను తగ్గింపు రేటుకు పొందుదురు మరియు అందమైన త్రివర్ణములతో కూడిన కాలెండరు క్రొత్త సంవత్సరపు కానుకగా పొందుదురు వివరములకు వ్రాయుండి.

Information Department of the
USSR Embassay in India,
25 Barakamba Road, New Delhi-1

మొదటి బహుమతి రు 1,00,000
ముగింపు : 16-12-60 సిక్కిం లాటరీ వ్రా: 31-12-60
1 టిక్కెట్టు రు. 1-15, 6 టిక్కెట్లు రు. 6-15; 12 టిక్కెట్లు రు. 9 15
18 టిక్కెట్లు రు 12.00

కళ్ళికోట కాలేజీ లాటరీ
మొదటి బహుమతి రు 1,00,000
ముగింపు : 16-12-60 వ్రా 31-12 60
1 టిక్కెట్టు రు 1-15; 6 టిక్కెట్లు రు 5 15, 12 టిక్కెట్లు రు 9 15
18 టిక్కెట్లు రు 12 00

టిక్కెట్లు అమ్మువారలకు స్పేషియల్ టిక్కెట్లు పుస్తకములు, ఫారములు నరసమైన రేట్లకు సప్లయి చేయబడును. వివరములకు

ఆతరైజుడు చీప్ డిస్ట్రిబ్యూటర్సు ది మోడరన్ న్యూస్ ఏజన్సీ
గుంటూరు పేట (స్థాపితం 1938) విజయవాడ-2

వెలువడింది:

పారిపోయిన ఖరాసీ

(పిల్లల నవల)

90 పేజీలు 0-75 న. పై. లు

పోస్టేజి అదనం

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2

పీపుల్స్ బుక్ హౌస్, హైద్రాబాదు.

అన్నివిధములైన కండరముల మరియు వాతనొప్పులకు

పార్టీవారి వింటోజినో వాడండి

అతి తీవ్రమైన వాతనొప్పులు, కీళ్ళనొప్పులు నడుము నొప్పులు, తొంటినొప్పులు, వాతరోగములు, నరములలాగుట, రొమ్ముజలుబులు మొదలైన బాధలకు త్వరగా ఉపశమనము కలిగించును.

హక్సలీ & కో, (ఇండియా) 25 వలాల్ స్ట్రీట్ బొంబాయి - 1

అందరి మెడికల్ స్టోర్సులలోను దొరుకును

డిస్ట్రిబ్యూటర్లు: వాడా & కో., (ఆంధ్ర) 9-18 899. రాంగోపాల్ రోడ్, విజయవాడ

హ్యూలెట్స్ మిక్శ్చర్

అజీర్ణాన్ని నివారించి భోజనానంతరం కలిగే కడుపు నొప్పిని పూర్తిగా పోగొడుతుంది

కులాసాగా కాలం గడుపడానికి తోడ్పడుతుంది

కడుపులో మంట పుట్టించే అమ్లములనుంచి రక్షించి కడుపు నొప్పిని అతి శీఘ్రంగా తగ్గిస్తుంది ప్రపంచ మంతటా 80 ఏళ్ల నుంచి డాక్టర్లు సిఫారసు చేస్తున్నారు.

పిల్లలకు: పిల్లల కడుపునొప్పులకు కూడా హ్యూలెట్స్ మిక్శ్చర్ దివ్యంగా పనిచేస్తుంది

పేర్లు విరిచనాలకు నల్లమందు కలసిన హ్యూలెట్స్ మిక్శ్చర్ వాడండి

ఏ జి. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
96A నైనియప్పనాయక్ స్ట్రీట్, మద్రాసు-3

IWT CIH-1125

ప్రభుత్వోద్యోగాల్లో 60°/, వెనుకబడిన కులాలకు

అర్హతవున్నా లేకపోయినా యిచ్చి తీరాలని డాక్టర్ లోహియా విజ్ఞప్తి

పాట్నా, నవంబరు 8

ప్రభుత్వోద్యోగాల్లో నూటికి 60 శాతము వెనుకబడిన కులాల వారికి, హరిజనులకు, స్త్రీలకు యిచ్చాలని నేడిక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ సోషలిస్టు నాయకుడు డాక్టరు లోహియా డిమాండుచేశారు.

ఉద్యోగాలకు తగిన అర్హతలు వారి వద్ద వున్నా లేకపోయినా ఆ శాతం మేరకు వారికి కోటాయందవలసిందే నన్నారు.

ఈ కనీస డిమాండును బలపరుస్తూ డాక్టర్ లోహియా యిలా అన్నారు:

ఇంతకుపూర్వం బ్రిటిష్ పాలన కూడా పరిపాలనకు భారతీయులు అర్హులు కారని అంటూ వుండేవారు మాకు మాకికి సమ్ములకు కలకి కెళ్ళి పొందని అప్పుడు బ్రహ్మశ్రీ గాంధి ధైర్యంతో జాతికి చెప్పేవారు ఇప్పుడు కూడా అర్హతలేనివారు ఈ ఉద్యోగాలను కలకి బ్రతుకుటకు పోతే వెనుకబడిన కులాలవారు తమ స్వరాజ్యం కాదు మాచుకొన గలరని చెప్పవలసి వస్తుంది.

కనీస జనరల్ సూచనలో ఉన్నట్లు ఇంగ్లీషు తప్పనిసరి ఇంగ్లీషుకు బదులు హిందీ అనుమతించాలి. ఇంగ్లీషు నేర్చుకోవడానికి తీసుకోవలసిన దర్యలను గురించి చిరుకాలపరిచ్ఛేదం తుంది. తరిమా న్నిన్నట్టుల్లో ఉత్తీర్ణులై ఇంగ్లీషు లో ప్రవేశించిన విద్యార్థులకు కనీస ప్రమాణాలు ఉండేటట్లు ఇంగ్లీషు చదువుకోవడానికి ఉద్యోగాన్ని మానేసి ఇంగ్లీషు నేర్చుకోవడానికి ప్రారంభించి ఆరు నెలలు పట్టేటట్లు చేయవలసిన ఏర్పాటు చేయడం కనీస కార్యక్రమంలో ఒకటి అవుతుంది.

గత ఏప్రిల్ మాసంలో జేకే వ్యాపారి తంగా తన పార్టీ ప్రారంభించిన అత్యాగ్రహ ఉద్యమాన్ని ఆపివేయవలసి వచ్చినట్లు డాక్టర్ లోహియా ప్రకటించారు.

అందువలన సత్యాగ్రహ సంకల్పనలో పార్టీ కార్యకర్తలపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవలసిందిగా డాక్టర్ లోహియా రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

అసత్య ప్రకటన

శ్రీ మారెపాటి భాస్కరరావు ఖండన

చల్లపల్లి, నవంబరు 8

"కమ్యూనిస్టు పార్టీకుంటి విరమణ" అనే శీర్షికతో ఈ నెల 2వ తేదీ ఒక పత్రికలో నేను కమ్యూనిస్టుపార్టీ రాజకీయాలకంటి విరమించానని శ్రీ కొలిపాక వీరభద్రరావు పంపిన వార్తలోని విషయాలు అసత్యాలు అద్యంతబద్ధమైనవి, దురుద్దేశ్యముతో కల్పించబడిన విషయములని తెలియజేయుచున్నాను." అని శ్రీ మారెపాటి భాస్కరరావుగారు నేడొక ప్రకటన చేశారు: అందులో ఇంకా ఇలా తెలియజేశారు.

"ది అక్టోబరు 29వ తేదీన చల్లపల్లిలో ప్రారంభించబడిన మిలు పేరు "బాల భాస్కర రైస్‌మిల్లు" కాదు కాదు, దానికి నేను మేనేజింగ్ పార్టనరనూ కాను అసలు "భారతలక్ష్మి రైస్ మిల్లు"తో చల్లపల్లి రాజాగారు పారం భోత్సవం చేశారు దానికి మేనేజింగ్ పార్టనర్ను నేనే. పరువూ రంగారావు కంపెనీ పేరు మీద కొంటున్నారు కనుక, మిల్లు ప్రారంభోత్సవానికి, గాజులూరులకి, అందరూ కూడా కాంగ్రెస్ కార్యకర్తలూనూ ఎలాంటి సంబంధము లేదనీ, నేను గత 2 సంవత్సరాలుగా కాలూ పార్టీ కార్యకర్తగా వుండటలేదనీ, కాలూ కమ్యూనిస్టు కాగానూ సభ్యుడు వుంటాను అయ, ఇప్పుడు గూడా పార్టీలో నా స్థానం అదే నని యు ప్రకటిస్తున్నాను.

చల్లపల్లిలో నే వుంటున్న నా నుండి కనీసం కాస్తత వివరాలు తెలుసుకొని పనిచేసిన క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్త అయిన శ్రీ కొలిపాక వీరభద్రరావు అలాంటి వార్త పంపడంవలన విచారిస్తున్నాను.

నొల్లపాడు-కూటిపుంట్ల రోడ్డుకు వెళ్ళే రాజమార్గంలో కమిటీ అధ్యక్షులు శ్రీ చి. తిమ్మ నిరసనకారులకు నోటీసు శ్రీ ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ బుచ్చయ్య సత్యాగ్రహం

నేటికి ఆరురోజులు

హైదరాబాద్, నవంబరు 8

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమర్థనీటి కార్మికుల కోర్కెలను అంగీకరించాలని కోరుతూ ఆ కార్మికులకుగాను సంయుక్త కార్యదర్శి వేట్టివని కాపోరదీక్ష నేటికి ఆరు రోజులుగా సాగుతున్నది.

మేయరు శ్రీ వేదప్రకాశ్ యాదవ్ శ్రీ బుచ్చయ్యను కలిసి చూచి యీ నిరాహారదీక్ష విరమించుకోవలసిందని తీసివేసిన 14 మంది కార్మికులను తిరిగి పనిలోకి చేర్చుకోవాలని మేయరును శ్రీ బుచ్చయ్య కోరారు మేయరు ఏమీ జవాబివ్వకుండా వెళ్ళిపోయారు. నిరాహారదీక్ష సాగుతూనే వున్నది.

(పి. వి.)

మొబుటూ

(1వ పేజీ తరువాయి)

దేశపు మీదకు కొబుటూ ఉపసంహరించడానికి అంగీకరించాడు.

పై కథనం పృష్ఠించిన ఈ తీవ్రమైన సంఘటనలు కొనసాగుతూనే ఉంటి కేశ కల్పి పరిస్థితి అత్యంతం పొలుకాకుండా ఉండాలంటే ఈ పరిస్థితి పరిష్కారానికి కాంగో జాతీయులే కార్యక్షమ కలిగుండాలి.

కేవ పరిపాలనకు కొబుటు నిరాకరించి కమిషనర్లు బృందం అనధికారంగా ఉన్నారు. విద్యార్థులతో నిండి ఉంది. విదేశ కృషి సాగకుండా ఈ బృందం కొన్ని సమస్యలను సృష్టించింది.

ఈ బృందంలోని యువకులందరికి అనేకమంది బెల్జియం సలహాదార్లు ఉన్నారు. వారి అధ్యాపకులే కొంత మంది ఈ సలహాదార్లలో ఉన్నారు.

ఫలితంగా కమిషనర్ల బృందం విదేశ నిపుణుల సహకారంతో స్వతంత్రంగా పనిచేయడానికి తమ సలహాదార్లపై ఆధారపడడానికే ఎక్కువ మొగ్గు చూపారు.

తమ నిరసనధిక్కార కృషి ద్వారా విదేశ నిపుణులు ఎన్నో ఇబ్బందులు అవాంతరాలు ఏర్పడేటట్టుకి తమ కర్తవ్యనిర్వహణను కొనసాగించారు. ప్రస్తుతానికి ప్రమాద పరిస్థితి తొలగింది.

శాంతిభద్రతలను కాపాడే విషయంలో విదేశ సేనలపై అన్నిచోట్లా విపరీతమైన ఒత్తిడి ఉంది ప్రజలకు కనీస భద్రత కలిగించడం కోసం, విదేశ సేనలు నిర్విరామంగా రాత్రి పగలు అనక పనిచేస్తున్నాయి.

తెగలపోరాటాలు, రాజకీయపోరాటం ప్రారంభంగా సాగుతున్న కాపై రాష్ట్రాలలో విదేశ సేనలు తీవ్రం కల్పించుకొని రక్తపాతం జరగకుండా విరోధి చాయి. కాని అక్కడ పరిస్థితి ఇంకా కల్లోలభూయిష్టంగానే వుంది. విదేశ సేనలు నిర్విరామంగా రాత్రి పగలు అనక పనిచేస్తున్నాయి.

తెగలపోరాటాలు, రాజకీయపోరాటం ప్రారంభంగా సాగుతున్న కాపై రాష్ట్రాలలో విదేశ సేనలు తీవ్రం కల్పించుకొని రక్తపాతం జరగకుండా విరోధి చాయి. కాని అక్కడ పరిస్థితి ఇంకా కల్లోలభూయిష్టంగానే వుంది. విదేశ సేనలు నిర్విరామంగా రాత్రి పగలు అనక పనిచేస్తున్నాయి.

కాంగోలో పైన్యాన్ని కొంత అదుపులోపెట్టి, ఇతర అరాజక శక్తులను లొంగదీస్తే మామూలు రాజకీయ జీవితాన్ని పునరుద్ధరించడం సాధ్యం కావచ్చు దానికి మార్గంగా స్వతంత్ర పత్రికలు, రేడియో, రాజకీయ పార్టీ స్వాతంత్ర్యాలు పెంపొందవలసివుంది.

గందరగోళంగా ఉన్న రాజకీయ పరిస్థితిలో దళాధిపతి స్థానం, పార్లమెంటు ఈ రెండు సంస్థలు మాత్రమే తమ పునాదులను నిలబెట్టుకొన్నాయి.

పక్షపాతరహిత పార్టీ, మూల ప్రయోజనాలను కనుక జాతి శ్రేయస్సులో సంఖ్యాకంగా పనిచేస్తే అన్ని ప్రయోజనాలకు ప్రాతినిధ్యంవహించే ఏకైక ప్రభుత్వం ఏర్పడే అవకాశముంది"

నిరసనకారులకు నేతృత్వం వహించిన శ్రీ కసాయ్ రేపు ఇక్కడకు వచ్చి పౌర రక్షణ స్వయంగా కాంగో పరిస్థితిని వివరిస్తారు.

సెప్టెంబరు 21 తరువాత కాంగో పై వెలువడిన మొట్టమొదటి నివేదిక ఇది. కాంగోపై సమగ్రమైన సత్యాన్ని ప్రభుత్వాలకు అందివ్వకుండా పోయినట్లే తోస్తోంది. కాంగోలో పరిణామాలు

అలిఘర్‌లో ఆజాద్ గ్రంథాలయం

అలిఘర్, నవంబరు 8

ఇక్కడ 12 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించబడిన అలిఘర్ ముస్లిం యూనివర్సిటీలోని ఆజాద్ గ్రంథాలయానికి డిసెంబరు మూడో తేదీన ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతారు.

అతిరోజున ఆయన ఇక్కడున్న టిరాన్ హాల్ స్త్రీల కళాశాలకు చెందిన కమలా నెహ్రూ హాస్టల్‌ను కూడా ప్రారంభోత్సవం జరుపుతారు హాస్టల్‌ను ఒకటిన్నర లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించారు.

మద్రాసు రాష్ట్రంలో వ్యవసాయదారులకు 60 కోట్ల రుణం

తిరుచి, నవంబరు 4

కృతజ్ఞ ప్రణామాలు కాలంలో మద్రాసు రాష్ట్రం వ్యవసాయ దారులకు సుమారుగా 60 కోట్లరుణంయిచ్చ దలచినట్లు సహకార బ్యాంకుల ద్వారా ఈ మొత్తాన్ని పంచనున్నట్లు రిజర్వుబ్యాంకు గవర్నరు శ్రీ హెచ్. వి. ఆర్ అయ్యంగారు నేడిక్కడ తెలియజేశారు

భద్రతాసంఘాన్ని విస్తృతం చేయాలి

లాటిన్ అమెరికాదేశాల ప్రతిపాదన

బ్రసీలియా, నవంబరు 8

బ్రసీలియా పట్టణంలో ఎక్కువ మెరిసిన దృష్టాన్ని భద్రతా సంఘాన్ని, ఆర్థిక సాంఘిక సంఘాన్ని విస్తృత పరచవలసిందంటూ అమెరికా యుద్ధ తులో లాటిన్ అమెరికా రాజ్యాలు రెండు ప్రత్యేక తీర్మానాలు రెండు సంఘాలలోనూ ప్రతిపాదించాయి.

ఎనిమిదిమంది ప్రతినిధి మిస్టర్ రాఫేల్ యుగ్వియారూ ఈ తీర్మానాలను తయారుచేశారు. భద్రతాసంఘ సభ్యత్వాన్ని 11 నుండి 18 వరకు పెంచాలని, ఆర్థిక సాంఘిక సంఘ సభ్యత్వం 18 నుండి 24కు పెంచాలని ఈ తీర్మానాల్లో సూచించారు.

బలబాలాట్ పార్టీ కాయకరు జాతకపు పెద్దీకు ముఖ్య పాత్రధారుల సాధించడానికి బెల్జియానికి అధికారులు ప్రయత్నిస్తున్నారని భావపడని వార్తలు తెలుపుతున్నాయి. పోంబే బహిష్కరణ ఉత్తర్వును ధిక్కరించి విదేశ సహాయంతో పెద్దీ ఈ నగరం అడవిలో గుటంగా తిరిగి వచ్చారు.

పో చేవ వ్యతిరేకంగా తిరుగుబాటు జరుగుతున్న బలూబా తెగలకు శాంతి పరచడంలో విదేశ కోర్పడ డానికి పెద్దీ అంగీకరించారు.

పో చేవ వ్యతిరేకంగా బలూబాలను పెద్దీ గమనించి విజయవంతంగా బహిష్కరిస్తే కాటంగా ప్రధాని స్థితి గణనీయంగా దుర్బలమౌతుంది.

రాజీసంఘ నియామకంపై కసవూబూ షోంబేల నిరసన లేఖలు

రాజీసంఘ నియామకంపై తమ నిరసనను తెలియజేస్తూ కాంగో అధ్యక్షుడు కసవూబూ, "స్వయం పాలిత దక్షిణ కాసాయ్"కి అధిపతిని చెప్పబడుతున్న కాళోంజీ బాలాన ప్రధాన కార్యదర్శి హామర్‌షోల్డ్‌కి ప్రాసిన లేఖలను ప్రెంచి కాంగో అధికార భాషలో పత్రికలకు విడుదలచేశారు.

జయం కాసాయ ప్రధాని పదవి నుండి బర్తరఫ్ చేయడం తరువాత అంతర్గత వ్యవహారమని, ఒకవేళ ఏదైనా అంతర్జాతీయ సంఘం ఈ సమస్యను పరిశీలించదలిస్తే అట్టి సంఘంలో కాంగోలో బలాన తిరుగుబాటు సేనలనుపయోగించి అధికార రాజ్యాలకు సుప్త ప్రాతినిధ్యం ఉండకూడదని, అన్ని స్వతంత్ర ఆఫ్రికా దేశాలకు దానిలో సభ్యత్వముండాలని కసవూబూ తన లేఖలో తెలిపారు.

అంతర్యుద్ధం ఫలితంగా దక్షిణ కాసాయ్‌లో దుర్భర దారిద్ర్యం ఏర్పడిందని, 12 లక్షలమంది ప్రజలు నలుగురే డాక్టర్లు ఉన్నప్పటికీ మంగళ సూత్ర లేనందున వారు కూడా పనిచేయలేక పోతున్నారని కాళోంజీ తన లేఖలో పేర్కొన్నారు. రాజకీయ కుట్రలలో పిల్లలను వినియోగించబడుతున్న ఘటనా సేనలను దక్షిణ కాసాయ్ నుండి ఉపసంహరించడానికి పూనుకున్న ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాల్ పెళుకికి తన నిరసన అవసరం తెలియజేశారు.

తెగల అల్లరులు ఉన్నప్పటికీ బలూబాలతో ఎలా ధర్మకర్తృత్వ వ్యవహారాలు వ్యతిరేకమని కాళోంజీ అన్నారు.

* * *

కజకుపాడ తుట్టు బోర్డుల ఇన్స్పెక్టరు అక్టోబరు 31వ తేదీన మధురాపురంలో ప్రారంభిస్తోన్న పోలీసు తెరవబడింది

బ్రిటన్‌లో పోలారిస్ వ్యతిరేకోద్యమం

లండన్, నవంబరు 8

బ్రిటన్‌లో అమెరికా పోలారిస్ రాకెట్ జలాంతర్గాముల స్థావరాలకు బ్రిటిష్ ప్రభుత్వం కసరత్తులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ గ్లాస్గో ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ గత రాత్రి 248-4 ఓట్లతో ఒక తీర్మానం చేసింది. ఈ కౌన్సిల్ ఒక లక్షమంది కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

ఈ స్థావరం నిర్మాణాన్ని వ్యతిరేకించేందుకు న్యాయపరమైన చర్యలన్నింటినీ తీసుకోవాలికూడా సమితి ప్రతినిధులు నిర్ణయించుకున్నారు.

అమెరికా జలాంతర్గాముల స్థావరాన్ని వ్యతిరేకిస్తూ వచ్చే నెల 5న గ్లాస్గోలో యుద్ధవిరమణ సమితి సౌహృద్ప్రదర్శనం జరపనిశ్చయించారు. గ్లాస్గో ట్రేడ్ యూనియన్ సమితి కార్యదర్శులు కూడా ఆ ప్రదర్శనలో పాల్గొనాలని ఈ సమావేశం తీర్మానించింది.

అంతేగాకుండా జలాంతర్గాముల స్థావరనిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఒక పిటిషన్‌ను తయారుచేసి, ప్రజలందరికీ అందజేస్తున్నారు.

సింహళ పత్రికల జాతీయకరణ

మంత్రి సేనానాయకే వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 8

సింహళంలో పత్రికలను జాతీయం చేయడం సింహళ ప్రభుత్వ అభిలాష కాదనీ, ప్రస్తుతం కొద్దిమంది చేతులలో ప్రైవేటు కంపెనీలుగా ఏర్పడి పనిచేస్తున్నవాటికి విస్తృత ప్రాతిపదిక కల్పించడంకోసం పబ్లిక్ కంపెనీలుగా మార్చడం మాత్రమే తమ ప్రభుత్వ ఆశయమని సింహళ హోంమంత్రి మైత్రిపాల సేనానాయకే నేడిక్కడ విలేకరులతో అన్నారు

"తమ మనుగడలో సింహళీ ప్రభుత్వం అభిప్రాయాలను గురించి విశాలంగా దురభిప్రాయం ఏర్పడివుంది సింహళంలో పత్రికలు ఏదో కొద్దిమంది చేతులలో మాత్రమే వున్నాయి, అవి పక్షిత దృక్పథంతో పనిచేస్తున్నాయి. అవన్నీ ప్రజాస్వామ్య పద్ధతిలో విస్తృత ప్రాతిపదికపై పనిచేయాలన్నదే మా ప్రభుత్వ ఆశయం. మేము మీడియా స్వాతంత్ర్యాన్ని కాపాడ దలచుకోలేదు; కేవలం పార్టీ పత్రికలుగా మార్చవలసిందేనా లేదు. కేవలం పున్న పత్రికలన్నీ మమ్మల్ను వ్యతిరేకించినట్టుగా మా పార్టీకు గత ఎన్నికల్లో విజయం సూచించింది" అని సేనానాయకే చెప్పారు.

సింహళంలోని భారతీయులను గురించి ప్రశ్నించగా ఇది తమ ప్రభుత్వానికి ఒక తలనొప్పిగా తయారైందనీ, త్వరలోనే దానిని పరిష్కరించడానికి పూనుకొంటామనీ చెప్పారు.

"మనమందు మీ ప్రభుత్వంతో యీ సమస్యపై సంప్రతిస్తాము. మా ప్రధాన మంత్రి యీ విషయమై చర్చించడానికి ఇక్కడకు రావచ్చు" అన్నారు.

సింహళంలోని పట్టణ ప్రాంతాలలో ఇతరులు కాపరం ఇంకా సాగుతున్నదనీ, అది సింహళ అధికారులకు పెద్ద సమస్యగా తయారైందనీ సేనానాయకే అన్నారు.

సోవియట్ సహాయంతో ఉక్కు కర్మాగారం

సింహళంలో పారిశ్రామికాభివృద్ధిని గురించి మాట్లాడుతూ సోవియట్ సహాయంతో సింహళంలో పెద్దతరహా ఉక్కు కర్మాగారాన్ని నిర్మించడం నిశ్చయమయిందనీ, దాని కర్మాగారం పనిచేస్తున్నదని తెలిపారు. అదిలా ఫ్యాక్టరీలో ఏటా 51,000 టన్నుల ఉక్కు తయారయ్యే శక్తి కలిగివుంటుందనీ, మూడు నెలలలో దీనిని పెంచి ఒక లక్షటన్నుల ఉక్కు తయారయ్యేటంతగా నిర్మాణ దశలో ఉన్నదనీ చెప్పారు.

సోవియట్ నగరం నిపుణులు 14 కోట్ల 20 లక్షల రూబుల్స్ అప్పు నిస్తున్నదన్నారు. ఇందులో సగం బ్యాలెన్స్-ట్యూబు ఫ్యాక్టరీ నిర్మాణానికిగూడా ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఇదేగాక రసాయన ఎరువుల ఫ్యాక్టరీలు, కాగితపు పరిశ్రమలు తమ దేశంలో నెలకొల్పవలసివున్నాయి.

వైనాలో తమకు కాలిక్య సంబంధాలు బాగానే వున్నాయనీ దక్షిణాఫ్రికాలో తమ వ్యాపారం పెరిగిందనీ ఇందుకు కారణం అక్కడకుండి చౌకగా వస్తువులు తయారవడమే నని చెప్పారు.

కార్తీక పూర్ణిమ

ఇండోర్, నవంబరు 8

కార్తీకపూర్ణిమ సందర్భంగా ఉజ్జయినిలోని సిప్రా నదిలో నేడు 8 లక్షల మంది స్నానాలు చేశారు.

రెండు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలను ప్రారంభిస్తూ కేంద్రమంత్రి శ్రీమతి కారకేశ్వరి సిన్హా ఇలా అన్నారు:

"నదులలో స్నానం చేసి సంతోషించాలనుకున్నాం. మన మనస్సు, ఆలోచనలు మారాలి ఇలాంటి ఉత్సవాల సందర్భంలో రాడీలు కొండల నదీతీరాలలో ఒంటరిగా ఉండే స్త్రీలను అవమానపరచటం తరచు జరుగుతున్నది అలాంటి సంఘ వ్యతిరేక శక్తులను అరికట్టాలి అని ఆమె తెలియజేసింది.

గుజరాత్‌లోని సోమనాథ దేవాలయంలో ఈ ఉత్సవాలకు కేంద్రమంత్రి శ్రీ కేస్కర్ ప్రధాన అతిథిగా వ్యవహరించారు.

అనపర్తి బి.ఎల్.టి.డి. కో.ఆ.సొసైటీ మహాసభ

అనపర్తి, అక్టోబరు 31

అనపర్తి బి. ఎల్. టి. డి కంపెనీ కర్మాగార కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ప్రథమ మహాసభ పెద్ద శ్రీ కాడిపత్తి రెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. స్టేట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి ఎస్ కాలాజీదాసుగారి తో జరయ్యారు. ఈ దిగువ తగారిని పాలకవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

శ్రీ పత్తి జానకిరామరెడ్డి: అధ్యక్షులు; శ్రీ మమ్మిడివరపు సాహెబు ఉపాధ్యక్షులు; శ్రీ కాడిపత్తి రెడ్డి. కార్యదర్శి, శ్రీ యుకులు కర్ర గంగిరెడ్డి, సమదానపాలెపు వెంకన్న, మెల్లింగన్నయ్య, గంటేటి వెంకట్రావు, కుంజాల వీరాభద్రరెడ్డి, పల్లిడి సత్యనారాయణరెడ్డి, శ్రీ మతి కాడి బుల్లెమ్మగారు సభ్యులు.

సొసైటీని రిజిస్టరు చేసి గంధం వేసేటట్టు కాకుండా సొసైటీకి కార్యాలయం చేసిన కట్టడానికి అప్పు రు 75,000, వివాహం 10,000 లు రుణమివ్వవలసిందిగా మేనేజింగ్ కమిటీని కోరారు.

ఆగిరిపల్లి

ఆగిరిపల్లి, నవంబరు 1

నెల్లూరు జిల్లా అత్మకూరు తాలూకాలో మొట్టమొదట స్వతంత్రప్రాథమిక పాఠశాల స్థాపించబడింది 70 మంది ప్రతినిధులు పాల్గొనగా సమావేశంలో శ్రీ వేదుల అక్కయ్య గారు అధ్యక్షులుగా, శ్రీ సుంజ్రా వెంకట సుబ్బారెడ్డి గారు ఉపాధ్యక్షులుగా, శ్రీ సుంజాల అదినారాయణ గారు కార్యదర్శిగా ఒక కమిటీ ఎన్నికైంది.

కోర్సెపాడు బ్లాక్ కమ్యూనిస్టు సమావేశం

అద్దంకి, నవంబరు 81

గుంటూరు జిల్లా కొర్సెపాడు బ్లాక్ కమ్యూనిస్టు పార్టీ సర్వసభ్య సమావేశం అద్దంకిలో శ్రీ కె. బలరామరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది 9 శాఖలనుండి 85 మంది పాల్గొన్నారు జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ గంగాధరరావు సమావేశంలో పాల్గొన్నారు.

బ్లాకులు పార్టీ నిర్మాణం గురించి సమావేశంలో చర్చించాయి కొర్సెపాడు బ్లాక్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడానికి తగినంతమంది సభ్యులు లేరని అభిప్రాయపడినారు. అద్దంకి బ్రోలు బ్లాక్‌లో కలిపి ఒక కమిటీగా ఏర్పడాలని తీర్మానించారు.

సాహిత్యకారోత్సవంలో దక్ష 200ల సాహిత్యం అమ్ముడానికి కార్యక్రమం తీసుకున్నారు.

దేవసుందరి

మీ పళ్లు తోముకొనుటకు



అపేక్షిత పేస్ క్రీమ్ పళ్లదనము, పరిశుభ్రత, కొరగను గలిగించును.
అపేక్షిత టూత్ పౌడర్ హాయిగొలిపే మనోహర మైన సువాసనగలది.

ఇంటర్‌ఫ్రాన్

టూత్ పేస్టు టూత్ పౌడర్

మెరిసేపళ్లు, ఆరోగ్యమైన పనుల ఎరుగుటకు

ఇంటర్నేషనల్ ఫ్రాంచైసెస్ ప్రైవేట్ లి., బొంబాయి.

వ్యాపార విశదములకు: రాజాబాల్ పోలేసన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్, మద్రాసు, ఎర్నాకులం, హైద్రాబాద్, కటక్.

శతదినోత్సవములు జరుపుకున్న మేటి తెలుగు సాంఘిక చిత్రం, మరల చూచి ఆనందించండి !

నేటి నుండి

నెల్లూరు మణి టాకీసు

రాజమండ్రి శ్యామలా టాకీసు

ఈ సామెత ఎంత వరకు నిజం ?

"తెల్లని కాకులు * అల్లుడి మంచితనం కనబడవు"

దేవిక, గిరిజ. సూర్యకాంతం. హేమలత. సీత. జగయ్య. రమణమూర్తి రమణారెడ్డి. పెదమాన్యు. కుటుంబరావు

నిర్మాత. దర్శకుడు. తిలక్

—పూర్ణా టాకీస్

కుటుంబకర్తలు: పొణుగు నారాయణరావు (అధ్యక్షులు), కొత్తపల్లి రాఘవాచారి, ఏటుకూరు బలరామమూర్తి విశాలాంధ్రపత్రిక సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కొత్తపల్లి రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ - 2